ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
26-4-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 85 పేజీలు : 10+4 వెల : 6.50

మైత్రి మూవీమేకర్స్‌పై ఐటి దాడులు 3లో

సిసోడియా సహా నలుగురిపై సిబిఐ మరో ఛార్జిషీటు 7లో



మంగళవారం తిరువనంతపురంలో జెండా ఊపి వందేభారత్‌రైలు ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ

# అర్ధాకలితో 'అతిథు'ల అగచాట్లు




ఆరె నెలలుగా వేతనాలు అందని 'గెస్టు లెక్చరర్లు'

సంవత్సరంలో అయిదారు నెలలకే జీతాలు!

అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఆదేశాలిచ్చినా అమలు కాని వైనం

సమాన పనికి సమాన వేతనం కరవు

తీవ్ర ఇబ్బందుల్లో అతిథి అధ్యాపకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** త్రిమెన్ కమిటీ ద్వారా నియామకం అయిన ఇంటర్ అతిథి (గెస్ట్) అధ్యాపకులు, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా, రాష్ట్రప్రభుత్వం గత 6 నెలల నుండి వేతనాలు ≫2



రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా పనిచేస్తున్నా.. సమాన వేతనం ఇవ్వడం లేదు.
-గుర్రాల సాయికృష్ణ, జగిత్యాల



వేతనాల్లో కోతలు పెడుతున్నారు. మాకు 12 నెలల పని కల్పించాలి. ప్రతి నెల వేతనం అందజేయాలి.
-ఉప్పుల శిరీష



ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి. మా ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా.
-కల్లెపల్లి శంకరయ్య



మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సంవత్సర ప్రారంభంలోనే విధుల్లోకి తీసుకోవాలి.
-మల్లారపు ప్రవీణ్ కుమార్



## ఎన్డీఏపై వ్యతిరేకత లేదు

ప్రత్యేక హోదా కోసమే బయటికొచ్చాం

రిపబ్లిక్ టివి సమ్మిట్‌లో టిడిపి అధినేత చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్25:** ఇంగ్లీష్ న్యూస్ ఛానల్ 'రిపబ్లిక్ టీవీ' మంగళవారం నిర్వహించిన ప్రారంభ సమ్మిట్‌లో తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. టైమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్... ది నీడ్ టు కీప్ ఫైటింగ్ అనే అంశంపై రిపబ్లిక్ టీవీ రెండు రోజుల సమ్మిట్ నిర్వహిస్తుంది. ఈ సమ్మిట్‌లో వివిధ సెషన్స్‌లో... ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు, పలు రంగాల నిపుణులు,ప్రముఖులు పాల్గొననున్నారు. ≫7

## మన్‌కీబాత్ వీక్షకులు 100 కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** ప్రధాని నరేంద్రమోడీ నిర్వహించిన నెలవారీ రేడియో కార్యక్రమం మన్‌కీబాత్‌ను కనీసం ఒక్కసారైనా చూసిన వారు దేశంలో సుమారు వందకోట్లమందికిపైగా ఉన్నట్లు రోహతక్ ఐఐఎం నిర్వహించిన సర్వేలో తేలింది. ప్రసారభారతి, ఐఐఎంలు సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించాయి. ఈనెల 30న వందవ ఎపిసోడ్ మన్‌కీబాత్‌నుప్రసారంచేయనున్న నేపథ్యంలో ఇప్పటివరకూ నిర్వహించిన మన్‌కీబాత్‌ప్రసారాలను దేశంలో ఎంతమంది వీక్షించారన్న సర్వేలో కనీసం వంద కోట్లమంది భారతీయులు ఒక్కసారైనామన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తేలింది. దేశంలోని విభిన్న రాష్ట్రాల్లో సుమారు 10,003 మందిని సర్వే చేసారు. విభిన్నరంగాల వృత్తినిపుణులను సర్వేచేసిన ఈ కార్యక్రమంఓలను మారు 96శాతం మంది ఈ మన్‌కీబాత్‌ను వీక్షించినట్లు తెలిపారు.2014 అక్టోబరు 3వ తేదీ నుంచి ప్రారంబించిన ఆకాశవాణి మన్‌కీబాత్ కార్యక్రమం నిర్విరామంగా ప్రతి నెల చివరి ఆదివారం కొనసాగిన సంగతి తెలిసిందే. ఈ నెల 30వ తేదీ శతాధిక మన్‌కీబాత్‌కార్యక్రమం ప్రసారంకానుంది. ఇందుకుఉత్తర, దక్షిణ, తూర్పు,పశ్చిమ ప్రాం తా లనుంచి డేటా సేకరించినట్లు ఐఐఎం వెల్లడించింది.

# కళ్లాల్లో క'న్నీళ్లు'!



ఖమ్మం జిల్లాలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి ధాన్యం కళ్లాలు జలమయమైన దృశ్యం

చేతికందే దశలో పంటలు వర్షార్పణం

ఉత్తర తెలంగాణను వణికించిన వడగండ్ల వాన

తడిసి ముద్దయిన వరి, మిర్చి

వెన్ను విరిగిన మొక్కజొన్న

నేలరాలిన మామిడి, అరటి

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

పంట చేతికి అందే వేళ పగబట్టినట్లుగా పడుతున్న వడగండ్ల వానలు కర్షకుల కంట నీరు పెట్టిస్తున్నాయి. ఆరుగాలం శ్రమ అకాల వర్షాల పాలవడంతో నిలువెల్లా కుంగిపోవడం రైతుల వంతవుతోంది. కల్లాల్లో విలయానికి సిద్ధంగా ఉన్న దశలో వరిధాన్యం వర్షార్పణం అవడంతో అన్నదాతలకు కన్నీళ్లు దిక్కవుతున్నాయి. వడగండ్ల వానతో పాటు భారీ గాలులు వీచడంతో వెన్ను విరిగినట్లుగా మొక్కజొన్న పంట నేల వాలిన దృశ్యాలు తెలంగాణ జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లోనూ కనిపిస్తున్నాయి. వాయుగుండం ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల మాటెలా ఉన్నా మంగళవారం ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో కురిసిన భారీ వర్షం రైతాంగానికి తీరని నష్టాన్ని మిగిల్చింది. వేలాది ఎకరాల్లో పంటలు నీట పాలయ్యాయి. కోత కొచ్చిన వరి, మామిడి, మిరప లాంటి పంటలు దెబ్బతాన్నాయి. మరోవైపు పంట నష్టాన్ని అంచనా వేయాలని ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించింది. తెలంగాణలో గత పదిరోజులుగా వాతావరణంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి.పగలంతా భరించలేని ఎండలు, సాయంత్రం ఊహించని వర్షాలు. వాతావరణం సాయంత్రం ఒక్కసారిగా చల్లబడి విచిత్ర పరిస్థితి నెలకొంటోంది. ఈదురు గాలులతో వర్షాలు కురుస్తున్నాయి. వడగండ్లు పడుతున్నాయి. అయితే ఉత్తర తెలంగాణలో మంగళవారం కురిసిన అకాల వర్షం రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చింది. కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో కురిసిన వడగండ్ల వానకు కంది, మిరప, మామిడి, పెసర, పత్తి, వరిపంటలు దెబ్బతిన్నాయి. చేతికి వచ్చిన పంట కళ్ల ముందే వర్షార్పణం కావడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వరిపంట, మిర్చి, మొక్కజొన్న ≫7



కొత్త సచివాలయంలోకి

## నేటి నుంచి 'శాఖలు'

ఐదో అంతస్తు వరకు మంత్రులకు ఛాంబర్లు

6వ అంతస్తులో సిఎం కెసిఆర్, సిఎస్ ఛాంబర్లు, 5లో జిఎడి

30న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ప్రారంభం

ఆ రోజు మధ్యాహ్నం 1.20 కి సీట్లో కూర్చోనున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ భవనం ఈనెల 30వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అందులోకి కార్యాలయాల తరలింపు ప్రక్రియ అధికారికంగా బుధవారం నుంచే ప్రారంభం కానుంది. ఈ మేరకు అన్ని శాఖలకు ప్రభుత్వ ≫2



మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో షర్మిల

## బెయిల్‌పై షర్మిల విడుదల

ప్రశ్నించే గొంతుకను అణచివేస్తే ప్రజలే ప్రశ్నిస్తారు: వైఎస్ విజయమ్మ

**హైదరాబాద్ (సైదాబాద్), ఏప్రిల్ 25 ప్రభా త వార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్ధానాన్ని కూడా నిలబెట్టు కోలేదని వైఎస్‌ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిల అన్నారు. చంచల్‌గూడ మహిళా కారా గారంలో ఉన్న ఆమె న్యాయస్థానం ఆదేశాల మేరకు బెయిల్‌పై మంగళవారం విడుదలయ్యారు. అనంతరం షర్మిల మీడియా తో మాట్లాడుతూ తాను ఒక్కదాన్నే సిట్‌కు వెళ్లి రిప్రజెంటేషన్ ఇవ్వాలని అకున్నానని అయితే పోలీసులు అక్రమంగా తనను అడ్డుకున్నారని అన్నారు. సిట్ కార్యాల యానికి వెళ్తున్న తనను ఎందుకు అడ్డుకున్నారో పోలీసులు చెప్పాలన్నారు. తాను ఎక్కకు వెళ్తే పోలీసులకు ఏమి అవసరమన్నారు. ప్రతిపక్ష నాయకురాలిగా తనకు ప్రజల కోసం ఎక్కడకైనా వెళ్లే హక్కుందన్నారు. ప్రతిపక్షాల గొంతును ప్రభుత్వం నొక్కి వేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదన్నారు. తెలంగాణా ఆఫ్ఘనిస్తాన్‌లా మారిందని,తాలిబన్లపాలన నడుస్తుందని ఆమె విమర్శించారు. ప్రజలకు మేలు చేయాలన్న ఉద్దేశ్యం కెసిఆర్ ప్రభుత్వానికి ≫2

# బెయిలు వస్తుందో! లేదో?

ఎంపి అవినాష్ బెయిల్ వ్యవహారం మళ్లీ హైకోర్టుకు..

నేటికి వాయిదాతో పెరిగిన ఉత్కంఠ

సునీత భర్త రాజశేఖర్‌ను మళ్లీ విచారించిన సిబిఐ





**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పి టిషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు బుధవారానికి వాయిదా వేసింది. ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు మంగళవారం ఇచ్చిన ఆదేశాల ప్రతి ఇంకా తమకు చేరనందున విచారణను వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. మరోవైపు ఇదే కేసులో మంగళవారం మరో రెండు కీలకపరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్ వేసిన వివేకానందరెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డితో పాటు వివేకా బావమరిదిని హైదరాబాద్‌లో సిబిఐ అధికారులు రెండుగంటలకు పైగా విచారించారు. మరోవైపు వివేకా హత్య కేసులో నిందితుడుగా వుంటూ బెయిల్‌పై వున్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని సిబిఐ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు బుధవారం విచారించనుంది. సంచలనం రేపిన వివేకానంద రెడ్డి హత్య కేసులో మంగళవారం నాడు మరిన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో సహ నిందితుడుగా వున్న ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై బుధవారంనాడు తెలంగాణ హైకోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనుంది. ఈ విషయంలో ఇంతకు ముందు తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డిని ఈ నెల 25వ తేదీ వరకు అరెస్టు చేయ కుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం తెలిసిందే. దీనిపై వివేకానంద రెడ్డి తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించి, ఇది అన్యాయమని విన్నవించడం విదితమే. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు సోమవారం నాడు తెలంగాణ హైకోర్టు అవినాష్ రెడ్డికి ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయడంతో పాటు, రెగ్యులర్ బెయిల్ విషయంలో తెలంగాణ కోర్టులో తేల్చు కోవాలని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులను ఆదేశిం చింది. దీంతో అవినాష్‌రెడ్డి బెయిలువిషయం మళ్లీ తెలంగాణ హైకోర్టు వద్దకు వచ్చింది. దీనిపై ఇప్పటికే తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వుండడం, ఈ పిటిషన్ మంగళవారం విచారణ జరగనుండడంతో ఈ విషయమై ≫2

## ఊరిలో ఎంపి.. వెలుపల సిబిఐ

**పులివెందుల, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో గత కొన్ని రోజులుగా పులివెందులలో మకాం వేసిన సీబీఐ అధికారులు మంగళవారం కూడా పులివెందుల పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా పులివెందుల ప్రాంతానికి ఎవరెవరు వస్తున్నారు, ఎవరెవరు ఎక్కడున్నారు అన్న సమాచారంపై నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. హత్యాకేసులో పలువురిని అనుమానితులుగా సీబీఐ అధికారులు చేసిన విచారణలో గుర్తించినట్లు వారి కదలికలపైన నిఘా పెట్టి ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో అనుమానితులుగా వివేకా ఇచ్చిన పేర్ల ప్రకారం కూడా సీబీఐ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఎంపీ అవినాష్ మినహా మిగిలిన అనుమానితుల జాబితాలో ఉన్న వారిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందు అనుమానితులందరినీ అరెస్టు చేసి ≫2

# విద్యుత్ సంస్థల్లో సమ్మె ప్రారంభం

ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంల వద్ద భారీ భద్రత

అర్ధరాత్రి నుండే కార్మిక సంఘాల నేతల అరెస్టు

ఎస్మాపై వెనకడుగు వేయబోమంటున్న ఆర్టిజన్లు

విధుల నుండి తొలగించేందుకు అధికారులు సిద్ధం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** వేతన సవరణతో కూడిన దీర్ఘకాలిక, న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లు సమ్మెను ప్రారంభించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, విద్యుత్ పంపిణీ సంస్థలైన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న ఆర్టిజన్లు మంగళవారం ఉదయం 8 గంటల నుండి విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెలోకి ≫7



## ఇది ఎన్నికల యేడు... ఆదమరిచి ఉండొద్దు

సిరిసిల్ల బిఆర్ఎస్ ప్లీనరీ వేడుకల్లో మంత్రి కెటిఆర్



**సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఇది ఎన్నికల సంవత్సరమని ఎవరు ఆదమరిచి ఉండొద్దని పచ్చని ఇంట్లో పాము సొచ్చినట్లు మతం, కులంపేరుతో చిచ్చుపెట్టే సన్నాసులున్నారని మున్సిపల్, మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ ప్లీనరీ సమావేశం అపెరల్ పార్క్ వద్ద ఘనంగా జరిగింది. ఈ ప్లీనరీలో పాల్గొన్న మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎక్కడ లేని విదంగా భారీ మెజారిటితీ గెలిపించారని అదే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదమరిచి ఉండడంతో ఓడిపోయామని తెలిపారు. కులం, మతం పేరుతో మంచి ≫2



తిరువనంతపురంలో వందేభారత్‌ను ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో ప్రధాని మోడీ

# బెయిల్‌పై షర్మిల విడుదల

≫ లేదన్నారు. బంగారు తెలంగాణా తెస్తానన్న కెసిఆర్ ముఖ్యమంత్రి అయి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఏమి చేశారో చెప్పాలన్నారు. కెసిఆర్ సెక్రెటేరియట్‌కు ఎందుకు వెళ్ళలేదని ఆమె ప్రశ్నించారు. కెసిఆర్‌కు పరిపాలన చేతకాదని, ఇచ్చిన ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం అవినీతిలో కూరుకు పోయిందన్నారు. తాను తాటాకు చప్పుళ్లకు భయపడదని, తాను రాజశేఖర్‌రెడ్డి బిడ్డనని షర్మిల పేర్కొన్నారు. తనను ఎంత అణచి వేయాలని చూస్తే అంతగా ప్రజల కోసం పోరాడుతానని అన్నారు. నిరుద్యోగులు, రైతులు, ప్రజల పక్షాన నిలబడుతున్న తమపై అక్రమ కేసులు పెడుతున్నారని, ఆంక్షలు విధిస్తున్నారని అన్నారు. తాను చేసిన దీక్షల వల్లే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య వెలుగులోకి వచ్చిందని అన్నారు. ఇంటికో ఉద్యోగం, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు, రుణమాఫీ, సున్నా వడ్డీ రుణాలు, ఫీజు రీ ఎంబర్స్‌మెంటు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసి ఎంత మంచి పేరు సంపాదించుకున్నారో తెలుగు ప్రజలందరికీ తెలుసని అన్నారు. వైఎస్ విజయమ్మతో పోలీసులు ఇష్టం వచ్చినట్లు అమర్యాదగా ప్రవర్తించారని అన్నారు. పోలీసులు తనపై చేసిన దాడి సమంజసం కాదని, నాకు భద్రత లేదన్న భావనతోనే, సెల్ఫ్ డిఫెన్స్ కోసమే అక్కడ ఏమి చేసినా తన ఆత్మరక్షణ కోసమే చేయడం జరిగిందన్నారు. పోలీసులే తనను బెదిరించారని, మహిళ అని కూడా చూడకుండా తనపై దాడి చేశారని అన్నారు. పోలీసులు కొన్ని సెలెక్టెడ్ వీడియోలను మాత్రమే బయటపెట్టారని, తనపై దాడి చేసిన, బెదిరించిన వీడియోలను బయటపెట్టలేదన్నారు. పోలీసుల విధులను అడ్డుకుని చేయి చేసుకున్న కేసులో అరెస్టయి చంచల్‌గూడ మహిళా కారాగారంలో ఉన్న వైఎస్ఆర్‌టిపి అధ్యక్షురాలు షర్మిలను మంగళవారం వైఎస్ విజయమ్మ పరామర్శించారు. అనంతరం ఆ మీడియాతో మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను ప్రభుత్వం నొక్కి వేస్తుందన్నారు. షర్మిలను జైల్లో పెట్టడం అన్యాయమని, ప్రశ్నించే గొంతుకను ఎన్నాళ్లు నొక్కలేరని, అణచి వేయలేరని అన్నారు. షర్మిల విద్యార్థుల కోసం పోరాటం చేస్తుందని, పేపర్ లీకేజిల వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయిందన్నారు. వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసిన షర్మిల ప్రభుత్వ వైఫల్యాలను విప్పి చెప్పిందన్నారు. షర్మిలమ్మ ఎవరి కోసం పోరాడుతుందో ప్రజలంతా గమనించాలన్నారు. ప్రశ్నించే గొంతుకను అణచి వేస్తే ప్రజలే ప్రశ్నించే రోజు వస్తుందన్నారు. షర్మిల బయటకు వస్తే పోలీసులు అడ్డుకుంటున్నారని, పోలీసుల అత్యుత్సాహం వల్లే ఇలా జరిగిందన్నారు. జైలునుంచి విడుదలైన తర్వాత కూడా షర్మిల ప్రజల కోసం పోరాడుతుందని, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు.

## కొత్త సచివాలయంలోకి నేటి నుంచి 'శాఖలు'

≫ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలోని మొదటి అంతస్తు నుంచి ఆరో అంతస్తు వరకు మంత్రులవారీగా ఛాంబర్లను ఇప్పటికే కేటాయించారు. వారికి అనుబంధంగా ఆయా శాఖల కార్యదర్శులు, అధికారులు, విభాగాలకు ఛాంబర్లు, గదులు, వర్క్‌స్టేషన్లను కేటాయించారు. శాఖలవారీ కొత్త సచివాలయంలోకి రేపటి నుంచి తరలింపు ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఒక్కో శాఖకు ఒక్కో సమయాన్ని కేటాయించారు. ఈనెల 28వ తేదీ నాటికి తరలింపు ప్రక్రియ పూర్తి చేయాలని సిఎస్ అన్ని శాఖల కార్యదర్శులను ఆదేశించారు. సిఎస్ నేతృత్వంలో మంగళవారం కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఒక్కో ఫ్లోర్‌కు మూడు శాఖల కేటాయింపు జరిగింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో రెవెన్యూ శాఖ, మొదటి ఫ్లోర్‌లో హోమ్ శాఖ, రెండో అంతస్తులో ఆర్థిక శాఖ, మూడో ఫ్లోర్‌లో అగ్రికల్చర్ అండ్ ఎస్సీ డెవలప్‌మెంట్‌కు కేటాయించారు. నాలుగో అంతస్తులో ఇరిగేషన్ అండ్ లా, ఐదవ అంతస్తులో సాధారణ పరిపాలన శాఖ, ఆరో ఫ్లోర్‌లో సిఎం, సిఎస్‌లకు కేటాయించారు. ఈ మేరకు శాఖల వారీగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈనెల 30న సచివాలయం ప్రారంభించే నాటికి పూర్తి స్థాయి కార్యకలాపాలు నిర్వహించేలా విధంగా సిద్ధం కావాలని సిఎస్ స్పష్టం చేశారు. ఈనెల 30న వేకువ జామునే సచివాలయ ప్రాంగణంలో రహదారులు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి సుదర్శన యాగం నిర్వహిస్తారు. మధ్యాహ్నం పూర్ణాహుతి సమయానికి సిఎం కెసిఆర్ సచివాలయానికి వస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట 20 నిమిషాల నుంచి ఒంటి గంట 33 నిమిషాల మధ్య సింహలగ్న ముహూర్తంలో కెసిఆర్ తన సీట్లో ఆసీనులవుతారు. తర్వాత మంత్రులు, అధికారులు తమ సీట్లలో కూర్చుంటారు. మధ్యాహ్నం 1.58 నుంచి 2.04 మధ్య కార్యదర్శులు, అధికారులు వారి వారి సీట్లలో కూర్చొని ఏదో ఒక ఫైల్‌పై సంతకం చేయాల్సి ఉంటుంది. అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులను ఉద్దేశించి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగిస్తారు. అనంతరం అక్కడే అందరికీ భోజనం ఏర్పాట్లు చేస్తారు. సచివాలయ ప్రారంభోత్సవ ఏర్పాట్లకు సంబంధించి సిఎస్ అన్ని శాఖల కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్ అండ్ బి, ఐటీ, పోలీసు, ఐ అండ్ పీఆర్, మున్సిపల్, వైద్య ఆరోగ్య, జలమండలి, అగ్నిమాపక, విద్యుత్, విజయ డెయిరీ, ప్రోటోకాల్, సాధారణ పరిపాలన శాఖ, హైదరాబాద్ కలెక్టర్ ఆధ్వర్యంలో తగిన ఏర్పట్లు చేయాలని సిఎస్ ఆదేశించారు. విశాల ప్రాంగణంలో ఇంద్ర భవనాన్ని తలపించే నూతన సచివాలయ పనులు తుది దశకు చేరుకున్నాయి. సచివాలయం ముందు హోమం నిర్వహించడానికి మండపం తయారు చేస్తున్నారు. వీటి పనులను మంత్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 473846
2nd Prize Rs.7000/- 04592
3rd Prize Rs.3500/-
11862 19718 20554 21312 23507
23975 43645 64166 86181 99109
4th Prize Rs.200/-
0483 2295 3770 4365 4446 7426 7569
8441 9368 9970
5th Prize Rs.100/-
0401 2138 3247 4619 4721 5320 7914
7946 8392 8605
6th Prize Rs.50/-
0027 1546 3058 4408 6365 7823 9090
0108 1734 3093 4521 6573 7970 9141
0140 1963 3130 4615 6752 8039 9274
0219 2004 3195 4791 6827 8246 9276
0393 2232 3262 4930 7028 8273 9555
0405 2303 3266 4997 7062 8284 9616
0437 2318 3396 5015 7190 8324 9638
0481 2587 3495 5071 7359 8341 9949
0514 2592 3680 5430 7381 8401 9974
0754 2663 3744 5442 7444 8610 9994
1264 2665 3809 5777 7492 8626
1275 2688 3948 5848 7671 8635
1440 2689 4022 5870 7693 8699
1443 2871 4297 6073 7777 8709
1507 3057 4405 6231 7786 8767

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 988138
2nd Prize Rs.7000/- 88661
3rd Prize Rs.3500/-
13295 52438 55891 56240 63076
75148 75487 87907 89908 97924
4th Prize Rs.200/-
0294 0755 0908 1287 1800 7637 8012
8084 9465 9934
5th Prize Rs.100/-
0169 1353 1794 2636 3863 5070 6031
8826 9370 9977
6th Prize Rs.50/-
0091 1697 3072 4439 6048 7389 9075
0376 2180 3282 4460 6281 7447 9083
0447 2262 3339 4664 6303 7536 9362
0513 2323 3431 4912 6408 7686 9579
0536 2339 3444 4937 6440 7948 9594
0547 2340 3575 5018 6520 8072 9643
0782 2356 3604 5075 6573 8145 9778
0827 2399 3661 5539 6676 8254 9955
0937 2496 3782 5542 6937 8519 9988
1078 2590 3935 5622 6944 8630 9992
1346 2608 4041 5665 6997 8745
1370 2637 4084 5731 7290 8792
1551 3022 4100 5792 7309 8913
1573 3023 4176 6023 7320 9008
1621 3037 4256 6033 7322 9044

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:25/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 261587
2nd Prize Rs.7000/- 82859
3rd Prize Rs.3500/-
13711 14051 22236 50463 53218
56392 61862 82816 85650 93233
4th Prize Rs.200/-
0253 0900 4199 4780 5947 6381 6432
6529 6844 6913
5th Prize Rs.100/-
0319 0882 0948 1263 2360 2545 2712
4894 9058 9777
6th Prize Rs.50/-
0112 1288 2377 4279 5916 7570 8985
0160 1295 2494 4317 6175 7576 9282
0293 1349 2641 4361 6357 7646 9470
0294 1388 2831 4479 6658 7682 9578
0353 1421 2855 4524 6730 7764 9586
0427 1486 3019 4778 6830 7869 9760
0720 1540 3211 4951 6866 7914 9774
0732 1574 3317 4965 6919 7940 9841
0797 1646 3773 5141 6957 7997 9869
0821 1866 3797 5172 7167 8032 9928
0976 2017 3862 5361 7249 8311
0984 2142 3948 5708 7311 8451
1032 2219 4224 5731 7342 8635
1148 2245 4238 5801 7415 8731
1227 2306 4261 5850 7509 8859

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 719181
2nd Prize Rs.7000/- 94612
3rd Prize Rs.3500/-
05929 26882 28397 60921 63800
77632 84089 87663 93139 98497
4th Prize Rs.200/-
0588 0898 1808 2202 3259 3262 3375
3489 3685 9524
5th Prize Rs.100/-
0179 0345 3846 5528 5850 6356 7373
7610 8349 8983
6th Prize Rs.50/-
0119 1696 3419 4150 5408 7345 8801
0168 1703 3426 4203 5423 7357 8943
0195 1866 3442 4241 5553 7364 8974
0317 2003 3453 4245 5764 7411 9120
0446 2252 3478 4246 5802 7591 9331
0562 2320 3534 4256 5987 7673 9414
1004 2463 3550 4315 6045 7755 9556
1055 2562 3768 4349 6522 7819 9576
1070 2697 3775 4402 6583 7915 9682
1192 2710 3783 4429 6695 7957 9818
1279 2773 3875 4761 6707 8058
1284 2776 3918 4817 6848 8204
1498 2778 4104 4926 7125 8271
1534 3155 4121 5181 7265 8314
1597 3326 4136 5344 7325 8627

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 373695
2nd Prize Rs.7000/- 01050
3rd Prize Rs.3500/-
17960 19016 24398 32755 38764
42517 54613 69627 86762 99016
4th Prize Rs.200/-
1217 1414 2245 2346 2393 4941 5316
5682 6505 8682
5th Prize Rs.100/-
0231 2675 2871 3171 3281 5505 6262
8552 8562 8746
6th Prize Rs.50/-
0003 1286 3412 4635 6390 7614 9297
0138 1310 3460 4642 6427 7789 9405
0173 1572 3595 4801 6523 8064 9424
0185 1985 3628 4949 6625 8103 9473
0215 2071 3638 5228 6715 8175 9474
0228 2295 3665 5312 6853 8236 9519
0538 2409 3697 5645 6935 8252 9567
0540 2454 3775 5759 6942 8303 9798
0621 2467 4138 5778 6992 8532 9953
1004 2525 4282 5855 7142 8857 9957
1006 2528 4284 5953 7155 8867
1011 2617 4395 6029 7298 8913
1012 3101 4408 6206 7307 8935
1121 3122 4451 6251 7392 9138
1272 3205 4579 6347 7553 9208

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 928352
2nd Prize Rs.7000/- 44277
3rd Prize Rs.3500/-
01578 16326 22900 35087 36735
46134 50756 52159 80826 96585
4th Prize Rs.200/-
0115 0784 1027 2853 3262 5277 6215
6346 9363 9447
5th Prize Rs.100/-
0018 0584 2571 2716 3990 4069 5499
5525 6188 6398
6th Prize Rs.50/-
0011 1581 3083 4621 6122 8133 9010
0383 1772 3279 4706 6353 8185 9173
0406 1965 3285 4825 6418 8234 9218
0437 2087 3360 4933 6561 8306 9248
0563 2156 3389 5036 6664 8309 9603
0879 2219 3574 5066 6684 8434 9613
0929 2280 3587 5084 7023 8485 9628
1002 2306 3588 5220 7103 8521 9644
1082 2509 3739 5235 7121 8587 9834
1091 2562 3761 5368 7416 8650 9939
1220 2591 3958 5373 7542 8651
1264 2613 4025 5634 7559 8663
1504 2617 4201 5984 7825 8681
1536 2798 4228 6016 8089 8766
1558 2940 4388 6089 8120 8812

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 239460
2nd Prize Rs.7000/- 26505
3rd Prize Rs.3500/-
28012 32937 33655 38630 38757
59678 74541 81302 86480 97488
4th Prize Rs.200/-
2502 2570 3810 5562 5613 6503 7133
7227 8191 9867
5th Prize Rs.100/-
2153 2348 2891 5477 5590 6908 7155
7621 9223 9360
6th Prize Rs.50/-
0296 1916 3426 4721 6066 7295 8760
0498 1974 3449 4769 6116 7352 8909
0584 2008 3566 4989 6149 7495 9024
0668 2043 3624 5021 6238 7686 9100
0929 2101 3768 5335 6267 7831 9216
0971 2309 3798 5357 6320 8026 9253
0978 2475 3887 5515 6322 8051 9472
1267 2538 3948 5598 6347 8153 9498
1403 2614 4118 5701 6387 8244 9616
1492 2745 4288 5758 6426 8331 9686
1598 2786 4339 5760 6535 8509
1638 2844 4347 5825 6903 8522
1692 3027 4354 5892 6977 8586
1710 3204 4624 5937 7194 8631
1773 3271 4682 6061 7279 8692

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 543782
2nd Prize Rs.7000/- 73207
3rd Prize Rs.3500/-
06096 13872 32535 33728 44844
45245 45614 80252 87989 92199
4th Prize Rs.200/-
0742 1673 2204 2636 3769 4979 5377
6102 6387 9111
5th Prize Rs.100/-
4304 4813 6750 7714 8128 8138 8596
9162 9418 9985
6th Prize Rs.50/-
0398 2253 3646 4799 6494 7458 9120
0427 2320 3670 4841 6505 7580 9283
0433 2403 3830 5127 6528 7799 9297
0478 2474 3915 5156 6641 7817 9410
0529 2503 4014 5320 6689 7911 9423
0651 2538 4114 5416 6728 8032 9560
0681 2555 4330 5574 6845 8069 9764
0690 2666 4456 5684 6847 8080 9778
0728 2698 4488 5734 7079 8180 9920
1130 3105 4495 5742 7190 8201 9933
1510 3166 4556 6031 7243 8216
1843 3232 4575 6084 7374 8380
1897 3445 4641 6098 7387 8515
2061 3479 4665 6311 7417 8614
2089 3618 4731 6425 7427 8752

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 738603
2nd Prize Rs.7000/- 35229
3rd Prize Rs.3500/-
10085 10403 10581 14115 22059
60559 73939 88220 89377 91479
4th Prize Rs.200/-
0777 1569 1611 1787 2466 4477 5868
5873 7923 9064
5th Prize Rs.100/-
2094 3499 3630 4718 5501 6485 6857
6967 7159 9979
6th Prize Rs.50/-
0077 1605 3008 4671 5669 7221 8628
0098 1618 3216 4678 5901 7223 8762
0332 1851 3272 4696 5950 7258 8803
0383 1967 3379 4842 5951 7311 8916
0544 2006 3579 4923 6288 7683 9051
0669 2199 3770 4935 6377 7756 9149
0755 2490 3798 5017 6605 8004 9247
0759 2519 3835 5064 6659 8097 9481
0895 2684 3926 5114 6661 8121 9698
1001 2701 4014 5239 6838 8182 9945
1031 2769 4029 5240 6895 8333
1073 2801 4451 5367 6998 8417
1387 2845 4478 5408 7047 8460
1396 2859 4573 5468 7122 8486
1575 2958 4580 5496 7135 8500

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 334456
2nd Prize Rs.7000/- 57305
3rd Prize Rs.3500/-
05470 16885 47289 56525 65286
70187 70762 73408 75773 97898
4th Prize Rs.200/-
0661 0975 2167 2785 2795 2990 5249
6342 7659 9507
5th Prize Rs.100/-
0292 0829 1572 1760 1915 2883 5221
7968 8997 9337
6th Prize Rs.50/-
0065 1390 3834 4865 6362 8117 9350
0068 1566 3839 5097 6557 8329 9475
0098 2099 3885 5110 6776 8408 9494
0130 2115 3984 5134 6911 8437 9521
0237 2245 4046 5324 6949 8445 9764
0361 2315 4197 5360 7005 8528 9777
0451 2798 4390 5571 7087 8543 9793
0522 2881 4440 5639 7093 8653 9873
0633 2910 4454 5643 7099 8731 9898
0636 2971 4550 5970 7221 8777 9941
0702 3041 4577 5988 7373 8931
0809 3086 4765 6118 7703 8964
0823 3465 4849 6235 7892 9119
1013 3766 4859 6236 7930 9141
1050 3825 4862 6317 8066 9200

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 831399
2nd Prize Rs.7000/- 75642
3rd Prize Rs.3500/-
18355 18712 29248 31126 42406
53606 64732 75240 86945 97604
4th Prize Rs.200/-
0303 1292 2356 3342 4563 4895 7083
7820 7967 8098
5th Prize Rs.100/-
0797 0870 0899 1000 2496 5148 5994
7103 9059 9501
6th Prize Rs.50/-
0099 1201 2626 3821 5765 7497 8649
0170 1457 2750 3898 6030 7566 8660
0202 1495 2803 4254 6062 7599 8770
0405 1711 2962 4318 6276 7610 8887
0444 1734 3114 4389 6373 7645 8953
0569 1746 3170 4610 6447 7663 9517
0589 1806 3190 4628 6794 7666 9736
0624 1837 3269 4642 6871 7681 9794
0703 1906 3292 4894 7028 7986 9796
0812 2041 3432 4902 7111 8217 9903
0902 2081 3470 4978 7178 8270
0925 2236 3643 5404 7227 8326
1037 2268 3719 5494 7340 8488
1062 2330 3767 5506 7398 8592
1131 2363 3792 5713 7406 8618

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 139818
2nd Prize Rs.7000/- 41608
3rd Prize Rs.3500/-
17275 28148 28621 39594 41311
52962 63593 74685 85906 96244
4th Prize Rs.200/-
0381 1806 2019 2404 2930 4026 4879
5037 6183 6810
5th Prize Rs.100/-
0513 1106 1773 4436 5381 5856 6799
7426 8575 9734
6th Prize Rs.50/-
0150 1571 2971 4701 6521 7481 9339
0271 1671 3106 4766 6559 7569 9412
0287 1814 3404 4894 6657 7588 9517
0293 1866 3415 4954 6852 7767 9552
0295 1964 3567 5286 6907 7865 9588
0407 2279 3585 5408 6942 7930 9628
0433 2298 3600 5486 7119 7961 9843
0512 2414 3834 5500 7168 7982 9863
0529 2417 3977 5701 7169 8161 9900
0644 2544 4169 5897 7174 8187 9983
0840 2646 4172 5946 7233 8712
1030 2713 4204 6023 7237 9025
1424 2716 4449 6175 7240 9148
1488 2801 4509 6420 7304 9180
1550 2891 4530 6509 7435 9324

# బెయిలు వస్తుందో! లేదో?

≫ ఉత్కంఠ నెలకొంది. అయితే ఇదే సమయంలో తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులను సుప్రీం కోర్టు కొట్టివేయడంతో అవినాష్ రెడ్డి బెయిల్ విషయంలో ఏం జరుగుతుందోనని మంగళవారం 'ఉదయం' వైకాపా శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూశారు. మొదట ఉదయం 11 గంటల సమయంలో హైకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్‌పై విచారణ జరగనుందని వార్తలు వచ్చాయి. తమ క్లయింట్ బెయిల్ పిటిషన్‌పై విచారణ చేపట్టాలని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు హైకోర్టును కోరారు. సుప్రీం కోర్టు ఆదేశాల నేపథ్యంలో అవినాష్ రెడ్డిని సిబిఐ వెంటనే అరెస్టు చేస్తే తమ పిటిషన్‌పై ఆ తరువాత విచారణ జరిపినా ప్రయోజనం వుండదని వారు హైకోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు ఈ విషయంలో సోమవారం నాడు సుప్రీం కోర్టు జారీచేసిన ఆదేశాలు ఇంకా తమకు అందలేదని, ఇవి అందాకే విచారణ చేపడతామని పేర్కొంది. సుప్రీం కోర్టు ఉత్తర్వులు తమకు అందకుండా అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ చేయడం సాధ్యం కాదని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ ఉత్తర్వులను సమర్పిస్తామని అవినాష్ రెడ్డి తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. దీని తరువాత రెండున్నర గంటల సమయంలో దీనిపై విచారణ చేస్తామని హైకోర్టు తెలిపింది. అయితే మధ్యాహ్నం మూడు గంటల తరువాత కూడా సుప్రీం కోర్టు ఉత్తర్వులను హైకోర్టుకు అందజేయక పోవడంతో దీనిపై విచారణను బుధవారానికి వాయిదా వేస్తూ ధర్మాసనం ఆదేశించింది.

**సునీతా రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డి, వివేకానంద రెడ్డి బావమరిదిని విచారించిన సిబిఐ**

మరోవైపు వివేకా హత్య కేసులో వివరాల సేకరణలో వేగం పెంచిన సిబిఐ అధికారులు మంగళవారం నాడు వివేకా అల్లుడు రాజశేఖర్ రెడ్డితో పాటు బావమరిదిని రెండు గంటలకు పైగా విచారించారు. ఈ కేసులో రాజశేఖర్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించడం ఇది రెండవసారి కావడం గమనార్హం. ఇంతకు ముందు ఒకసారి రాజశేఖర్ రెడ్డిని సిబిఐ అధికారులు విచారించి వాంగ్మూలం తీసుకోవడం తెలిసిందే. తాజాగా మంగళవారం నాడు మరోసారి ఆయనను పిలిపించి నాటి ఘటనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వివేకా హత్య కేసుకు సంబంధించి అవినాష్ రెడ్డి సహా మరికొందరు చేసిన ఆరోపణలపై సిబిఐ అధికారులు రాజశేఖర్ రెడ్డి నుంచి వివరాలు సేకరించారు. రాజశేఖర్ రెడ్డితో పాటు వివేకా బావమరిదిని కూడా సిబిఐ అధికారులు విచారించి వాంగ్మూలం తీసుకున్నారు.

**ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దుపై నేడు విచారణ**

ఇదిలావుండగా వివేకా హత్య కేసులో నిందితుడుగా వుండి బెయిల్‌పై వున్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సిబిఐ అధికారులు తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్‌పై వున్న ఎర్ర గంగిరెడ్డి సాక్షులను బెదిరించడం, ఇష్టానుసారం వ్యవహరించడం వంటి పనులను పాల్పడుతుం డడంతో అతని బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని సిబిఐ అధికారులు తమ పిటిషన్‌లో కోరారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు దీనిపై బుధవారం తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలిపింది.

## ఊరిలో ఎంపి.. వెలుపల సిబిఐ

≫ ఆ తరువాతనే చివరగా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని అరెస్టు చేసే దిశగా సీబీఐ అధికారులు యోచిస్తున్నట్లు సమాచారం. సీబీఐ అధికారులు కడప రోడ్డులోని చందమామ డాబా సమీపంలో చాలా సమయం వరకు నిఘా పెట్టారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హైదరాబాదు నుండి పులివెందులకు చేరుకున్నారన్న విషయం తెలుసుకున్న వైకాపా కార్యకర్తలు పెద్దఎత్తున ఎంపీ స్వగృహం వద్దకు వచ్చి ఎదురుచూశారు. మధ్యాహ్నం పైగా ఇంటికి చేరుకున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అందరినీ క్యాంప్ కార్యాలయం వద్దకు వెళ్లంటి అక్కడ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలుపడంతో ప్రజలంతా అక్కడికి చేరుకున్నారు. అలాగే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారన్న విషయం తెలుసుకున్న చుట్టుపక్కల మండల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున క్యాంపు కార్యాలయం చేరుకున్నారు. మధ్యాహ్నం 3.00గంటల నుండి ప్రారంభమైన ప్రజాదర్బార్ రాత్రి 9.00గంటలకు పైగా నిర్వహించారు. ఇలా ఎంపీ అవినాష్‌రెడ్డి కార్యకర్తలు, ప్రజలతో బిజీబిజీగా గడిపారు. దీంతో ఊరిలో ఎంపీ.. ఊరి బయట సీబీఐ అధికారులు ఉన్నట్లు అయింది. దీంతో పులివెందులలో ఏ నిమిషయానికి ఏం జరుగుతుందోనని ప్రజల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది.

**దస్తగిరి భద్రతపై ఆరా తీసిన సీబీఐ :** వివేకా హత్యకేసులో అప్రూవర్‌గా మారిన ప్రధాన నిందితుడు దస్తగిరి ఇంటికి సీబీఐ అధికారులు మంగళవారం చేరుకుని భద్రతపై ఆరా తీశారు. ఈ మధ్యకాలంలో ఈ కేసుకు సంబంధించిన కీలకమైన ఇంటర్వ్యూలు, పత్రికల్లో దస్తగిరి ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎవరి నుంచైనా బెదిరింపులు వచ్చాయా అని దస్తగిరిని, ఆయన కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎవరినుంచైనా బెదిరింపులు వచ్చినా భద్రత విషయంలో అనుమానం కలిగినా వెంటనే తమ దృష్టికి తేవాలని, తగిన భద్రతను కల్పించేలా చేస్తామని సీబీఐ అధికారులు భరోసా ఇచ్చినట్లు తెలిసింది.



మంగళవారం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి చెరువును తలపిస్తున్న రహదారులు

## వారం - వర్జ్యం

**26-4-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె అశ్వని
షష్ఠి ఉ.10-58; పునర్వసు పూర్తి
వర్జ్యం సా.05-16 ల 07-01
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ప్రయాణ సూచన.

**వృషభం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మిథునం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**కర్కాటకం:** వ్యాపారులకు లాభదాయకం. వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ అధికం.

**సింహం:** శుభ కార్యాలకు అనుకూలం. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది.

**తుల:** చర్చలు ఫలిస్తాయి. కుటుంబ సమస్యలు పరిష్కరించుకుంటారు.

**వృశ్చికం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**ధనస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. మొండి బకాయిలు వసూలవుతాయి.

**మీనం:** రుణాలు తీరుస్తారు. కుటుంబ గౌరవం ఇనుమడిస్తుంది.

*- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

## ఆదమరిచి ఉండొద్దు

≫ మనిషి వినోద్ కుమార్‌ను ఓడగొట్టి ఒక విచిత్రమైన జీవిని సంజయ్‌ను ఎంపిగా తెచ్చుకున్నామన్నారు. ఈ సారి ఎన్నికల్లో ప్రత్యర్థులందరిని మట్టి కరిపించి మన నాయకుడు కెసిఆర్‌కు కరీంనగర్ ఎంపి సీటుగా కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. పార్క్ పక్కనే బైపాస్ రోడ్డు, రెండు పడక గదుల ఇండ్లు, ఆ పక్కనే మెడికల్ కళాశాల, వ్యవసాయ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాలలతో విద్యా ముఖచిత్రం మారిపోయిందన్నారు. 9 ఏండ్లలో సిరిసిల్లలో ఏం మారిందంటే ఇవన్నీ ప్రజలకు వివరించాలని చెప్పారు. కెసిఆర్ నాయకత్వాన్ని దేశమే ఆమోదించిందని అధికారం కోసం అంగాలరుస్తున్న గుంటనక్కలు ఈ విషయంలో ఎక్కువగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అర్ధాకలితో 'అతిథు'ల అగచాట్లు

≫ ఇవ్వకపోగా అతిథి అధ్యాపకులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. సిఎం కెసిఆర్ ఫిబ్రవరీ బడ్జెట్‌లో అసెంబ్లీ సాక్షిగా అతిధి అధ్యాపకులకు 12 నెలల వేతనం అందజేయాలని అందులో ప్రతి నెలనెల వేతనం తప్పకుండా అందజేయాలని అధికారులను ఆదేశించారు. సిఎం ఆదేశాలు ఇప్పటికీ నెరవేరకపోవడంతో అతిథి అధ్యాపకులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు విద్యాబోధనకై రాష్ట్ర ప్రభుత్వం 2013 సంవత్సరం నుండి త్రిమెన్ కమిటీ ద్వారా అతిథి అధ్యాపకుల నియామకం చేపట్టింది. రాష్ట్రంలో 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. కాగా రాష్ట్రంలో 2013 నుండి 2018 వరకు 1654 మంది అతిథి అధ్యాపకులను పిజి అర్హత ఉన్నవారిని ప్రభుత్వం జిఓ నెం. ఎస్ఇఆర్-2-2/3751-2015 ద్వారా నియమించింది. ఈ అధ్యాపకులు ప్రతి నెల 72 పీరియెడ్‌లు విద్యార్థులకు విద్యను బోధిస్తే ప్రతి పీరియడ్‌కు రూ. 300ల నుండి 390 చొప్పున ప్రభుత్వం వేతనం ఇస్తుంది. కాగా వీరికి సెలవులతో సంబంధం లేకుండా బోదిస్తేనే వేతనం వస్తుంది. ఒక నెలలో 72 పీరియెడ్‌ల కంటే ఎక్కువ పీరియెడ్‌లు బోధిస్తే వాటికి సంబంధించిన ఎలాంటి వేతనం రాదు. కరోనా సమయంలో సంవత్సరంన్నర కాలంలో వేతనాలు ఇవ్వలేదు. 2020-21 సంబంధించిన వేతనాలు 3 నెలలు మాత్రమే అందాయి. 2021-2022 సంవత్సరంలో జూన్‌లో అడ్మిషన్లు ప్రారంభమై ఆన్‌లైన్ క్లాసులు చెబుతున్నప్పటికి అతిథి అధ్యాపకులకు వేతనాలు ఇవ్వలేదు. కాంట్రాక్టు లెక్చరర్‌లకే వేతనాలు అంజేస్తున్నారని అతిథి అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం 5 నుండి 6 నెలలకు సంబంధించిన వేతనాలు అందజేస్తున్నారని, ఇతర కాంట్రాక్టు, మైనార్టీ, ఆశ్రమ పాఠశాలలోనే ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, గురుకులాల్లో పనిచేసే అధ్యాపకులకు 12 నెల వేతనంతోపాటు ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం అందజేస్తున్నారని మాకు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా 2023 మార్చి విద్యాసంవత్సరం ముగింపు అనంతరం కాంట్రాక్టు లెక్చరర్లు ప్రత్యేక జివో ద్వారా ప్రభుత్వం బదిలీ చేయగా ఏప్రిల్ ఒకటిన రాష్ట్రంలో సుమారు 250 మంది అతిథి అధ్యాపకుల స్థానాలలో కాంట్రాక్టు లెక్చరర్లు జాయిన్ అయ్యారని అందులో జగిత్యాల జిల్లాలో 13 మంది జాయిన్ అయ్యారని దీంతో అతిథి అధ్యాపకులు ఉద్యోగం కోల్పోయి రోడ్డు పడ్డామన్నారు. ఉన్న ఉద్యోగం పోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లలేక ఇన్ని సంవత్సరాలు చేసిన శ్రమ వృదా అయ్యిందని కాంట్రాక్టు లెక్చరర్ల బదిలీల విషయంలో మేము పనిచేస్తున్న స్థానాలలో వారిని నియమించవద్దని అతిథి అధ్యాపకుల వేడుకుంటున్నారు. సుప్రీం కోర్ట్ సమాన పనికి సమాన వేతనం జివో ఉన్నప్పటికి ప్రభుత్వం మాత్రం సరైన వేతనాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వం నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరీ, మార్చి మాసంతో పాటు గత జూన్ మాసంతో కలుపుకొని 6 నెలలు వేతనం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు వెళ్లి బయోమెట్రిక్ సంతకం చేసి కాంట్రాక్టు, రెగ్యులర్ అధ్యాపకుల వలె పనులు చేస్తున్నప్పటికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని కన్నీరు మున్నీరవుతున్నారు. అతిథి అధ్యాపకులను రెగ్యులరైజ్ చేస్తానని సిఎం కెసిఆర్ సిఎం కెసిఆర్ అసెంబ్లీలో ప్రతినెల వేతనం ఇవ్వాలని తెలపడంతో ఎంతో సంతోషం వ్యక్తం చేశామని ఇప్పటికీ ఒక్క రూపాయి రాకపోవడంతో ఎలాజీవనం సాగించేదని తీవ్రఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనంతోపాటు, 12 నెలల వేతనాలు అందజేస్తూ, అందులో ప్రతి నెల వేతనాలు అందజేయాలని ప్రభుత్వం కాంట్రాక్ట్ లెక్చరర్లవలె గుర్తించాలని అతిథి అధ్యాపకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**ప్రభుత్వానికి వెట్టి చాకిరి చేస్తున్నాం: గుర్రాల సాయికృష్ణ ఫిజిక్స్ అధ్యాపకుడు కోరుట్ల.**

ఇప్పటికైనా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో రెగ్యులర్, కాంట్రాక్ట్ లెక్చరర్లతో సమానంగా పనిచేసినప్పటికి సమాన వేతనం ఇవ్వడం లేదని, సంవత్సరంలో 4 నెలల నుండి 5 నెలల వేతనాలు మాత్రమే వస్తుందని అదికూడా సంవత్సరం తరువాతే వస్తుందని, ఈ సంవత్సరం నవంబర్ నుండి మార్చి వరకు అలాగే జూన్ వేతనం ఇప్పటికీ ఇవ్వలేదని, ప్రభుత్వం ఇప్పటికైనా మమ్ములను గుర్తించి కాంట్రాక్టు లెక్చరర్స్ మాదిరిగానే గుర్తించి పేర్కొన్నారు.

**అతిథి అధ్యాపకులకు 12 నెలల పని కల్పించాలి: ఉప్పుల శిరీష, మాథ్స్ అధ్యాపకురాలు, కోరుట్ల.**

జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్, రెగ్యులర్ లెక్చరర్లతో సమానంగా పనిచేస్తున్నామని వేతనాల విషయంలో కోతలు పెడుతున్నారని త్రిమెన్ కమిటీ ద్వారా ఎన్నికైన మేము మాకు పీరియడ్ వారిగా విద్యను బోదిస్తేనే డబ్బులు వస్తున్నాయని కాంట్రాక్ట్ లెక్చరర్లకు అలాంటి నిబందన లేదని ప్రభుత్వం ఇప్పటికైనా మమ్ములను గుర్తించి కాంట్రాక్ట్ లెక్చరర్లవలె వేతనాలు అందజేయాలని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కాంట్రాక్టు లెక్చరర్లను బదిలీలు చేసి అతిథి అధ్యాపకుల స్థానాలలో నియమించడంతో మేము ఉద్యోగం కోల్పోతున్నామని, మాకు వెంటనే ఖాళీ అయినస్థానాలను కేటాయించాలనిఅన్నారు. మాకు 12నెలల పని కల్పిస్తూ, ప్రతినెలవేతనం అందజేయాలని, కాంట్రాక్టు లెక్చరర్లవలే గుర్తించాలని పేర్కొన్నారు.

**ఉద్యోగానికి భద్రత లేదు... ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి: కల్లెపల్లి శంకరయ్య ఫిజిక్స్ అతిథి అధ్యాపకుడు, జగిత్యాల**

మేము పనిచేస్తున్న కళాశాలలో వచ్చే సంవత్సరం ఉంటామో ఉండమో ఉద్యోగం ఉంటుందో లేదో తెలియని పరిస్థితుల్లో పనిచేస్తున్నామని, కాంట్రాక్ట్ లెక్చరర్స్ వలె డెమో, ఇంటర్వ్యూ, పిజి పర్సంటేజ్ ద్వారా త్రిమెన్ కమిటీచే నియామకం అయినామన్నారు. ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని కాంట్రాక్ట్ లెక్చరర్స్ వలె సబ్జెక్ మొత్తం చెబుతామని పీరియడ్ వారీగా వేతనం ఇవ్వడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రతి నెల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వడంతోపాటు రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

**సంవత్సర ప్రారంభంలోనే విధుల్లోకి తీసుకోవాలి: మల్లారపు ప్రవీణ్ కుమార్ బాటనీ అతిథి అధ్యాపకుడు, కొడిమ్యాల.**

ప్రతి సంవత్సరం కళాశాల ప్రారంభం నుండే నియామకం చేపట్టడం లేదని, అడ్మిషన్ పూర్తయిన తర్వాత అక్టోబర్ మాసంలో విదుల్లోకి తీసుకుంటున్నారని సంవత్సరంలో 5 నుండి 6 నెలలు మాత్రమే పనిచేస్తున్నామన్నారు. కాంట్రాక్ట్, మైనార్టి, ఆశ్రమ పాఠశాలల్లో, గురుకులాల్లో పనిచేసే అధ్యాపకులకు 12 నెలల వేతనం ఇస్తున్నారని, మాకు చాలిచాలని వేతనాలతో కుటుంబాలను పోషించలేక పోతున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12 నెలల వేతనాలతోపాటు, ఫిక్స్‌డ్ వేతనాలు ఇవ్వాలని, అసెంబ్లీలో సిఎం కేసీఆర్ పేర్కొన్నప్పటికీ కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఇతర అధ్యాపకుల వలే గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.

# మేం అధికారంలోకి వస్తే కనీస పన్నుల విధానం తెస్తాం

## జిఎస్‌టి వల్ల చిన్నవ్యాపారులు నష్టపోయారు: రాహుల్‌గాంధీ

**బెంగళూరు, ఏప్రిల్ 24:** కేంద్రంలో తమ పార్టీ అధికారంలోకి వస్తే జిఎస్‌టి పన్నుల విధానాన్ని మారుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. కనీస (తక్కువ) పన్నులు వసూలు చేసే ఒకే పన్నుల విధానాన్ని తీసుకువస్తామని ఆయన తెలిపారు. కేంద్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం తెచ్చిన జిఎస్‌టి పన్నుల విధానం సంక్లిష్టంగా మారిందని, అది అందరికీ అర్థంకాని పరిస్థితి నెలకొందని రాహుల్ అన్నారు. జిఎస్‌టి వల్ల చిన్న వ్యాపారులు తమ దుకాణాలను మూసివేసుకోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. జిఎస్‌టి కొద్దిమంది పెద్దవ్యాపారులకు మాత్రమే ఉపయోగపడుతోందని రాహుల్ అన్నారు.



సోమవారం బెళగావిలోని రామ్‌దుర్గ ప్రాంతంలో చెరుకు రైతులనుద్దేశిస్తూ రాహుల్ ప్రసంగించారు. తాము రాష్ట్రంలో అధికారంలోకి వస్తే రైతులు పండించే పంటలకు సరైన ధరలు ఉండేలా మార్కెట్ వ్యవస్థలో మార్పులు తెస్తామని రాహుల్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని..గ్యాస్, పెట్రోల్ ధరలు పెరగడాన్ని రాహుల్ గుర్తు చేశారు. రైతులు కేవలం వ్యవసాయం చేయడం వల్ల బతకలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. అదానీ, అంబానీలాంటివాళ్లు బ్యాంకుల నుంచి తేలిగ్గా వేలకోట్ల రుణాలు పొందగలుగుతున్నారని, వారి రుణాల్ని సులభంగా మాఫీ చేస్తారని..రైతులకు రుణాలు దొరకడం కష్టంగానే ఉంది, మాఫీ కూడా చేయడం లేదని రాహుల్ విమర్శించారు. బడా పారిశ్రామికవేత్తల రుణాలు మాఫీ చేసినపుడు, రైతుల రుణాలు ఎందుకు మాఫీ చేయరని ఆయన ప్రశ్నించారు.

# మహారాష్ట్రలో వచ్చే జడ్పీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలి

- మార్పు కోసమే బిఆర్ఎస్, ఎన్ని అడ్డంకులు సృష్టించినా పోరాటం ఆగదు
- ఔరంగాబాద్ బహిరంగ సభలో సిఎం కెసిఆర్ ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** భారతదేశం నెహ్రూ హయాంలో కాస్తోకూస్తో అభివృద్ధి జరిగిందని... ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఓ ప్రణాళికా లేకుండా పరిపాలించాయని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ఇప్పటికే మహారాష్ట్రలో రెండుసార్లు బహిరంగ సభలు నిర్వహించగా ఇది మూడోసారి. సోమవారం సాయంత్రం మహారాష్ట్రలోని జబిందా మైదానంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ బహిరంగ సభకు కెసిఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మహారాష్ట్రకు చెందిన కీలక నేతలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తర్వాత సిఎం కెసిఆర్ మాట్లాడుతూ... దేశంలో ఏం జరుగుతుందో ప్రతి ఒక్కరూ గమనించాలని పిలుపునిచ్చారు. ఇప్పటికీ ప్రజలకు సాగు,తాగునీరు సరిగా అందడం లేదని చెప్పారు. నీరు అందించని పాపం ఎవరిదని ఆయన ప్రశ్నించారు. గోదావరి,కృష్ణా వంటి నదులున్నా... మహారాష్ట్రకు నీటి సమస్య ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. ముంబాయి దేశ ఆర్థిక రాజధాని... కానీ తాగేందుకు నీళ్లుండవా? దేశం పురోగమిస్తోందా... తిరోగమిస్తుందా? ఆలోచించండి. ఔరంగాబాద్,అకోలాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. దేశంలో ఏం జరుగుతుందో ఎవరికీ అర్థం కావడం లేదు.పేదలు మరింత నిరుపేదలుగా మారుతున్నారు. ధనవంతులు మరింత ధనవంతులవుతున్నారు. ఇదంతా మన కళ్ల ముందే జరుగుతోంది. ఇది ఇలాగే జరగలా... చికిత్స చేయలా... చెప్పండి. నా మాటలు విని ఇక్కడే మర్చిపోకండి. నా మాటలపై మీ మీ గ్రామాలకు వెళ్లి చర్చ చేయండి, మీ ఇంటివాళ్లు,స్నేహితులు వీధిలో ఉన్నవారెందరో చర్చించాలి' అనే కెసిఆర్ పిలుపునిచ్చారు. 'ఎంత త్వరగా మేలుకుంటే దేశం అంత త్వరగా బాగుపడుతుందని కెసిఆర్ అన్నారు. సమస్యలకు పరిష్కారం లభించకుంటే ఏం చేయాలి? ఇంకెంత కాలం పరిష్కారం కోసం ఎదురు చూడాలి? ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి కల్పిస్తున్నా ఊరుకోవాలా? భయపడుతుంటే ఇంకా భయపెట్టిస్తారు. ధైర్యంగా పోరాడితేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. మార్పు రాకుంటే దేశం ముందుకెళ్లదు. అనివార్యమైన మార్పును తీసుకురావడం కోసమే బిఆర్ఎస్ పుట్టింది. మార్పు వచ్చే వరకూ బిఆర్ఎస్ పోరాటం ఆగదు. అన్ని వర్గాలకు సరైన న్యాయం దక్కాల్సిందే' అని కెసిఆర్ అన్నారు. భారత దేశంలో నీటి వనరులు సమృద్ధిగా ఉన్నాయని కెసిఆర్ గుర్తు చేశారు. సాగు యోగ్యత ఉన్న భూములకు నీటిని అందించాల్సిన అవసరం ఉందన్నారు. కానీ,ప్రధాని, రాష్ట్రాల సిఎంలకు ఆ పని చేసే సామర్థ్యాలు లేవని విమర్శించారు. నిజాయితీగా బిఆర్ఎస్ చేస్తున్న పోరాటానికి విజయం తథ్యమని కెసిఆర్ ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఐదేళ్లలోపు ప్రతి ఇంటికి తాగునీరు ఇస్తామని, ఎన్ని ఆటంకాలు సృష్టించినా మా పోరాటం ఆగదు, తెలంగాణలో సాగునీరు,తాగునీరు సమస్య లేకుండా చేశామన్నారు. అదే రీతిలో మహారాష్ట్రను కూడా అభివృద్ధి చేస్తాం, రైతులకు అన్నీ సకాలంలో అందేలా ఏర్పాట్లు చేస్తాం. బిఆర్ఎస్‌పై నమ్మకం ఉంచండి. ఒక కులం,మతం,వర్గం కోసం బిఆర్ఎస్ ఆవిర్భవించలేదు. నిజాయితీగా పోరాడతాం... అంతిమ విజయం సాధిస్తాం' అని కెసిఆర్ అన్నారు. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చూపించాలని, మహారాష్ట్రలో రాబోయే జెడ్పీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ సర్కారును తీసుకురండీ మీ సమస్యలు తాను తీరుస్తానని, రైతు రాజ్యం తీసుకురావడమే బిఆర్ఎస్ లక్ష్యమని, మీ అస్త్రం ఓటుగా మారాలని, మీ లక్ష్యం కిసాన్ సర్కార్ కావాలని కెసిఆర్ పిలుపునిచ్చారు.



సోమవారం మహారాష్ట్రలోని జబిందా మైదానంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ బహిరంగ సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు

**ఉచిత విద్యుత్ పథకం అమలు చేయొచ్చు**

తెలంగాణ రాక ముందు రోజున 3 గంటలే కరెంటు ఉండేదని, ఒక్కోసారి అది కూడా ఉండేది కాదని కెసిఆర్ అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. తెలంగాణలో 24 గంటలు సాధ్యమైనప్పుడు... మహారాష్ట్రలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. మహారాష్ట్రలో ఉచిత విద్యుత్ పథకాన్ని కూడా ఇక్కడ అమలు చేయవచ్చని అన్నారు.' దేశంలో కొత్త లక్ష్యాలు... సంకల్పంతో ముందుకెళ్లాలి. దేశంలో 24 గంటల విద్యుత్ సరఫరా చేసే వనరులు ఉన్నాయి. దేశం మొత్తం వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వొచ్చు, ఇది అబద్ధమైతే ఒక్క నిమిషం కూడా సిఎం పదవిలో ఉండను' అని సిఎం కెసిఆర్ అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తున్నారని కెసిఆర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తిరిగి ప్రభుత్వ పరం చేస్తామన్నారు. దేశంలోని సమస్యలను మనమే పరిష్కరించుకుందామని పిలుపునిచ్చారు. పాలనా సామర్థ్యం గల అధికారాలు ఉన్నప్పటికీ... తెలంగాణ తరహా పథకాలు ఇక్కడ ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం చట్టాలు అవసరమని కెసిఆర్ అభిప్రాయపడ్డారు. మహారాష్ట్రలో కచ్చితంగా విజయం సాధిస్తామని కెసిఆర్ ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణలో దళితబంధు అమలుచేస్తున్నాం, మహారాష్ట్ర లోనూ అమలు చేస్తే తాను ఇక్కడికి రానని, హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టామని, సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని తెలిపారు.కొత్త పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు ఎందుకు పెట్టడం లేదు? అని కేంద్రంలోని మోడీ సర్కార్‌పై కెసిఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# కిరాయి హంతకులతో కలిసి రియల్టర్ హత్యకు మాజీ ఇన్‌స్పెక్టర్ కుట్ర

- భగ్నం చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** తనను ఎసిబికి పట్టించాడనే కక్షతో పాటు భూవివాదాల కారణంగా తనకు సన్నిహితుడైన ఓ రియల్టర్‌ను కిరాయి హంతకులతో కలిసి హత్య చేయించేందుకు కుట్ర పన్నిన విశ్రాంత ఇన్‌స్పెక్టర్ కుట్రను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు భగ్నం చేశారు. ఈ సందర్బం గా హత్యకు కుట్ర పన్నిన విశ్రాంత ఇన్‌స్పెక్టర్‌తో పాటు ముగ్గురు కిరాయి హంతకులను అరెస్టు చేయడంతో పాటు వీరి వద్ద నుంచి ఒక తుపాకి, రెండు కత్తులు, లక్ష రూపాయల నగదు, ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిటీ కొత్వాల్ ఆనంద్ సోమవారం మీడియాకు వెల్ల డించారు. కరీంనగర్ టౌన్‌కు చెందిన దాసరి భూమయ్య (62) విశ్రాంత ఇన్‌స్పెక్టర్. 1991లో సాయుధ బలగం ఎస్ఐగా చేరిన ఇతను 1996లో సివిల్ విభాగంలో కన్వర్ట్ అయ్యాడు. దీని తరువాత కరీంనగర్ జోన్‌లోని పలుచోట్ల ఎస్ఐగా, సిఐగా పనిచేశాడు. అయితే సిఐగా వున్న సమయంలోనే భూమ య్య హైదరాబాద్‌లోని ఎల్‌బి నగర్‌కు చెందిన ఎక్కటి విజయ్‌పాల్ రెడ్డితో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశాడు. అయితే కొంతకాలం తరువాత ఇద్దరి మధ్య గొడవలు రావడంతో ఎవరిదారి వారు చేసుకున్నారు. దీని తరువాత 2018లో భూమయ్యను ఎసిబి అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కలి గివున్న కేసులో అరెస్టు చేశారు. ఈ కేసులో భూమయ్య కొంతకాలం జైల్లో వుండాల్సి వచ్చింది. అయితే తనను ఎసిబి కేసులో ఇరికించింది విజయ్‌పాల్ రెడ్డి అని భావించిన భూమయ్య అతన్ని అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు.

ఈ క్రమంలోనే భూమయ్య తనకు పరిచయం వున్న పెద్దపల్లికి చెంది న మామిడి చంద్రయ్య అలియాస్ చందు యాదవ్ (47), వరంగల్‌లోని ఖాజీపేట్‌కు చెందిన గొర్రె రాయగొల్ల అలియాస్ శంకర్ (52), పెద్దపల్లికి చెందిన గడ్డం కుమార్ (48)లతో కలిసి విజయ్‌పాల్ రెడ్డిని హత్య చేసేందుకు ఈ ఏడాది మార్చి నెలలో పథకం పన్నాడు. మొదట తన పథకాన్ని భూమయ్య చ ందు యాదవ్‌కు వివరించాడు. ఈ విషయంలో తనకు సహకరిస్తే 40 లక్షల రూపాయల నుంచి 50 లక్షల రూపాయల వరకు ఖర్చు చేస్తానని భూమ య్య తెలిపాడు. దీని తరువాత చందు యాదవ్ తనకు పరిచయం వున్న జనశక్తి ప్రతిఘటన మాజీ నక్సలైట్ శంకర్‌కు ఈ పథకం వివరించాడు. దీని త రువాత శంకర్ ఇందులో గడ్డం కుమార్ చేరాడు.

ఇల్లెందులో రౌడీషీటర్ అయిన అశోక్ కుమార్ పదేళ్ల క్రితం ఓ హత్య కేసులో నిందితుడుగా వున్నాడు. ఇలా భూమయ్య విజయ్‌పాల్ రెడ్డిని హత్య చేసేందుకు ముగ్గురు కిరాయి హంతకులతో కలిసి పథకం రచించి ఇందుకుగానూ 20 లక్షల రూపాయల ఒ ప్పందం కుదుర్చుకుని ముందుగా ఐదు లక్షల రూపాయలు చెల్లించాడు. దీని తరువాత అశోక్ కుమార్ తన కుమారుడి ద్వారా బిహార్ నుంచి తుపాకిని తెప్పించాడు. అనంతరం ముగ్గురు కిరాయి హంతకులు హైదరాబాద్‌కు వచ్చి సికింద్రాబాద్‌లో మకాం వేసి విజయ్ పాల్ రెడ్డిని హత్య చేసేందుకు రెడీ అయ్యారు. ఇందులో భాగంగా ఎల్‌బి నగర్‌లోని అష్టలక్ష్మీ దేవాలయం ప్రాంతంలో వుండే విజయ్‌పాల్ రెడ్డి ఇంటి వద్ద రెక్కీ నిర్వహించారు. అతడి కారు ఫోటోను, అతడి ఫోటోను సేకరించి, కాకపోకలను గమనించారు. ఈ విషయాలను ముగ్గురు కిరాయి హంతకులు భూమయ్యకు తెలిపారు. అయితే రియల్టర్ విజయ్‌పాల్ ఒడ్డిని హత్య చేసేందుకు విశ్రాంత ఇన్‌స్పెక్టర్ భూమయ్య ముగ్గురు కిరాయి హంతకులతో కలిసి పథకం పన్నిన విషయం గురించి ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ త్రినాథ్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం సమాచారం సేకరించింది. అనంతరం ఆదివారం రాత్రి సికింద్రాబాద్ లోని ముగ్గురు కిరాయి హంతకులు వుంటున్న ఇంటిపై దాడిచేయగా మొత్తం వ్యవహారం రట్టయ్యింది. దీంతో ముగ్గురు కిరాయి హంతకులతో పాటు వీరి వెనుక వున్న విశ్రాంత ఇన్‌స్పెక్టర్ భూమయ్యను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఒక తుపాకితో పాటు రెండు కత్తులు, లక్ష రూపాయల నగదు, ఆరు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. రియల్టర్ హత్యకు విశ్రాంత ఇన్‌స్పెక్టర్ కుట్ర పన్నిన విషయం సంచలనం రేపగా ఈ కుట్రను చేధించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులను కొత్వాల్ ఆనంద్ అభినందించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కిరాయి హంతకుల నుంచి స్వాధీనం చేసుకున్న తుపాకీని, కత్తులను చూపుతూ మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు తదితరులు.

# 100 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే

## అబార్షన్లలో దేశంలోనే రాష్ట్రం రెండోస్థానం

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగే ప్రసవాలు 100 శాతం ఆసుపత్రుల్లోనే జరుగుతున్నాయని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. ఆసుపత్రుల్లో ప్రసవాల విషయంలో దేశానికి తెలంగాణ మార్గదర్శనం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్ మూలంగానే ఇది సాధ్యం అయిందని మంత్రి స్పష్టం చేశారు. 2021–22 సంవత్సరాలో రాష్ట్రంలో జరిగిన ప్రసవాలన్నీ కూడా 100 శాతం ఆసుపత్రుల్లోనే జరిగాయని తెలిపారు. అబార్షన్ల జరుగుతున్న అంశంలో రాష్ట్రం దేశంలో 2వ స్థానంలో ఉన్నట్టు పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఇవ్వడంలో 80.75 శాతంలో ఉన్నామన్నారు. హైపటైటిస్ బి వ్యాక్సిన్ విషయంలో 104 శాతంగా ఉందన్నారు. అలాగే మీజిల్స్ మరియు రుబెల్లా వ్యాక్సినేషన్‌లో 100 శాతం ఉన్నామన్నారు. ముందస్తు ప్రసవాల్లో కేవలం 1.2 శాతంతో అతి తక్కువగా ఉందన్నారు. తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు కేవలం 6.2 శాతంగా ఉన్నారని మంత్రి ట్విట్టర్‌లో పేర్కొన్నారు. ఆరోగ్య తెలంగాణలో భాగంగా మాతా శిశు ఆరోగ్య సంరక్షణ పట్ల ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నట్టు ప్రకటించారు. ఆరోగ్య తెలంగాణ కోసం శ్రమిస్తున్న వైద్యులు, సిబ్బందితోపాటు మొత్తం వైద్య, ఆరోగ్య శాఖకు మంత్రి హరీష్ రావు అభినందనలు తెలిపారు.

**ప్రతి యేడాది తగ్గుతున్న మలేరియా కేసులు**

తెలంగాణ రాష్ట్రంలో మలేరియా కేసులు ప్రతి ఏడాది తగ్గుతూ వస్తున్నాయి. రాష్ట్రంలో మలేరియా కేసుల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ 2022 సంవత్సరానికిగానూ బెస్ట్ పెర్ఫామెన్స్ స్టేట్ అవార్డును రాష్ట్రానికి ప్రధానం చేశారు. రాష్ట్రంలో 2014లో 5222 మలేరియా కేసులు నమోదు కాగా.. వాటి సంఖ్య 2022 నాటికి 611కి తగ్గాయి. ఈ ఏడాది 2023లో ఇప్పటి వరకు 84 కేసులు నమోదయ్యాయి. 2022లో రాష్ట్రంలోని 10 జిల్లాల్లో మలేరియా కేసులు నమోదు కాలేదు. మరో 15 జిల్లాల్లో 10లోపు కేసులు నమోదయ్యాయి. రాష్ట్రంలోని కొత్తగూడెం, ములుగు, ఆసిఫాబాద్, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్ జిల్లాల్లోనే మలేరియా కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. మలేరియా వ్యాధిని నివారించడానికి మలేరియా ప్రభావిత జిల్లాల్లో సీజన్ మొదలు కావటానికంటే ముందే దోమల నివారణ కోసం ఉపయోగించే ఇండోర్ రెసిడుయల్ స్ప్రే(ఐఆర్ఎస్)ను పిచికారి చేస్తున్నారు.

# ఆర్టీసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

## యాజమాన్యం, ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** ఆర్టీసీలోని గుర్తింపు సంఘానికి ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. గత మూడేళ్లుగా ఆర్టీసీలో ఎన్నికలు నిర్వహించడం లేదని, వాటిని జరిపేలా చర్యలు తీసుకోవాలని సంస్థకు చెందిన కార్మిక సంఘం హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటీషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. అయితే గతంలో ఆర్టీసీలో గుర్తింపు సంఘానికి ఎన్నికలు నిర్వహించకపోవడంప వివరణ ఇవ్వాలంటూ సంస్థ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. పిటీషనర్ తరపు న్యాయవాది జయప్రకాశ్‌రావు వాదనలు వినిపిస్తూ ఎన్నికల నిర్వణ నిమిత్తం రిటర్నింగ్ అధికారిని నియమించినా ఉద్దేశ్యపూర్వకంగా ఆర్టీసీ యాజమాన్యం వాయిదా వేస్తూ వస్తోందని కోర్టుకు తెలిపారు. రెండేళ్లకు ఒకసారి ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా, గత పాలకవర్గం గడువు ముగిసినా కార్మికశాఖ 2018 నుండి ఎన్నికలు నిర్వహించడం లేదని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. ఆర్టీసీలో 48 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని వారికి గుర్తింపు సంఘం అనివార్యమని వివరించారు. ఈ వాదనలు విన్న ధర్మాసనం ప్రతిపాదకులకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-54

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 24:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 54 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,366పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5981 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,63,474మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,38,892 మంది కోలుకోగా (99.47శాతం) సోమవారం 41 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 363కు చేరింది. సోమవారం జిహెచ్ఎంసి పరిధిలో 23 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుందా? బిజెపి రాజ్యాంగమా?

## మాజీ మంత్రి షబ్బీర్ అలీ

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుందా? బిజెపి రాజ్యాంగం నడుస్తుందా? అంటూ మాజీ మంత్రి షబ్బీర్ అలీ ప్రశ్నించారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. హోంమంత్రిగా అమిత్ షా అన్‌ఫిట్ అన్నారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామనడం బిజెపి అహంకారానికి నిదర్శనం అన్నారు. మతపరమైన రిజర్వేషన్లు చెల్లవని సుప్రింకోర్టు చెప్పిందని, కానీ పేదలకు రిజర్వేషన్లు ఇవ్వాలని కూడా సూచించిందన్నారు. మా ప్రభుత్వం వెనుకబడిన ముస్లింలకు మాత్రమే రిజర్వేషన్లు ఇచ్చామన్నారు. పేద ముస్లింలకు ఇచ్చే రిజర్వేషన్లు తొలగిస్తామంటే ఎలా అంటూ ప్రశ్నించారు. మతపరంగా ముస్లింలను శత్రువులుగా చూస్తే ఎలా అన్నారు. హోంమంత్రి రాజ్యాంగం విరుద్ధంగా ఎలా మాట్లాడుతారన్నారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించడం అమిత్ సా తరం కాదన్నారు. అమిత్ సా వ్యాఖ్యాలపై సుప్రింకోర్టులతో పిటిషన్ వేస్తామన్నారు. ఒక వర్గానికి అమిత్ షా హోంమంత్రి కాదు, ఈ దేశానికి అన్ని విషయం మరిచిపోయారన్నారు. ప్రభుత్వం స్కూళ్లలో చదువుకున్న అని చెప్పుకున్న ఈటలకు ఎన్ని కోట్లు ఎలా వచ్చాయన్నారు. మునుగోడు ఉప ఎన్నికల జరిగిన ఆరు నెలల తరువాత ఈటల ఇప్పుడు ఆరోపణలు చేయడం ఏమిటన్నారు. కాంగ్రెస్‌లోకి వస్తా అని మా తలుపును తట్టలేదా అన్నారు.



# రాష్ట్రంలో తగ్గిన నేరాలు : డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సైబర్ నేరాలు మినహా అన్ని రకాల నేరాలు గణనీయంగా తగ్గాయని డిజిపి అంజనీ కుమార్ తెలిపారు. సైబర్ నేరా లు ప్రపంచ వ్యాప్తంగా వున్నాయని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఫంక్షనల్ వర్టికల్స్ లపై జిల్లాల ఎస్పిలు, కమిషనర్లతో డిజిపి అంజనీ కుమార్ సోమవారం విడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. మహిళా భద్రతా విభాగం అదనపు డిజిపి శిఖా గోయల్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్, రేంజిల ఐజిలు చంద్రశేఖర్ రెడ్డి, షా నవాజ్ ఖాసీం తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో డిజిపి మాట్లాడుతూ సైబర్ నేరాల బాధితుల ఫిర్యా దులను వెంటనే స్వీకరించాలని కోరారు.

రాష్ట్రంలో నేరాల సంఖ్య తగ్గిందని, సైబర్ నేరాలపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రజల అవసరాల దృష్ట్యా పోలీసులు మరింత కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆయన కోరారు. సంచలనం రేపిన కేసుల్లో విశేష ప్రతిభ చూపిన పోలీసు అధికారులను ఆయన అభినందించారు.

# మత రాజకీయాలు చేస్తూ పేదల పొట్ట కొడుతోన్న బిజెపి

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, ఏప్రిల్ 24, ప్రభాతవార్త:** మత పరమైన రాజకీయాలు చేస్తూ బిజెపి పేదల పొట్ట కొట్టడం అన్యాయం అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముస్లింలకు రిజర్వేషన్లు రద్దు చేస్తామని హోంమంత్రి ప్రకటన అవగాహన లోపానికి పరాకాష్ట అన్నారు. ముస్లింలకు మత పరమైన రిజర్వేషన్లు రాజ్యాంగం విరుద్ధం అని అమిత్ షా అనడం రిజర్వేషన్లు అమలు విషయం లో ఆయనకు అవగాహన లేదన్నారు. ముస్లిం మతంలోని అణగారిన వర్గాలకు మాత్రమే ఈ రిజర్వేషన్లను అమలు చేస్తామన్నారు. ఇవి మతపరమైన రిజర్వేషన్లు కావు, ముస్లింలలో అణగారిన వర్గాలకు మాత్రమే ఈ రిజర్వేషన్లు అన్నారు. హిందూమంతంలో ఉన్న బిసిలకు రిజర్వేషన్లు ఇస్తున్నాం అంటే రిజర్వేషన్లు హిందూ మత రిజర్వేషన్లు కావు కదా అన్నారు. అలాగే ముస్లిం మతంలోని అణగారిన వర్గాలకు మాత్రమే ఈ రిజర్వేషన్లు అన్నారు. బిజెపి ఇన్నర్ ఎజెండాను అమిత్‌షా బహిర్గం చేశారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. కేంద్రహోంమంత్రి ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామనడాన్ని ఖండిస్తున్నామన్నారు.

**మడ్డువలస రిజర్వాయర్ ఫేజ్2 కాలువ నిర్మాణానికి శంకుస్థాపన**

**శ్రీకాకుళం, ఏప్రిల్ 24 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలో మడ్డువలస రిజర్వాయర్ ఫేజ్ 2 కాలువ నిర్మాణం పనుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 26 కోట్ల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, ఇన్ చార్జ్ మంత్రి బొత్స సత్యన్నారాయణ, రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాంలు శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని విద్యా శాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. ప్రతినీటి బొట్టు రైతుకు చెందాలని అందుకే రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులను వైసీపీ ప్రభుత్వం కేటాయించింది. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నిర్మిస్తున్న సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు అభివృద్ధి కాదా అని స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రశ్నించారు.

# 30 వరకు కేదార్‌నాథ్ యాత్ర నిలిపివేత

## చార్‌ధామ్‌కు 16 లక్షల రిజిస్ట్రేషన్లు



**రిషికేశ్, ఏప్రిల్ 24:** కేదార్‌నాథ్ యాత్రను ఈ నెల 30 వరకు నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గడ్వాల్ హిమాలయ సానువుల్లో భారీ వర్షాలు, హిమపాతం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులను పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ నెల 30 వరకు భక్తుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిపివేస్తున్నప్పటికీ..కేదార్‌నాథ్ ఆల యాన్ని మాత్రం మంగళవారం తెరుస్తున్నారు. చార్‌ధామ్‌ల్లోని మిగతా మూడు ధామ్‌లకు మాత్రం భక్తుల రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. అక్షయ తృతీయ సందర్భంగా శనివారం గంగోత్రి, యమునోత్రి ధాముల్ని తెరిచారు. బద్రీనాథ్ ధామ్‌ను ఏప్రిల్ 27న తెరవనున్నారు. దేశం నుంచేగాక విదేశాల నుంచి కూడా చార్‌ధామ్ యాత్ర కోసం భక్తులు రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 16 లక్షలమంది భక్తులు చార్‌ధామ్ యాత్ర కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని వారు వెల్లడించారు.

**హెలికాప్టర్ రెక్కలు తగిలి అధికారి మృతి**

ఓ ప్రభుత్వ అధికారికున్న సెల్ఫీ పిచ్చి ఆయన ప్రాణాలు తీసింది. కేదార్‌నాథ్ ధామ్ హెలిప్యాడ్ వద్ద ఈ దుర్ఘటన జరిగింది. ఉత్తరాఖండ్ పౌరవిమాన ప్రాధికార సంస్థలో ఫైనాన్స్ కంట్రోలర్‌గా పని చేస్తున్న జితేంద్రకుమార్‌సైనీ హెలికాప్టర్‌తో సెల్ఫీ తీసుకునేందుకు దానికి దగ్గరగా వెళ్లారు. హెలికాప్టర్ తోక భాగంలోని రెక్కలు బలంగా తగలడంతో ఆయన మరణించారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com

| NIT/Enquiry No.- Description/Subject - Last date and time for Submission of bid(s) |
|---|
| **E152200455-** Procurement of Hot Galvanized 5.8 Grade Bolts & Nuts under RC for 2 Years to use at various areas of SCCL-03.05.2023- 17:00 Hrs. |
| **E162300021-** Procurement of Carry Idlers, Return Rollers and Idler Brackets for 1200mm, 1600mm and 1800mm width belt conveyors working in UG Mines of various Areas and JVR EPC CHP, on Specific make on Rate Contract basis for a period of 01 year- 04.05.2023- 17:00 Hrs. |
| **E082300013-** Procurement of Indigenous spares for Eimco Elecon SDLs and LHDs under rate contract- for a period of 2 years- 06.05.2023- 17:00 Hrs. |
| **E022200545-** Procurement of LED Light Fittings for Dumpers & Water Sprinklers working in Opencast projects on specific make against Open tender through tender cum Reverse auction- 08.05.2023- 17:00 Hrs. |
| **E082300011-** Procurement of Seal Kits for HEMM on Rate contract for 2 years- 08.05.2023- 17:00 Hrs. |
| **E072200544-** Retreading and through cut repairs of tyres on rate contract for a period of 2 years 09.05.2023- 17:00 Hrs. |
| **E172300024-** Procurement of different types of Wireless Sets and Repeater Stations-10.05.2023-17:00 Hrs. |
| **E042300025-** Procurement of Various sizes PE Pipes on RC basis for one year period-15.05.2023- 17:00Hrs. **General Manager (Material Procurement)** |

| NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time. |
|---|
| CRP/CVL/MMR/TN-06/2023-24, Dt: 19.04.2023- Manufacturing and supply of clay pills to various mines of Mandamarri for the year 2023-24 (One year), Mandamarri area, Mancherial Dist., Telangana State. (Invited under earmarked works- Contractors belonging to SC community only are eligible) Rs. 57,38,054/- Dt: 04.05.2023- 4.30 P.M. **General Manager (Civil)** |
| PR/2023-24/ADVT/MP/CVL/06 |
| **DIPR.No. 730-PP/CL/Advt/1/2023-24. Dt: 24.04.2023** |

వార్త

మానవులంతా సమానులే, పుట్టుకతోకాక ప్రవర్తన వల్లే తేడా ఏర్పడుతుంది.

-వాల్తేర్

# వదలని వడగండ్ల వానలు!

మానవుడు ఎంతో సాంకేతిక పరిజ్ఞానం సంపాదించినా, మరెన్నో రంగాల్లో మరెంతో అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నాడు. లేకుంటే ఏమిటి తీవ్రమైన ఎండలతో అల్లాడుతూ గుక్కెడు నీటి కోసంఎదురు చూస్తున్న ప్రజలపై ప్రకృతి గత రెండు,మూడు రోజులుగా చేస్తున్న బీభత్సంతో అనేకప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. ఉరుములు, పిడుగులతో వరుణదేవుడు సృష్టించిన కలవరం అపార కష్టనష్టాల పాలు చేస్తున్నది. ముఖ్యంగా ఈ వడగండ్ల వానలు అన్నదాతలను కోలుకోకుండా చేస్తున్నాయి.అకాలంలో కురుస్తున్న ఈవర్షాలు,ఈదురగాలుల హోరుకు, పిడుగుల శబ్దాలకు అందరూ గడగడలాడిపోతున్నారు.తెలంగాణపై ప్రకృతి కన్నెర్రచేసిందనేచెప్పొచ్చు. గంట,రెండుగంటలపాటు పడుతున్న ఈ వడగండ్ల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో నిన్న ఆదివారం ఒక్కరోజే పిడుగులు పడి ఏడుగురు మరణించినట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. ఇందులో ఇద్దరు పిడుగుల శబ్దానికి ప్రాణాలు వదిలారు. మరో ముగ్గురు తీవ్రగాయపడ్డారు. వ్యవసాయ రంగానికి జరిగిన, జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయలేకపోతున్నారు. ఎందుకో ఏమోకానీ రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పిచ్చిబట్టి, పంతంబూని ప్రకృతి దెబ్బ మీద దెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. ఏప్రిల్ రెండో వారం నుంచే వర్షాలు ఏమిటి?ఇప్పుడేకాదు ఈ యేడాదిజనవరి, ఫిబ్రవరి నుండే వర్షాలు ఆరంభమయ్యాయి. ముఖ్యంగా పండ్లతోటలకు అపార నష్టం కలిగించాయి. పూత దశలో ఉన్నప్పుడు పడిన ఈ వర్షాలతో జరిగిన నష్టం అంతా ఇంతా కాదు. ఇప్పుడు, అప్పుడు అనికాదు. ఎప్పుడు పడితే అప్పుడు అకాల వర్షాలు, వడగండ్లు రైతులపై ప్రభావం చూపుతున్నాయి.కలియుగం అంటే ఇదేకాబోలు.మనుషులతోపాటు కాలం కూడా మారిపోతున్నదేమోననిపిస్తున్నది. రుతువులు, వాటిని బట్టి కాలాలు, అందుకు అనుగుణంగా సాగు చేయాల్సిన పంటలను దృష్టిలో ఉంచుకొని విధివిధానాలను రూపొందించుకుంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందిస్తున్న ప్రణాళికలు, పథకాలు వీటికి తగినట్లుగా రూపకల్పన చేసేవే. రైతులు తమ అనుభవాలను బట్టి ఏపంట ఎప్పుడు వేయాలో ముందే ప్రణాళికలు వేసుకుంటారు. ఈ ప్రణాళికలన్నీ ఆయా రుతుపవనాలను బట్టే రూపొందించుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే రైతుజీవన విధానం రుతుపవనాలపైనే ఆధారపడి ఉంటుంది.ఇక సుడిగుండాలు, వాయుగుండాలు ఏర్పడడం కొత్తకాదు. వాటి వల్ల భారీ వర్షాలు కురవడం, అవి జనజీవనాన్ని అతలా కుతలం చేయడం కూడా రైతులకు అనుభవమే. ఇదంతా ఖరీఫ్ సీజన్‌లో జరుగుతుండడం సర్వసాధారణం.అలాగే రబీకి సంబంధించి వేసవి చివరిలో మే నెలలో రోహిణి కార్తె ముందో వెనుకో వడగండ్ల వానలు,గాలిదుమారాలు వచ్చిపంటలకు నష్టం జరగడం విన్నాం, కన్నాం. అందుకే రైతులు తమ పంటలను మే మొదటి రెండు వారాల్లోనే ఇంటికి చేర్చుకునే విధంగా ప్రణాళిక రూపొందించుకుంటారు. అటు వ్యవసాయశాఖకానీ,ఇటు నీటిపారుదలశాఖ కానీ అందుకు అనుగుణంగా కార్యాచరణ రూపొందిస్తాయి. కానీఇప్పుడు ఫిబ్రవరి నుండే అకాల వర్షాలు దాడిచేస్తున్నాయి. గత నెలలో కురిసిన అకాలవర్షాలతో తెలంగాణలోని 26జిల్లాల్లో లక్షయాభైవేల ఎకరాలకుపైగా నష్టం జరిగిందని అధికార వర్గాలే నిర్ధారించాయి.ఆయా రైతులను ఆదుకునేందుకు ఎకరాకు పదివేలరూపాయల చొప్పున ఆర్థికసహాయం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం ముందుకు వచ్చింది. కానీ ఆ నష్టపరిహారం రైతులకు అందకముందే శని, ఆదివారాల్లో మళ్లీ వరుణదేవుడు విరుచుకుపడ్డాడు. వడగండ్ల వానలు బీభత్సం సృష్టించాయి. ఈసారి మామిడితోటల పరిస్థితి దారుణంగా తయారైంది.ఇక మొక్కజొన్న,మిర్చి, పత్తి లాంటివాణిజ్య పంటల రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. సమృద్ధిగా నీరు ఉండడం, కరెంటు కొరత లేకపోవడంతో భారీగా పెట్టుబడులు పెట్టి సాగుచేశారు. ఇప్పుడు చేతికి అందుతుందనుకుంటున్న దశలో పంటలు నీటిపాలు కావడంతో వారికి దిక్కుతోచడంలేదు.కోతదశకు చేరుకున్నవరిపంటవడగండ్ల ధాటికి పొలాల్లోనే రాలిపోయింది. మామిడి కాయలు రాలిచెట్లు ఖాళీఅయ్యాయి. మిరప పంటరైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇంకొన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యంకుప్పలు తడిసి ముద్దయిపోయాయి.ఒకటి,రెండు రోజుల్లో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించాలనే ప్రయత్నంలో ఉన్న రైతులకు అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బతీశాయి. ఈ వర్షాలు ఇప్పట్లో వదిలిపెట్టే పరిస్థితులు లేవనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి విదర్భ,తెలంగాణ, కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 0.9కిలోమీటర్లఎత్తులో ఆవరించిన ఉన్న ఉపరితల ద్రోణిప్రభావంతో రాష్ట్రంలో మూడురోజులు వర్షాలు కురుస్తాయని తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.గంటకు ముప్పై నుంచి నలభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా రాష్ట్రంలో దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి రైతులకు భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి మంత్రులకు ఆదివారం ఆదేశించారు.ఆయన ఆదివారం అత్యవసరంగా ఉన్నతస్థాయి సమావేశం చేపట్టి పరిస్థితిని సమీక్షించారు. ప్రకృతిలో వస్తున్న మార్పుల కనుగుణంగా వ్యవసాయ క్యాలెండర్‌ను కూడా మార్చాల్సిన అవసరం ఉందేమోనని రైతులు అభిప్రాయపడుతున్నారు. మారిన, మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయ సాగులో చేర్పులు, మార్పులు చేయాల్సిన అవసరంపై శాస్త్రజ్ఞులు ఆలోచించాలి.

> నీవు దృఢంగా నిలబడే విషయాలపై నీ ప్రవర్తన, జారిపోయే అంశాలపై నీ ఖ్యాతి నిలబడతాయి.



రాబర్ట్ క్విలన్

> ఎదురుగా నీకు భయపడినవాడు చాటుగా నిన్ను అసహ్యించుకుంటాడు.



థామస్ ఫుల్లర్

## ప్రజావాక్కు



### ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఏడారి, స్మశానం అని కీర్తించిన పాలకులు ఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాతగారు ఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు? ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా?ఇడుపుల పాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగేమూడు రాజధానులు అంటున్నవారు,విశాఖలో ఆక్రమించుకుంటూ,అమరావతిలో పంచుతారా? మరికర్నూలు పేదలు అమరావతి వచ్చిఉంటారా? ఇదెక్కడిచోద్యం? నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లు ఉంది పాలకుల ధోరణి!

-ఉప్పలపాటి రాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### ఆదాయం పన్ను శాఖ దృష్టి సారించాలి!

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యలో రూ.40కోట్లు సుపారి ఇచ్చినట్లు సిబిఐ దర్యాప్తులో వెల్లడైనట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. నిందితులు ఖరీదైన లాయర్లను నియమించుకుని దర్యాప్తు ముందుకు సాగకుండా అనేక అడ్డంకులు సృష్టించడం పిటిషన్ల మీద పిటిషన్లువేయడం, తమకు అనుకూలమైన మీడియాలో కొత్త కొత్త కథనాలను వినిపించడం చూస్తున్నాం. మరి నిందితులకు అంతడబ్బు ఎలాసమకూరింది. వారి ఆస్తులెంత? వారు కడుతున్న ఆదాయం పన్ను ఎంత? ఆదాయం పన్ను శాఖ ఇటువంటి కేసుల విషయంలో క్రియాశీలకంగా ఉండాలి. మరోవైపు నిందితులుతమకున్న రాజకీయ పలుకుబడితో లాబీయింగ్‌కు తెరతీసినట్లు కథనాలు వస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అవినీతిని అరికడతామని చెబుతున్న కేంద్ర పాలకులు చోద్యం చూడటం విడ్డూరంగా ఉంది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మీ కాపురాల గొడవ ప్రజలకెందుకు?

ముఖ్యమంత్రి సెప్టెంబర్‌మాసం నుంచి తన కాపురం విశాఖలో అని ప్రకటించారు. వారి కాపురం ఎక్కడ అన్నది ప్రజల సమస్య కాదు. ఆ మేరకు తన పాదయాత్రలో కానీ ఎన్నికల వాగ్దాన పత్రంలో కాని చెప్పలేదు. మీరు పాదయాత్రలో ఏమి చెప్పారు? ఎన్నికల వాగ్దానపత్రంలో చేసిన వాగ్దానాల అమలే ప్రజలు కోరుతున్నారు. ఇదే సందర్భంలో ఉత్తరాంధ్రకే చెందిన బొత్స రాజధానికి కాపురానికి సంబంధం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. వారు ఎవరిని ప్రశ్నిస్తున్నారో ఎవరికీ అర్థంకాదు. మరో మంత్రి దాడిశెట్టి రాజా అందుకు భిన్నంగా ముఖ్యమంత్రి విశాఖలో కాపురంపెడితే ఉత్తరాంధ్రలో టిడిపి గల్లంతు అంటూ ఓ వెకిలి వ్యాఖ్య చేశారు.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఖజానాకు ఇబ్బంది లేదా?

ఈనెల 17వతేదీన అనంతపురంజిల్లా నార్పలలో ముఖ్యమంత్రి జగనన్న వసతి దీవెన కార్యక్రమ కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి సభా వేదికఏర్పాటు చేశారు. అయితే ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వివరణ మేరకు ఖజానాలో నిధులు లేకపోవడంతో కార్యక్రమాన్ని చివరినిమిషంలో 26వతేదీకి వాయిదా వేయడం జరిగింది. సభావేదిక, కార్యక్రమం కొరకు అద్దెకు తీసుకువచ్చిన సామాగ్రి అంతా అలాగే ఉంచారు. సామాగ్రి సరఫరాదారులకు కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించాల్సి వస్తుందని పత్రికల్లో వార్తలువస్తున్నాయి. మరి26వ తేదీకి నిధులు సమకూరుతాయా?లేక మరల వాయిదావేస్తారో ముఖ్యకార్యదర్శి పరిశీలించాలి? అసలు నిధులు అందుబాటు చూడకుండా కార్యక్రమాలు ఎలా నిర్ణయిస్తారో చాలా ఆశ్చర్యంగా ఉంది? బటన్ నొక్కుడికి నిధుల లభ్యతకు లింక్ ఉందా? బటన్ నొక్కినా నిధులు సమకూరిన తర్వాత లబ్ధిదారుల ఖాతాలకు జమ అవుతున్నాయి కదా? అధికారులు ఇస్తున్న సమాచారం, వివరణలు గందరగోళంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఫ్లై ఓవర్ నిర్మాణం చేయాలి

దక్షిణ మధ్య రైల్వే కాజీపేట బల్లార్షా సెక్షన్‌లోని కొలనూర్‌లోని రైల్వే గేటు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి లేనందువలన రోడ్డు ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రైల్వే గేట్‌పైప్రతిరోజు అనేకరైళ్లు నిర్విరామంగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఫలితంగా గేట్ వద్ద ప్రజలు 30నిమిషాల కంటే ఎక్కువ సేపు వేచి ఉండవలసి వస్తున్నది. రోగులను అంబులెన్స్‌ల ద్వారా కరీంనగర్‌లోని ఆస్పత్రులకు, కార్పొరేట్ వైద్య సదుపాయలు అందుబాటులో ఉన్నఇతర ప్రాంతాలకు తరలించేందుకు చుట్టుపక్కల గ్రామాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు కూడా ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### జోరుగా క్రికెట్ బెట్టింగ్

క్రికెట్‌ఆటకు మనదేశంలో ఉన్న మోజు, ఆదరణ అంతా ఇంతా కాదు.ప్రస్తుతం సీజన్ జరుగుతుంది.ఆటలో గెలుపు ఓటములు సర్వసాధారణం. అలాంటి ఆటను కొందరు జూదంలా మార్చేశారు. గతంలో రెండు జట్లలోని ఏ జట్టు గెలుస్తుందో, ఏ ఆటగాడుఎక్కువ పరుగులు సాధిస్తాడోపందెం కాస్తున్నారు. ఒకప్పుడు నగరాలు, పట్టణాలకే పరిమితమైన బెట్టింగ్ నేడు గ్రామీణ ప్రాంతాలకూ పాకింది.ప్రతిరోజు సాయంత్రం క్రికెట్ క్రీడాభిమానులు కళ్లన్నీ ఐపిఎల్ మీదే.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

# దేశంలో మరింతగా 'ఆపిల్' పెట్టుబడులు

టెక్నాలజీపై ప్రధాని మోడీకున్న దార్శనికత, సానుకూల దృక్పథం భారత భవిష్యత్‌కు ఎంతో మేలు చేస్తుందని కూడా తన ట్వీట్‌లో ఆయన తెలిపారు. డిజిటల్ మార్గంలో భారత్ ఎలా రూపాంతరం చెందిందో క్లుప్తంగా కుక్‌కు ప్రధాని మోడీ వివరించినట్లు తెలిసింది. ఈ పర్యటనలో కుక్ వాణిజ్య రాజధాని ముంబయిలో, రాజకీయ రాజధాని ఢిల్లీలో అట్టహాసంగా రెండు అధీకృత ఆపిల్ స్టోర్లను ఆరంభించారు. అవి ఇంతకాలం విదేశాల్లోనే కనిపించేవి. ఇప్పుడు వాటిని దేశంలోనే సందర్శించి కొనుగోలు చేయవచ్చు. ఆపిల్ స్టోర్ అంటే చాలా మందికి అభిమానం, అనిర్వచనీయ తృప్తిని కలిగించే స్థలమని చాలా కాలంగా చెప్పుకుంటుంటే మురిసిపోయే వారిప్పుడు ఏకంగా ఆ ప్రత్యక్ష అనుభూతిని పొందడానికి అవకాశమేర్పడింది. వాస్తవానికి ఈ స్టోర్లు చాలా రోజుల క్రితమే తెరచుకోవలసింది కానీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి.



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

అరచేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే ప్రపంచాన్ని చదివేయొచ్చు. సమస్తం కరతలామలకం అవుతుంది. ఇక ఆపిల్ ఐఫోన్ ఉంటే వేరే చెప్పాలా? అదో ఇప్పుడు ఆ ఆపిల్ ఫోన్ భారతీయులకు మరింత దగ్గరవుతోంది. తాజాగా ఆపిల్ సిఇఒ టిమ్‌కుక్ ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ప్రభుత్వ సహకారముంటే మరిన్ని పెట్టుబడులు భారత్‌లో పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఇప్పటికే పెద్దఎత్తున ఆపిల్ ఫోన్ తయారీకి గాను పెట్టుబడులు పెట్టి తమ యూనిట్లను విస్తరిస్తున్నారు. భారత పెట్టుబడిదారుల (టాటా)తో కలిసి సంయుక్తంగా భారత సెల్‌ఫోన్ పరిశ్రమ చిత్రపటాన్ని మార్చుతున్నారు. త్వరలో భారత్‌లోని తమ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల సంఖ్య రెండు లక్షలకు చేరుకుంటుందన్నారు. అలాగే ఎగుమతులు సైతం భారీగా పెరగనున్నాయన్నారు. తదనుగుణంగా తయారీ సామర్థ్యాన్ని పెంచనున్నట్లు తెలిపారు.ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్, సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్‌లను కూడా ఆయన కలిసి మరిన్ని విషయాలను చర్చించారు. వాటి సారాంశాన్ని ట్వీట్ ద్వారా పంచుకున్నారు. భారత్‌లో విస్తరించడానికి మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు తాము కట్టుబడి ఉన్నట్టు అందులో పేర్కొన్నారు. టెక్నాలజీపై ప్రధాని మోడీకున్న దార్శనికత, సానుకూల దృక్పథం భారత భవిష్యత్‌కు ఎంతో మేలు చేస్తుందని కూడా తన ట్వీట్‌లో ఆయన తెలిపారు. డిజిటల్ మార్గంలో భారత్ ఎలా రూపాంతరం చెందిందో క్లుప్తంగా కుక్‌కు ప్రధాని మోడీ వివరించినట్టు తెలిసింది. ఈ పర్యటనలో కుక్ వాణిజ్య రాజధాని ముంబయిలో, రాజకీయ రాజధాని ఢిల్లీలో అట్టహాసంగా రెండు అధీకృత ఆపిల్ స్టోర్లను ఆరంభించారు. అవి ఇంతకాలం విదేశాల్లోనే కనిపించేవి. ఇప్పుడు వాటిని దేశంలోనే సందర్శించి కొనుగోలు చేయవచ్చు. ఆపిల్ స్టోర్ అంటే చాలా మందికి అభిమానం, అనిర్వచనీయ తృప్తిని కలిగించే స్థలమని చాలా కాలంగా చెప్పుకుంటుంటే మురిసిపోయే వారిప్పుడు ఏకంగా ఆ ప్రత్యక్ష అనుభూతిని పొందడానికి అవకాశమేర్పడింది. వాస్తవానికి ఈ స్టోర్లు చాలా రోజుల క్రితమే తెరచుకోవలసింది కానీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చాయి. చివరికి కుక్ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా ఇటీవల ప్రారంభోత్సవాలు జరుపుకున్నాయి. ఐఫోన్ ప్రియులకిది మధురానుభూతిని కలిగించింది. ఎక్కడ లేని ఉత్తేజాన్ని కలిగించింది. ఈ ఫోన్లలో కంప్యూటర్, ఐపాడ్, డిజిటల్ కెమెరా, సెల్‌ఫోన్ ఉండటం వల్ల ప్రత్యేకతను సంతరించుకొని వినియోగదారుల ఆదరణ అందుకుంటోంది. టచ్ స్క్రీన్ -ఇంటర్‌ఫేస్ కలిగి ఉండటం అదనపు ఆకర్షణ. అద్భుత సౌలభ్యం. వ్యాపార, వాణిజ్యవేత్తలేగాక సాధారణ వినియోగదారులకు సైతం అనుకూలంగా, ఫ్రెండ్లీగా ఉండటంతో ప్రపంచమంతా ఈ



బ్రాండ్‌పై బహువిధాలుగా మనసు పారేసుకుంటున్నారు. 2007 సంవత్సరంలో తొలి ఐఫోన్ ఆవిష్కరణ ఓ విప్లవం. ఈ దశాబ్దంన్నర కాలంలో అనేక విధాలుగా ఆధునికీకరణ, రూపాంతీకరణలో ఇది చరిత్ర సృష్టించిందంటే అతిశయోక్తి అవదు. వర్తమానంలో ఐఫోన్ అల్ట్రా అందరినీ ఆకర్షిస్తోంది. ఈ సందర్భంలో ఆపిల్ సంస్థ సహవ్యవస్థాపకుడు స్టీవ్‌జాబ్స్ గూర్చి కొంత చెప్పుకోవాలి. ఆయన 1955లో అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో జన్మించారు. 1970-80 నాటికి పయనీర్ ఆఫ్ పర్సనల్ కంప్యూటర్ అన్న గౌరవాన్ని దక్కించుకోవడమేగాక ప్రపంచ వ్యాప్త కంప్యూటర్ విప్లవానికి నాంది పలికారు. గొప్ప ఐటి ఆవిష్కర్తగా అందరి చేత మన్ననలందుకున్నారు. ఉత్తర భారతంలోని మార్మికవాది, నీమ్ కరోలీ బాబాపై ఆయనకు గురి ఏర్పడింది. అక్కడ మానసిక ప్రశాంతత పొంది గొప్ప సాంత్వనతో పునరుజ్జీవనం చెంది తిరిగి అమెరికా వెళ్లాడు. ఆ తరువాతనే ఆపిల్ ఆవిష్కరణ జరిగింది. ఆ విధంగా ఆపిల్ సంస్థ బీజంలో ఎదుగుదలలో భారత్ అందించిన స్ఫూర్తి, సత్తువ దాగి ఉందని ఇప్పటికీ చాలా మంది చెప్పుకుంటారు. ఇది నిర్వంద్వంగా భారత్ గర్వించదగ్గ అంశం. ఐటి రంగంలో ఆయన సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ డిజైన్, అభివృద్ధి చేయడంలో భారతీయత తొంగి చూసింది. అంతర్గతంగా, ఆక్సిజన్‌లా పనిచేసింది. ఇది దాచేస్తే దాగని సత్యం. ఆ రకంగా అసంఖ్యాక భారతీయ టెకీలకు ఆయనంటే ఇష్టం. నేడు సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా ఐటి రంగం వేయి రేఖలుగా వికసించి దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. విచిత్రమేమిటంటే స్టీవ్‌జాబ్స్ డిజిటల్ విప్లవంతో ప్రపంచాన్ని కుదిపేస్తున్న సమయం, సందర్భాల్లో ఇక్కడ భారతదేశంలో వేయి ఆలోచనలు సంఘర్షించనీ అన్న చైనా నాయకుడు మావో మాటలకు ముగ్ధులైన నక్సలైట్లు మావోయిస్టులు సాయుధ విప్లవం పేర విధ్వంసాలకు తెరలేపడం ఇది ఎంత విడ్డూరం. ఈ రెండు విప్లవాల తీరుతెన్నులను తులనాత్మకంగా అధ్యయనం చేస్తే మానవాళిని ఏ విప్లవం గొప్పతీరాలకు, సముజ్వల భవిష్యత్ నిర్మాణంవైపు మళ్లిస్తుందో అర్థమవుతుంది. తాజాగా భారత్‌లో ఆపిల్ స్టోర్ ప్రారంభోత్సవ సమయంలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ ఎమ్మెల్యే విక్రమ్ మాండివి వాహన శ్రేణిపై కాల్పులు జరిపారు. ఆయన తృటిలో తప్పించుకున్నారు.ఈ రకమైన హింస-విధ్వంసం దశాబ్దాలుగా కొనసాగిస్తున్నా వారు లక్ష్యం చేరుకునే అవకాశం కనిపిస్తోందా? లేదు. లేదుగాక లేదు. స్టీవ్‌జాబ్స్ లక్ష్యం నెరవేరింది. ఆయన అభిమానులు ఆ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లుతున్నారు. ఆయన స్వప్నం నెరవేరింది. అనేక ఆవిష్కరణలు చోటు చేసుకున్నాయి. చోటు చేసుకుంటున్నాయి. మావోలది రాజకీయరంగమైనా తదనుగుణమైన లక్ష్యం గమనం, గమ్యం చేరుకోవాలి తప్ప విధ్వంసం, విచ్ఛిన్నం, నరమేధం ఎవరికి శోభనివ్వదుకదా? సమాజంలో ఏ రంగంలో ఉన్నవారైనా మొత్తం మానవాళి మరింత సాధికారతతో సౌకర్యవంతంగా జీవించేందుకు తోడ్పడాలి. గొప్పగా వెలుగొందేందుకు పాటుపడాలి. అప్పుడే సార్థకత. తాజాగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సాంకేతిక విభాగం సభ్యుడు, ప్రముఖ మావోయిస్టు నాయకుడు దేవేందర్ రెడ్డితో పాటు మరొకరిని వరంగల్‌లో పోలీసులు అరెస్టు చేశారు. దండకారణ్యంలో వందల మంది జవాన్ల హత్యలవెనుక ఆయన హస్తముందని భావిస్తున్నారు. అతనిపై రివార్డు ఉంది.అతని భార్య జ్యోతి 1994 సంవత్సరంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించింది. ఇదో ఇలాంటి సంఘటనలు, అరెస్టులు, లొంగుబాట్లు, వృద్ధాప్యంతో నిష్క్రియాపరత్వం చెందడం వల్ల ఆ పార్టీ, ఆ ఉద్యమ లక్ష్యం నెరవేరే అవకాశాలు లేశమాత్రమైనా కానరావడం లేదు. ఇటు ఐటి రంగం, సాంకేతిక విప్లవం, కృత్రిమ మేధ ఆధారంగా ఎవరు ఊహించని సరికొత్త మార్పు (విప్లవం)ను ప్రజల్లో తీసుకొస్తోంది. అందుకే 'ఆపిల్' అందరికి అందుబాటులోకి వస్తోందనడం కాదంటారా?. ●

# నూతన విద్యావిధానంలో మార్పులు అవసరం!

కె.విజయగౌరి

ఏ రాష్ట్రంలోనైనా జాతి నిర్మాణానికి విలువలు కలిగిన విద్యార్థులను తయారు చేయడమే విద్యావ్యవస్థ లక్ష్యం. కాని దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం అమలుకు తీసుకొచ్చిన జాతీయనూతన విద్యావిధానం జాతి లక్ష్యాలకు, రాజ్యాంగ సూత్రాలకు భిన్నంగా నిర్ణయాలు ఈ కాలంలో చేస్తున్నది. ఎలా అంటే ఇప్పటికే క్లస్టరైజేషన్, డిజిటలైజేషన్, విలీన ప్రక్రియలు, వృత్తి విద్యాకోర్సులలో అమలు వలన ఎటువంటి దుష్పరిణామాలను చవి చూస్తున్నామో అనుభవాలు రుజువు చేస్తున్నాయి. ఇది ఒకభాగం అయితే రెండవది సిలబస్లో, పాఠ్యాంశాలలో కూడా మితిమీరిన జోక్యం పెరుగుతుంది. తాజాగా 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి 12వ తరగతి పాఠ్యపుస్తకాలలో చరిత్రకు సంబంధించిన చాప్టర్లను తొలగించారు. జాతీయ నూతన విద్యావిధానం అమలు సరిగ్గా కొవిడ్ విపత్తు సమయాన్ని చూసి, వ్యవస్థలన్ని పని చేయలేని విపత్కాల పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వం అమలుకు పూనుకుంది. విద్యాసంస్థలు కోల్పోయిన పనిదినాలను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులపై భారం తగ్గించాలని 30శాతం సిలబస్‌ను తగ్గించాలని ఎన్‌సిఇఆర్‌టి కూడా సూచించింది. వేటిని తొలగించాలి? ఎవరి అభిప్రాయాలు తీసుకోవాలనే ప్రక్రియగాని, పారదర్శకతగాని లేదు. 2021లోని సిలబస్‌ను తగ్గించేటప్పుడు విద్యార్థులపై భారాన్ని తగ్గించే విధంగాలేదు. పాలకుల భావజాలవ్యాప్తికి అడ్డంకిగా ఉన్న పాఠ్యాంశాలను తొలగించారు. కొవిడ్ విపత్తును అవకాశంగా మలుచుకొని, వారి ఎజెండా అమలుకు పూనుకున్నది. ఎన్ఇపి ముసాయిదాలను విడుదల చేసినప్పుడు అమలు అయితే ఎటువంటి ప్రమాదాలు వస్తాయని ఊహించామో అవే అంశాలు నేడు విద్యారంగంలో అమలు జరిగిపోతున్నాయి. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, హక్కులు, పౌరసత్వం, ఉద్యమాలు, జాతీయవాదం, ప్రాంతీయ అవసరాలు, స్థానిక సంస్థలు,ప్రభుత్వాలు, ఆహారభద్రత,పర్యావరణం, పంచవర్షప్రణాళికలు, ఇతర దేశాలతో సంబంధాలు, అలీన విధానం, పర్యావరణం, సహజవనరులు, భిన్నత్వంలో ఏకత్వం లాంటి అంశాలకు సంబంధించిన పాఠ్యాంశాలను తొలగించారు. ఇవన్నీ మనదేశ చరిత్ర, వారసత్వ సంపదకు సంబంధించిన అంశాలు. సామ్రాజ్యవాదం నుండి విముక్తి పొందిన భారతదేశం స్వావలంబన కోసం చేసిన అనేక ప్రయత్నాలు. పంచవర్షప్రణాళికల




రూపకల్పన, ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటు వంటి లక్ష్యాలు ఈ పాఠ్యాంశాలలో ఉన్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు. రాజ్యాంగ లక్ష్యాల సాధన, దేశ చరిత్రను పూర్తిగా కనుమరుగు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ సమయంలో పాలకుల వైఫల్యాలకు సంబంధించిన ప్రపంచీకరణ విధానాలు, లింగవివక్ష, పెద్దనోట్ల రద్దు, జిఎస్టీ వంటివి అంశాలను తొలగించారు. మహాత్మాగాంధీకి సంబంధించిన పలు పాఠ్యాంశాలను ఎన్ఇపి అమలు నేపథ్యంలో ఎన్‌సిఇఆర్‌టి రూపొందించిన కొత్త పుస్తకాలలో తొలగించారు.హిందు, ముస్లిం ఐక్యత కోసం మహాత్మాగాంధీ చేసిన ప్రయత్నాలు వంటి పాఠ్యాంశాలు తొలగించారు. జాతీయోద్యమ కాలంలో లౌకిక విద్యకు, ప్రజాస్వామ్యంకోసం సార్వత్రిక విద్యకోసం డిమాండ్ పెరిగింది. కులమతాలకు అతీతంగా జాతిని ఐక్యంచేసే విద్యను కోరుకున్నారు. సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా సంఘసంస్కరణల ఉద్యమాలు ప్రారంభంఅయ్యాయి. ఈ ఉద్యమాలు సామాజిక మార్పులకు దారితీసాయి. ఈ క్రమంలో ప్రగతిశీల శక్తులు,సంఘాలు,వ్యక్తులు, సంస్కర్తలు, ఏకమై బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడిన మనదేశ చరిత్ర మన బాలలకు,పౌరులకు అవసరం లేదా?పాలకుల విధానాలకు అనుగుణంగా వారు ఎక్కువ కాలం అధికారంలో ఉండటానికి ప్రజలందరికీ ఒకే భావజాలం కల్పించే ప్రయత్నంలో భాగంగా ఎన్ఇపిలో వాటిని చొప్పించారు. విద్యచోదకశక్తి కనుక తొలుత విద్యారంగాన్ని ప్రభావితం చేసే అనేకచర్యలు చేపట్టారు. విభిన్న జాతులు, మతాలు, కులాలు,సంస్కృతులు గల ప్రజల ప్రయోజనాలను కాపాడే మన రాజ్యాంగానికి భిన్నంగా చర్యలుమొదలు పెట్టారు. ప్రధానంగా యూనివర్సిటీలలో మత సంస్థల జోక్యం పెరిగింది. ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్లను తొలగించారు. వారి స్థానంలో పెరిగింది.ఈ విధంగా చూస్తే ఏకపరీక్షా విధానం, ఏక సిలబస్ సిబిఎస్ఎఫ్ సిలబస్‌లో చరిత్ర వక్రీకరణలు, సెమిస్టర్ విధానం,నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్కులో మార్పులు వంటివి భారత విద్యారంగానికి ప్రమాదకరంగా, పెనుసవాళ్లుగా ప్రస్తుత పరిస్థితి ఉంది. మేధోపరమైన స్వేచ్ఛశాస్త్రీయ దృక్పథం, పెంపొందించడం ద్వారా ఈ సమాజంలో ఉన్న సామాజిక అసమానతలను తొలగించేటందుకు విద్యావ్యవస్థ దోహదపడాలి. తద్వారా రాజ్యాంగ విలువలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సాంస్కృతిక భాషా వైవిధ్యం సమానత్వాలను వ్యాపింపచేసే విధంగా మన విద్యావ్యవస్థ ఉండాలి.ఇటువంటి లక్ష్యాలు చేరుకోవడానికి దోహదపడే అంశాలు ఎన్ఇపిలో ఎక్కడా లేవు. కనుక ఎన్ఇపి వ్యతిరేక పోరాటంలో శక్తుల జోక్యం పెరగాలి. ●

# చికిత్స కంటే వ్యాధి నివారణ ముఖ్యం

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రాణాంతక వ్యాధి మలేరియా పట్ల ప్రజలలో అవగాహన పెంచడం, చికిత్స చేయడం, నివారించడం గురించి ప్రజలకు అవగాహన కలిగించడం ప్రపంచ మలేరియా దినోత్సవం ఉద్దేశ్యం. ఐదువేల సంవత్సరాల క్రితం నుండి మలేరియా మానవజాతిని పట్టి పీడిస్తున్నదని తేలింది. క్రీస్తు పూర్వం 2700 మొదలుకొని చైనాలో చాలాసార్లు మలేరియా లాంటి జ్వరాలు వచ్చినట్లు ఆధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు 'మల అరియ' అనే ఇటాలియన్ పదాల నుండి పుట్టింది. మల అరియా అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడినేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండటం వలన ఈ జ్వరాన్ని చిత్తడి జ్వరం అని కూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యంలో వైద్యుడైన చార్లెస్ లూయీ ఆల్ఫోన్సె లావెరెన్ అలీరియాలో పనిచేస్తున్నప్పుడు ఎర్రరక్తకణాలలో ఈ పరాన్న జీవులను కనుగొన్నాడు. ఈ పరాన్న జీవులే మలేరియా కారకాలని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు. దీని వలన తరువాత కనుగొన్న ఇంకొన్ని విశేషాల వలన ఆయనకు 1907లో నోబెల్ బహుమతి లభించింది. మలేరియా పరాన్నజీవి జీవిత చక్రాన్ని సర్ రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త సికింద్రాబాదు నగరంలో పరిశోధన చేస్తున్నప్పుడు 1897 ఆగస్టు 20న కనుగొన్నారు. తద్వారా ఆయనకు 1902లో నోబెల్ బహుమతి లభించింది. రోనాల్డ్‌రాస్ మలేరియా పరాన్న జీవికి ప్లాస్మోడియం అని పేరు పెట్టారు. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వలన కలుగుతుంది. మనుషుల్లో ఆడ అనోఫిలస్ దోమ ద్వారా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పరాన్న జీవిని కలిగివున్న దోమ మనుషులను కరిచినప్పుడు అవి మనుషులలో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్రరక్తకణాలను నాశనం చేస్తాయి. ప్రపంచంలో యేటా 500 మిలియన్ల జనాభా మలేరియా జ్వరాల బారినపడి వారిలో 2.7మిలియన్ల మంది మరణిస్తున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్మోడియం అనే ప్రొటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధికారకం. ప్రోటోజోవాలు ఏకకణ జీవులు. వీటి నిర్మాణం బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. బ్యాక్టీరియా చాలా సులువైన నిర్మాణ కలిగి ఉంటాయి. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగచేసాయి.అందులో ప్లాస్మోడియం ఫాల్సిపారం, ప్లాస్మోడియం వైవాక్స్, ప్లాస్మోడియం మలేరియై, ప్లాస్మోడియం ఒవేల్, ప్లాస్మోడియం సెమీ ఒవేల్, ప్లాస్మోడియం నోవెస్లి ముఖ్యమైనవి. దోమ మను



షులను కరిచినప్పుడు అవి మనుషులతో చేరి వారి కాలేయంలో విభజన చెంది తదనంతరం ఎర్రరక్తకణాలను నాశనం చేస్తాయి. ఎర్రరక్త కణాలలో చేరిన 48 నుండి 72 గంటలలో ఈ పరాన్న జీవులు విభజన చెంది చిట్లిపోతాయి. దీనివలన ఫ్లూ, వణుకుతో కూడిన జ్వరం,అసాధారణ రక్తస్రావం, దీర్ఘశ్వాస,రక్తలేమి చిహ్నాలు, స్పృహ కోల్పోవడం జరుగుతుంది. చలిజ్వరం, తలనొప్పి, కండరాల నొప్పి, ఛాతిలో నొప్పిగా ఉండటం, దగ్గు, చెమటలు పట్టడం, వాంతులు, విరేచనాలు, నీరసంగా ఉండటం,ఆయాసం, మొదలైనవి మలేరియా లక్షణాలు. ప్రారంభ దశలోనే ఈ వ్యాధిని గుర్తించడం వలన మెరుగైన చికిత్స అందించవచ్చు. దోమకాటుకు గురైన ఏడు నుంచి 18 రోజుల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. రక్త నమూనాలను సేకరించి మైక్రోస్కోపిక్ ల్యాబొరేటరీ టెస్టులు లేదా ఆర్డీటి టెస్టుల ద్వారా మలేరియా వ్యాధిని నిర్ధారిస్తారు. 1946 నుండి మలేరియా అదుపు చేయడానికి డి.డి.టి వినియోగం మొదలయింది. 1953లో ఏడు కోట్లపైగా ప్రజలు మలేరియా బారినపడ్డారు. 8లక్షల వరకు మరణాలు సంభవించాయి.అప్పుడు 1958లో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్లు రక్తపరీక్ష చేసి మలేరియా అని నిర్ధారించారు. వ్యాధిగ్రస్తుని నుండి సేకరించిన రక్తం బొట్టును ఒక సన్నటి గాజు పలకపై ఉంచి, దానిపై గీంసా ద్రావకం వేస్తారు.దీనివలన డాక్టర్లు సూక్ష్మదర్శిని కింద మలేరియా జీవులను చూడగలుగుతారు. మలేరియా బారినపడిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే వ్యాధిసోకకుండా జాగ్రత్త వహించడం మేలు.దోమలు ఉండకుండా చూసుకోవాలి.ఇందుకోసం పరిసరాలను పరిశుభ్రంగా,పొడిగా ఉంచుకోవాలి. మస్కిటో రిపెల్లెంట్స్ క్రీములు, స్ప్రేలు వాడటం ఉపకరిస్తుంది. ఘాటైన వాసనలను వెదజల్లే మొక్కలు, పుష్పాలను దోమలు ఇష్టపడవు. కాబట్టి బంతిరోస్‌మేరీ, పుదీనా మొక్కలను ఇంటి పరిసరాల్లో పెంచడంవల్ల దోమలు రాకుండాఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం,ఎక్కువగా ద్రవాహారం తీసుకోవడం ముఖ్యం.తద్వారా రోగ నిరోధకవ్యవస్థ బలోపేతమై, రోగాలబారిన పడకుండా ఉంటాం.వీధుల్లో అమ్మే అపరిశుభ్ర ఆహారం తీసుకోవడం మానేయాలి. అధిక ప్రోటీన్లు ఉన్న పాలు,పెరుగు, మజ్జిగలను మలేరియా వ్యాధి ఉన్నవారు తీసుకోవాలి. కణజాలాన్ని అధికంగా కోల్పోవడంవలన ఆహార ప్రణాళికలో ప్రోటీన్లను చేర్చుకోవాలి. అధిక ప్రోటీన్,అధిక చెక్కెరలు ఉన్న ఆహార పదార్థాలు కణజాల నిర్మాణానికి దోహదపడతాయి. అధిక ప్రోటీన్లు ఉన్న పాలు, పెరుగు, మజ్జిగ, చేపలు, లస్సీ, చికెన్ సూప్, గుడ్లు మొదలైనవి తీసుకోవాలి. ఎలాక్ట్రోలైట్, నీటిని కోల్పోవడం మలేరియా వ్యాధి ఉన్నవారిలో సర్వసామాన్యం. కనుక పండ్ల రసాలు, సూపులు, గంజి, కొబ్బరినీళ్లు, పప్పు నీరు మొదలైనవి తీసుకోవడం శ్రేయస్కరం. బీట్‌రూట్, క్యారెట్, బొప్పాయి, నిమ్మజాతి పండ్ల విటమిన్ ఎ, విటమిన్‌సి, సమృద్ధిగా కలిగిన పదార్థాలతోపాటు బి-కాంప్లెక్స్ విటమిన్లు తీసుకుంటే వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మణిపూర్‌లో ముదురుతున్న సంక్షోభం

**గువాహతి, ఏప్రిల్ 24:** ఈశాన్యరాష్ట్రంమణిపూర్‌లోని బీరేన్‌సింగ ప్రభుత్వంలో అంతర్గతపోరు రోజురోజుకూ ముదురుతోంది. మరో బిజెపి ఎమ్మెల్యే కూడా ఇపుడు రాజీనామాచేసారు. మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే రఘుమణిసింగ్ మణిపూర్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీకి రాజీనామాచేసారు. ఆయన రిటైర్డ్ ఐఎఎస్ అధికారి కూడా. వ్యక్తిగత కారణాలతోపాటు ప్రజాప్రయోజనాలకోసం తాను రాజీనామాచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రికి రాసిన రాజీనామాలేఖలో తన రాజీనామాను ఆమోదించాలని విజ్ఞప్తిచేసారు. అంతేకాకుండా ఫేస్‌బుక్‌లో తన రాజీనామాలేఖను పోస్టుచేస్తూ బిజెపికి తన మద్దతు కొనసాగుతుందనే చెప్పారు. బిజెపి కుటుంబరాజకీయాలకు వ్యతిరేకమని, సంప్రదింపులతోనే నిర్ణయాలు తీసుకుంటుందని, అన్ని స్థాయిల్లోను ఇదే తీరుతో ఉందని, కేవలం ఇద్దరుముగ్గురితో షోరన్ ఉండదని ఆయన అన్నారు సబ్‌కాసాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ నినాదాలతోనే ప్రధానిమోడీజీ ఎలాంటి స్వలాభం, వివక్ష లేకుండా ప్రజల అభివృద్ధి, ప్రాంత ప్రగతికి కృషిచేస్తున్నారని ఆయన అన్నారు. మణిపూర్‌లోని ఉరిపోక్ అసెంబ్లీనియోజకవర్గంనుంచి ఎన్నికైన ఆయన ఇటీవలికాలంలో రాజీనామాలుసమర్పించిన నాలుగో బిజెపి ఎమ్మెల్యేగా నిలిచారు. అంతకుముందు తోక్చ్ రాధేశ్యాంసింగ్; కరమ్‌శ్యామ్, పి.బ్రోజెన్‌సింగ్‌లు తమతమ పదవులనుంచి రాజీనామాచేసి పోయారు. రాధేశ్యామ్ సిఎం సలహాదారుగా ఉన్నారు. టూరిజం మణిపూర్‌కార్పొరేషన్‌ఛైర్మన్‌గాకూడా ఉన్నారు. బ్రోజెన్ మణిపూర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. రాధేశ్యాం, శ్యామ్‌లు ఇద్దరూ కూడా మాజీ మంత్రులే. తమకు పదవులిచ్చినా



ఎలాంటి విధులు ఇవ్వలేదని, బాధ్యతలు అప్పగించలేదని వారు ఆక్రోశంతో ఉన్నారు. అయితే వ్యక్తిగత కారణాలు చూపుతూ రాజీనామాలు చేసారు. అసమ్మతితో ఉన్న కొందరు ఎమ్మెల్యేలు ఇప్పటికే ఢిల్లీకివెళ్లి తమ బిజెపి హైకమాండ్‌కు తమ సమస్యలు విన్నవించుకున్నారు. కొందరు హైకమాండ్ నాయకులను కలిసారు. పార్టీ ఇన్‌ఛార్జి సంబిట్‌పాత్రను కూడా కలుసుకున్నారు. బీరేన్ ప్రభుత్వం నడిపిస్తున్న తీరుపై వీరంతా అసమ్మతితో ఉన్నారు. నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామాచేసినా బిజెపిలో ఎలాంటి సంక్షోభం లేదని ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ చెప్పడం గమనార్హం



## సుప్రీంకోర్టును ఆశ్రయించిన

# భారత్ రెజ్లర్లు

## సమాఖ్య చీఫ్ లైంగికవేధింపులపై నిరవధిక ఆందోళన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారత్‌కు చెందిన ఉన్నతస్థాయి రెజ్లర్లు అందరూ కూడా సమాఖ్య చీఫ్‌పై కేసునమోదుచేయకపోవడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద ఆందోళనకు దిగారు. అంతేకాకుండా వారు తమకు న్యాయం జరగడంలేదని జోక్యంచేసుకుని ఎఫ్‌ఐఆర్‌నమోదుచేయించాలని సుప్రీంకోర్టును ఆశ్రయించాలనినిర్ణయించారు. భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై తక్షణమే కేసునమోదుచేసి దర్యాప్తుజరిపించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. వినేష్‌ఫొగట్ మరో ఆరుగురు రెజ్లర్లు తీవ్రస్థాయిలో తాము వేధింపులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాది నరేంద్రహూడా ఈ పిటిషన్‌ను దాఖలుచేయగా ఛీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతోకూడిన బెంచ్‌పైకి సోమవారం విచారణకు వచ్చింది. అయితే లిస్ట్ అయిన కేసుల్లో అత్యవసర విచారణకు రానందున ఛీఫ్‌జస్టిస్ మంగళవారం మరోసారి నమోదుచేయించు కోవాలనిసూచించారు. వినేష్ ఫొగట్, బజ్రంగ్ పూనియా, సాక్షి మాలిక్‌లు జనవరినుంచి కూడ ఆసమాఖ్య చీఫ్, కోచ్‌లు తమను లైంగికంగా వేధిస్తున్నారని ఆరోపిస్తూ నిరసనకు దిగారు. కేంద్ర క్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్ గతజనవరిలోనే ఇందుకు సంబంధించి ఐదుగురు సభ్యులున్న కమిటీని నియమించారు. బాక్సర్ మేరీకోమ్‌అధ్యక్షతన ఈ కమిటీని ఏర్పాటుచేసి ఆరోపణలపై విచారణచేయాలని ఆదేశించారు.

సమాఖ్య రోజువారి విధులనుసైతం పరిగణనలోనికి తీసుకోలేదని, సింగ్‌పై వచ్చిన ఆరోపణలపైనా పరిశీలన చేయలేదని చెపుతూ బాక్సర్లు మళ్లీ నిరవధిక ఆందోళనకు దిగారు. కమిటీ నివేదిక, ఢిల్లీపోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదుచేయకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసారు.

# పూంఛ్ ఉగ్రదాడి కేసు - 40మందిని అదుపులోకి తీసుకున్న భద్రతా దళాలు

**పూంచ్, ఏప్రిల్ 24:** జమ్ముకాశ్మీర్‌లో సైనిక వాహనంపై డిటోనేటర్లతోజరిగిన దాడికిసంబంధించిన కేసులో సుమారు 40 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారందరినీ విచారణచేస్తున్నారు. పూంచ్ ఉగ్రదాడిలో పాల్గొన్నఉగ్రవాదుల ఆచూకీని గుర్తించేందుకు అటు పోలీసులు, ఇటు భద్రతాదళాలు, బిఎస్‌ఎఫ్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది ముమ్మర గాలింపుచర్యలుచేపట్టారు. భాటా దురిఐన్ తోటా గాలి ఇరుగుపొరుగుప్రాంతాల్లో ఉగ్ర మూకల ఆచూకీని గుర్తించేందుకు అదనపు బలగాలను రంగంలోకి దించారు. నాలుగురోజులుగా ఈ దళాలు ముమ్మర గాలింపు చేస్తున్నాయి. సైనికవాహనంపై డిటోనేటర్లతో జరిపిన దాడిలో వాహనం దగ్ధం అయి అందులో ఉన్న ఐదుగురు సైనికులు దారుణంగా హత్యకు గురయ్యారు.



మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఉగ్రదాదులు ఒక కల్వర్టు వద్ద మాటువేసి భీ:బర్ఖ గాలి పూంఛ్‌రోడ్డుపై నక్కి ఈ ట్రక్కుపై దాడికి పూనుకున్నట్లు తెలిపారు. ఆర్మీ జవాన్లను తీసుకువెళుతున్న ఈ ట్రక్కుపై అనుకోకుండా జరిగిన దాడినుంచి తేరుకునేలోపే వాహనం మంటల్లో ఆహుతి అయింది. ఒక వ్యక్తి ముందుకువచ్చిన ఆర్మీట్రక్కుపై దాడికి పాలుడుతుండగా ఆతని అనుయాయులు మరికొందరు చుట్టుముట్టి గ్రేనేడ్లు, బుల్లెట్లతో వర్షంకురిపించారని అఈందువల్లనే ఐదుగురు వీరమరణం పొందినట్లు జమ్ము ఉన్నతాధికారులు చెప్పారు. ఉగ్రవాదులు ఉక్కుతో రూపొందించిన బుల్లెట్లను వినియోగించారు. వీటిని ఎలాంటి సాయుధ తిరుగుబాటును తట్టుకునే వాహనంపైకి అయినా చీల్చుకుపోతుంది. ఆర్మీ వాహనంపై 50కిపైగా బుల్లెట్ మార్కులున్నాయని అధికారులు చెప్పారు. గాలింపుచర్యల్లో సహజంగానే ఉన్న కొన్ని గుహల్లాంటి స్థావరాలను గుర్తించారు. వీటిని గతంలో ఉగ్రవాదులే వినియోగించినట్లు నిర్ధారణకు వచ్చారు. అలాగే అధునాతన పేలుడు సామగ్రిని ఎక్కడయినా ఉంచారా అన్నదానిపై పోలీసులు కూడా దర్యాప్తును వేగవంతంచేసారు. ఆర్మీట్రక్కు పూంచ్‌లో పండ్లు, కూరగాయాలు ఇతర ఉత్పత్తులను భీంబర్‌గాలి స్థావరంనుంచి సాంగియోట్‌గ్రామానికి తీసుకువెళుతోంది. ఇఫ్తార్ కార్యక్రమాలకు ఈ వాహనం వెళుతున్నట్లు తేలింది. మృతిచెందిన సైనికులు రాష్ట్రీయ రైఫిల్స్ యూనిట్‌కు చెందినవారుగా గుర్తించారు. వీరిని ఉగ్రవాదుల ఏరివేత కార్యకలాపాలకు నియమించారు. ఈ సంఘటనతో భీంబర్‌గాలి పూంచ్‌రోడ్డును సాధారణ ట్రాఫిక్ మూసివేసారు. ఆదివారం మళ్లీ తిరిగి కార్యకలాపాలనుప్రారంభించారు. ఉత్తర కమాండర్ లెఫ్టినెంట్ ఝనరల్ ఉపేంద్ర ద్వివేది ఈ దాడికి సంబంధించి పాల్గొన్న ఎవ్వరినీ ఉపేక్షించేదిలేదని చెప్పారు. ఎన్ఐఎ, ఎన్‌ఎస్‌జి ఇతర కీలక దర్యాప్తు సంస్థలు సైతం ఈ దాడి ప్రాంతాన్ని సందర్శించాయి. కిస్త్‌వార్ ప్రాంతంలో ఆదివారం వందలాదిమంది ప్రజలు కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించి సైనిక కుటుంబాలకు సానుభూతి, సంపూర్ణ మద్దతును తెలిపారు.


# సూడాన్ నుంచి ఆపరేషన్ కావేరి పేరిట నౌకల్లో భారతీయుల తరలింపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** సూడాన్ కల్లోలంలో చిక్కుకున్న భారతీయులను రప్పించేందుకు భారత్ విదేశాంగ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ కావేరి షురూ అయింది. సుమారు 500 మంది భారతీయులు సూడాన్ ఓడరేవుకు చేరుకున్నారు. ఈ కార్యాచరణకు ఆపరేషన్‌కావేరి అని పేరుపెట్టారు. మరికొందరు ఓడరేవుకు చేరుకోగానే భారతీయ నౌకలు విమానాలు కూడా వారిని భారత్‌కు తరలించేందుకు సిద్ధం అవుతాయని విదేశాంగశాఖ మంత్రి ఎస్ జైశంకర్ వెల్లడించారు. అంతకుముందు ఫ్రాన్స్ సుమారు 388 మందిని ఖాళీచేయించింది. వీరంతా 28 దేశాలకు చెందినవారు వీరిలో కొందరు భారతీయులు కూడా ఉన్నారు. శనివారంకూడ ఆసౌదీ అరేబియా సుమారు 157 మందిని అక్కడినుంచి తరలించామని, వీరిలో 91 మంది సౌదీ జాతీయులు ఇతర దేశాలకు చెందిన పౌరులు కూడా ఉన్నట్లు వెల్లడించింది. సూడాన్ రాజధాని ఖర్టూమ్‌లో హింసాకాండ ప్రజ్వరిల్లడంతో భారతీయులభద్రతకు ముప్పు వాటిల్లుతోంది. ఆర్మీచీఫ్ అబ్దేల్ ఫత్తా అల్‌బుర్హాన్, ఆయన డిప్యూటి రెబెల్ మహ్మద్ హందాన్ డాగ్లో లమధ్య ఆధిపత్యపోరులో పౌరులు నలిగిపోతున్నారు. 2021లో వీరిద్దరూ కలిసి తిరుగుబాటుతో అధికారి కైవసంచేసుకున్నారు. ఆ తర్వాత అధికారం కోసం ఆధిపత్యపోరులో హింసాకాండను రెచ్చగొట్టారు.

# మధ్యప్రదేశ్‌లో వివిధ ప్రాజెక్టులకు ప్రధాని మోడీ వర్చువల్ ప్రారంభోత్సవాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మధ్యప్రదేశ్‌లోని రేవాజిల్లాలో మూడు రైళ్లనుప్రారంభించారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఇగ్రామ్‌స్వరాజ్, జిఇఎం పోర్టల్లనుప్రార:బించారు. ప్రభుత్వపరిధిలో ఈమార్కెట్‌ప్లేస్‌ను ఏర్పాటుచేసేందుకు పంచాయతీలు తమ వస్తుసేవల మార్కెటింగ్‌ను నిర్వహించేందుకు జిఇఎం పోర్టల్‌పనిచేస్తుంది. ఇగ్రామస్వరాజ్‌పోర్టల్‌లో పంచాయతీల మొత్తం అభివృద్ధి, ప్రగతిని వివరిస్తారు. వర్చువల్‌గా



ప్రధానిమోడీ ఈ రైళ్లనుప్రారంబించారు. అలాగే 4.11 లక్షలమంది లబ్దిదారులకోసం నిర్మించిన ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం కింద లబ్దిదారుల గృహప్రవేశకార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించారు. జల్‌జీవన్‌మిషన్‌కింద 7853 ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులవల్ల 4036 గ్రామాల్లో 9.48 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని తేలింది. అలాగే 35 లక్షల స్వమిత్వ పత్రాలను కూడా గ్రామీణ ప్రాంత లబ్దిదారులకు అందించారు. ఈ కార్డులను అందించడంద్వారా 1.25 కోట్ల ఆస్తుల కార్డులు స్వమిత్వ యోజన కింద దేశంలో పంపిణీచేసినట్లు తేలింది. ప్రభుత్వ స్కీంల అమలు విధానాన్ని ప్రజల భాగస్వామ్యంతోనే సఫలీకృతం అవుతాయన్న విధానానికి మధ్యప్రదేశ్ నాందిపలికిందని వర్చువల్ ప్రసంగంలో తెలిపారు. అలాగే 2300 కోట్ల విలువైన వివిధ రైల్వే ప్రాజెక్టులకు కూడా ఆయన శంకుస్థాపనచేసారు. రైల్వేట్రాక్ డబ్లింగ్, గేజ్‌మార్పిడి, విద్యుదీకరణ ప్రాజెక్టులు నూరుశాతం మధ్యప్రదేశ్ రైల్వే నెట్‌వర్క్‌ను ఆదునీకరించే ప్రాజెక్టులు వీటిలో ఉన్నాయి. అలాగే గ్వాలియర్‌స్టేషన్ ఆధునీకరణ పనులకు కూడా శంకుస్థాపనచేసారు. రేవా ఇట్వారి, చింద్వారా నేయినీపూర్, చింద్వారా రైళ్లకు ఆయన జెండా ఊపిప్రారంభించారు.

# అమృత్‌పాల్‌సింగ్ అరెస్ట్‌లో భింద్రన్‌వాలే మేనల్లుడే మధ్యవర్తి

**చండీగఢ్, ఏప్రిల్ 24:** ఖలిస్థానీ వేర్పాటువాద నేత, వారిస్ పంజాబ్ ద్దె చీఫ్ అమృత్‌పాల్‌సింగ్ అరెస్టులో జర్నైల్‌సింగ్ భింద్రన్‌వాలే మేనల్లుడు జస్బీర్‌సింగ్‌రోడె కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. రోడె గ్రామంలో లొంగిపోవడానికి ప్రయత్నాలు మొదలు ఎట్టగానే జస్బీర్‌సింగ్‌కు ఆ విషయాన్ని అమృత్‌పాల్ ముందే చెప్పాడు. దాంతో, శనివారం రాత్రి గురుద్వారాకు చేరుకోవాలని జస్బీర్‌సింగ్ సూచించినట్లు సమాచారం. ఆ తర్వాత అమృత్‌పాల్ లొంగిపోవడానికి నిర్ణయించిన విషయాన్ని జస్బీర్‌సింగ్ పోలీసులకు తెలియజేశారు. అమృత్‌పాల్ తన అనుచరుల సమక్షంలో లొంగిపోవాలని యోచించాడు. అయితే, అలా చేయడం వల్ల మరోసారి అలజడి చెలరేగుతుందని భావించి పోలీసులు అందుకు సమ్మతించలేదని తెలుస్తోంది. దాంతో, అమృత్‌పాల్‌ను సాదాసీదాగానే అరెస్ట్ చేయడానికి ముందే ఒప్పించినట్లు భావిస్తున్నారు. అయితే, అమృత్‌పాల్ అరెస్ట్ వెనుక తన పాత్ర లేదని జస్బీర్‌సింగ్ చెబుతున్నారు. తాను వివాదాస్పదం కాకూడదనే జస్బీర్‌సింగ్ తన పాత్ర గురించి రహస్యంగా ఉంచాలని భావిస్తున్నట్లు అర్థమవుతోంది. పంజాబ్‌లోని మోగా జిల్లా రోడె

**పోలీసులకు సమాచార మిచ్చింది అతడే!!**

గ్రామంలోని గురుద్వారా వద్ద అమృత్ పాల్‌సింగ్‌ను పోలీసులు ఆదివారం ఉదయం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తన అరెస్ట్‌కు ముందు శనివారం రాత్రే అమృత్ పాల్ గురుద ్వారాకు చేరుకొని పోలీసులకు స్వయంగా ఫోన్ చేసి సమాచార మిచ్చినట్లు జస్బీర్‌సింగ్ చెబుతున్నారు. దాంతోపాటు తన వెంట తెచ్చుకున్న కిట్‌లోని దుస్తులు మార్చుకొని ప్రార్థన నిర్వహించాడని తెలిపారు. అనంతరం గురుద్వారా నుంచి బయటకు రాగానే అమృత్‌పాల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారని జస్బీర్‌సింగ్ పేర్కొన్నారు. పపల్‌ప్రీత్‌సింగ్ అరెస్ట్ అనంతరం లొంగుబాటు నిర్ణయం తనకు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి పర్యవేక్షించే ముఖ్య అనుచరుడైన పపల్‌ప్రీత్‌సింగ్ పోలీసులకు చిక్కడం తనకు తగిలిన పెద్ద ఎదురుదెబ్బగా అమృత్‌పాల్ భావించినట్లు తెలుస్తోంది. అమృత్‌పాల్ తప్పించుకోవడానికి అవసరమైన షెల్టర్, ఆహారం, నిధులను పపల్‌ప్రీతే సమకూర్చాడు. దాంతోపాటు తనకు ఎదురవుతున్న సమస్యల నుంచి బయటపడేందుకు ఎప్పటి కపుడు తగిన సూచ



నలు చెబుతూ జాగ్రత్తలు తీసుకో వడంలో పపల్‌ప్రీతే కీలకంగా వ్యవ హరించాడు. మరోవైపు అకాల్‌తక్త్, శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ కూడా అమృత్‌పాల్ వ్యవహరిస్తున్న తీరు పట్ల ఆందోళన వ్యక్తం చేశాయి. దాంతో, అమృత్‌పాల్‌ను అంతగా పట్టించుకోకుండా దూరం పాటించాయి.

అకాల్‌తక్త్ చీఫ్ జ్ఞాని హర్‌ప్రీత్‌సింగ్ కూడా అమృత్‌పాల్ లొంగిపోవాలని సూచిం చారు. సర్బత్‌ఖల్సా నిర్వహించాలనే డిమాండ్‌ను తిరస్కరించారు. సిక్కులను ఐక్యం చేయడం కోసం ఏదైనా కీలక నిర్ణయం తీసుకునే సందర్భంలో సర్బత్‌ఖల్సా పేరుతో సమావేశమవడం ఆనవాయితీగా వస్తోందన్నది గమనార్హం.

# యుపి ఎన్‌కౌంటర్లపై స్వతంత్ర విచారణజరిపించాలి

## 28వ తేదీ విచారణచేస్తామన్న సుప్రీం బెంచ్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** గ్యాంగ్‌స్టర్ రాజకీయ వేత్త ఆతిక్ అహ్మద్, ఆతని సోదరుడు అష్రాఫ్‌ల హత్యపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని సుప్రీంకోర్టులో దాఖలయిన పిటిషన్‌పై ఈనెల 28వ తేదీ విచారణకు వస్తోంది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఆతిక్ సోదరులను పోలీసు బందోబస్తు మధ్యలోనే హత్యచేసిన సంగతి తెలిసిందే. ముగ్గురు వ్యక్తులు జర్నలిస్టుల ముసుగులో అక్కడకు చేరుకుని పాయింట్ బ్లాంక్‌రేంజిలో కాల్పులు జరిపిన హత్యచేసారు. న్యాయవాది విశాల్ తివారి ఈ హత్యతోపాటు ఉత్తరప్రదేశ్‌లో జరిగిన 183 ఎన్‌కౌంటర్లపైనా స్వతంత్ర విచారణజరిపించాలనికోరుతూ పిటిషన్ దాఖలుచేసారు. సోమవారం ఈపిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలని చీఫ్‌ఝుస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ పినరసింహాలు ఉన్న బెంచ్‌పైకి విచారణకు రావాల్సి ఉండగా కేసు లిస్టింగ్ జరగలేదని తేలింది. ఐదుగురు న్యాయమూర్తులు అందుబాటులో లేరని, కొన్ని కేసులు తేదీలు ఇచ్చినా వాటిని లిస్టింగ్ జరగలేదని, ఈనెల 28వ తేదీకి



జాబితాచేస్తామని చీఫ్‌జస్టిస్ చెప్పారు. కొవిడ్ కారణంగా కొందరు న్యాయమూర్తులు రాలేకపోయారని, మరికొందరు ఇతరత్రా కారణాలతో రాకపోవడంవల్లకేసులు కొన్ని విచారణకు రాలేదన్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరేళ్లపాలనలో ఇప్పటివరకూ 183 మంది నేరస్తులు ఎన్‌కౌంటర్లలో చనిపోయారని పోలీసులే స్వయంగా ప్రకటించారు. వారిలో అహ్మద్ కొడుకు అసద్ ఆతని అనుయాయుడు కూడా ఉన్నారు. దీనితో న్యాయవాది తివారి స్వతంత్ర దర్యాప్తునిర్వహించేందుకు నిపుణుల కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించాలనికోరారు. ఆతిఖ్, అష్రాఫ్‌లతోపాటు 183 ఎన్‌కౌంటర్లపైనా విచారణజరిపించాలని పిటిషన్ దాఖలుచేసారు. ఇలాంటిపోలీసు చర్యలవల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతుందని తివారి వాదించారు. ఈ ఎన్‌కౌంటర్లు చట్టాలను అతిక్రమించి చేయడమేనని వాటిపై స్వతంత్ర దర్యాప్తు కమిటీ విచారణచేయాలనికోరారు.

## లలిత్‌మోడీపై ధిక్కార అభియోగాలు ఉపసంహారణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** ఐపిఎల్ మాజీ కమిషనర్ లలిత్‌మోడీపై నమోదయిన కోర్టుధిక్కరణ అభియోగాల విచారణను సుప్రీం కోర్టు ఉపసంహరి ంచుకుంది. లలిత్‌మోడీ బేషరతుగా లిఃత పూర్వకంగా క్షమాపణలు చెప్పడంతో ధిక్కరణ విచారనను విరమించింది. న్యాయవ్యవస్థపై ఆయన సోషల్‌మీడియాలో అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంతో సుప్రీం తీవ్రంగా పరిగణిం చింది. బెంచ్‌పై న్యాయమూర్తులు ఎంఆర్‌షా, సిటి రవికుమార్‌లు మోడీ దాఖలుచేసిన అఫిడవిట్‌ను పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి అసందర్భ వ్యాఖ్యలు ఎప్పుడూ చేయనని హామీ ఇస్తూ బేషరతుగా క్షమాపణలు చెప్పడంతో కేసును ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారు. ఈ బేషరతుగా చెప్పినక్ష మాపణలను తాము ఆమోదిస్తున్నట్లు తెలిపారు.



## తమిళనాడులో రెండుసంస్థలపై ఇ డి, ఐటి శాఖ దాడులు

# కర్ణాటకలోనూ ఐటి సోదాలు





**చెన్నై, ఏప్రిల్ 24:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోమవారం చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న చెరట్టినాడ్‌గ్రూప్ సంస్థలపై దాడులునిర్వహించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలోనే ఈ దాడులునిర్వహించినట్లు తేలింది. చెన్నై, ట్రిచి మరికొన్ని ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులుచేసింది. వందేళ్ల నుంచి వ్యాపార లావాదేవీలునిర్వహిస్తున్న ఈ గ్రూపులో సిమెంట్; ఉత్పత్తిరంగం, రవాణా, నిర్మాణరంగం వంటి విభాగాలు ఉన్నాయి. ఆదాయపు పన్నుశాఖ అధికారులు 2020 డిసెంబరులోనే తనిఖీలునిర్వహించారు. 700 కోట్ల మేర పన్ను ఎగవేతకు పాల్పడినట్లు నిర్ధారించింది. సిబిడిటి అడ్మినిస్ట్రేటివ్ అధికారులు ఐటి శాఖలో ఇందుకు సంబంధించి లెక్కలు తేలని 23 కోట్ల నగదును తమ సోదాల్లో స్వాధీనంచేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే సోమవారం కూడా ఆదాయపు పన్ను అధికారులు సుమారు 50 కేంద్రాల్లో సోదాలునిర్వహించారు. జిస్క్వేర్ రియాల్టర్స్ సంస్థకు చెందిన కార్యాలయాలు ఇతర అనుబంధ విభాగాల్లో ఈ సోదాలు జరిగాయి. తమిళనాడు, కర్ణాటక రెండు రాష్ట్రాల్లోకూడా ఈ సోదాలుకొనసాగించారు. అలాగే ఆదాయపు పన్ను అధికారులు కర్ణాటక మాజీ మంత్రి గంగాధర గౌడ, ఆతనికుమారుడు రంజన్ జి గౌడ ఇళ్ల కార్యాలయాలపై దాడులునిర్వహించారు. కాంగ్రెస్ యూనిట్ బెల్తంగాడి యూనిట్‌కు చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో జరుగుతున్న ప్రచార హోరులో ఇపుడు అభ్యర్థులు ఇళ్ల కార్యాలయాలపై ఐటి దాడులు సోదాలుపెరిగాయి. బెలతంగాడి, ఇండబెట్టు గ్రామాల్లో కూడా ఐటి అధికారులు సోదాలునిర్వహించారు. అలాగే ప్రసన్న ఎడ్యుకేషన్‌ట్రస్టులో కూడా ఐటిశాఖ సోదాలు కొనసాగాయి. ఈ ట్రస్టుద్వారానే మంత్రి ఆయన కుమారుడు పలు విద్యాసంస్థలనునిర్వహిస్తున్నారు.

# ప్రపంచదేశాల్లో 68.65 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

**68.60 లక్షలకు చేరుకున్న మరణాలు**

**జెనీవా, ఏప్రిల్ 24:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కరోనా వేరియంట్లు ఒమిక్రాన్ ఉపవేరియంట్లు పలురకాలుగా వెల్లువెత్తుతుండటంతో వ్యాక్సిన్ అందని దేశాల్లో మరింత ఆందోళన పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 68.65 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.60 లక్షలమంది చనిపోయారు. మరో 39,459 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.91 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.86 కోట్లమందికి కరోనాసోకి 20.49 లక్షలమంది చనిపోయారు. మరో 6431 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 24.44కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.13 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా సోకి వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6649 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.42 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.63 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 15.43 లక్షలమందిచనిపోయారు. మరో 15,587 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,155 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా రో 7,15,117 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,58,705 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదయితే వారిలో 4,75,345 మందిపరిస్థితి ఆందోళనగా ఉందని నివేదికలు చెపుతున్నాయి. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం బాధితులు 1.41 కోట్లకుపైగా ఉన్నారు. వారిలో ఇప్పటివరకూ 27,119 మందిచనిపూఓయారు. రికవరీలు 1.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,58,015 మందిపరిస్థితి విషమించిందని ఆ దేశాలు హెల్త్‌బులిటెన్లు వెలువరించాయి.

# న్యూజిలాండ్‌ను వణికించిన పెను భూకంపం





**అక్లాండ్, ఏప్రిల్ 24:** మరో పెను భూకంపం సంభవించి న్యూజిలాండ్‌ను వణికించింది. రిక్టర్ స్కేలుపై ఈ భూకంప తీవ్రత 7.3గా రికార్డయింది. న్యూజిలాండ్ ఈశాన్య ప్రాంతంలోని కెర్మాడెన్ ఐలండ్‌ను భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియాలాజికల్ సర్వే తెలిపింది. కెర్మాడెక్‌కు ఈశాన్య దిశగా 10 కిలోమీటర్ల దూరంలో భూకంపం సంభవించింది. ఈ భూకంప తీవ్రత అటు ఆస్ట్రేలియాలోనూ కనిపించింది. ఆస్ట్రేలియా ఈశాన్యంలో తీర ప్రాంతాల్లో అలలు పోటెత్తాయి. తక్షణమే తీర ప్రాంతాలను ఖాళీ చేయాలంటూ అధికారులు ఆదేశాలు జారీచేశారు. కెర్మాడెన్ ఐలండ్‌లో భూకంపం సంభవించిన వెంటనే న్యూజిలాండ్ నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ రంగంలోకి దిగింది. తీర ప్రాంతాలను ఖాళీ చేయిస్తోంది. న్యూజిలాండ్ తీర ప్రాంత నగరం అక్లాండ్‌కు 500 కిలోమీటర్ల దూరంలో ఉంటుందీ కెర్మాడెక్ ఐలాండ్, భారత కాల మానం ప్రకారం, సోమవారం తెల్లవారు జామున 6.11నిమిషాలకు భూకంపం సంభవించింది. కెర్మాడెక్ ఐలండ్‌ను భూకంప కేంద్రంగా గుర్తించినట్లు యునైటెడ్ జియాలాజికల్ సర్వే తెలిపింది. భూకంపం సంభవించిన కొద్దిసేపటికే న్యూజిలాండ్ తీరంలో అలలు పోటెత్తాయి. ద్వీపం కావడం వల్ల సునామీ ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. సముద్ర తీరం నుంచి రెండు కిలోమీరట్ల దూరం వరకు ఉండే ప్రాంతాల్లో ఎమర్జెన్సీని విధించింది న్యూజిలాండ్ ప్రభుత్వం. ప్రజలు స్వచ్ఛందంగా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలంటూ నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ సూచించింది. ప్రధాన భూకంపం తర్వాత కూడా దాని తీవ్రత కొనసాగింది.

## గాల్లో విమానానికి మంటలు వెంటనే అత్యవసర ల్యాండింగ్

**వాషింగ్టన్, ఏప్రిల్ 24:** అమెరికాలో ప్రయాణికుల విమానానికి భారీ ప్రమాదం తప్పింది. అప్పుడే గాల్లోకి లేచిన విమానాన్ని పక్షి ఢీకొనడంతో ఇంజిన్‌లో మంటలు వ్యాపించాయి. అమెరికా ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం ఈ ప్రమాదానికి గురైంది. ఆదివారం అమెరికాకు చెందిన బోయింగ్ విమానం ఒహాయోలోని విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయింది. కొద్దిసేపటికే పక్షి ఢీకొంది. దాంతో ఇంజిన్ నుంచి మంటలు రావడం ప్రారంభమయ్యాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది విమానాన్ని వెనక్కి తిప్పారు. ఒహాయోలోనే అత్యవసర ల్యాండింగ్ చేయడంతో భారీ ప్రమాదం తప్పిందని, ఏ ఒక్కరూ గాయలపాలు కాలేదని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ వెల్లడించింది. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుగుతున్నట్లు పేర్కొంది. కాగా దీనికి సంబంధించిన విడియో నెట్టింట్లో షేర్ కాగా, ప్రస్తుతమిది వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా, ఈ ప్రమాదంపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రధాని మోడీకి పాకిస్థాన్‌నేత ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 24:** భారతప్రధానమంత్రిగా బాధ్యతలుచేపట్టిన తొమ్మిదేళ్లకాలంలో నరేంద్రమోడీ చరిష్మా ప్రపంచ వ్యాప్తంగాపెరిగింది. వివిధ దశల్లో భారత్‌ను ఆయన నడిపించిన తీరు అనేక దేశాధినేతలనేకాదు ఆయా దేశాలప్రజలనుకూడా ఆకట్టుకుంది. పొరుగున ఉన్న దేశాలప్రజలుసైతం మోడీకి జైకొడుతుండటం ఇటీవల కాలంగా తరచుగాచూస్తున్నాం. తాజాగా ఆస్ట్రేలియాలోని పాకిస్థానీలు కూడా భారత ప్రధాని నరేంద్రమోడీని కొనియాడారు. ఇండియన్ మైనార్టీస్ ఫౌండేషన్, నామ్ ధారి సిక్ సొసైటీ సహకారంతో ఎన్ఐడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెల్‌బోర్న్‌లోని బంజిల్ ప్యాలెస్‌లో నిన్న విశ్వ సద్భావన కార్యక్రమం నిర్వహించారు. ముస్లింలు, క్రైస్తవులు ఇతర మతస్తులు ఎక్కువ సంఖ్యలో హాజరైన ఈ కార్యక్రమంలో మతనాయకులు, మేధావులు, పండితులు, మతగురువులు, పరిశోధకులు కూడా పాల్గొన్నారు. పాకిస్థాన్ అహ్మదీయ ముస్లిం కమ్యూనిటీ ప్రతినిధి డక్టార్ తారిఖ్ భట్ మాట్లాడుతూ ప్రధాని మోడీని కొనియాడారు. అన్నివర్గాలను సమానంగా చూసే సత్తా ఉన్న నేత మోడీ అన్నారు. తనకు అనేకమంది భారతీయ స్నేహితులు ఉన్నారని, ఇపుడు వారంతా ఐక్యంగా అనేక కార్యక్రమాలుచేపడుతుండటం చూస్తున్నానని తారిఖ్ భట్ వెల్లడించారు. వారి కార్యక్రమాల్లో తాము కూడా చేయికలిపామని, గతంకంటే ఇపుడు భారత్ పాకిస్థాన్‌ముస్లింలమధ్య సంబంధాలు మరింతపెరిగాయన్నారు. ఇపుడు విభేదాలకంటే సారూప్యతలకు పెద్దపీట వేసేందుకు ఎక్కువప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. సద్భావన కార్యక్రమం ఎంతో గొప్పదని, హిందువులు, ముస్లింలు ఏకతాటిపైకి వచ్చేందుకు ఎంతగానో సహకరిస్తుందని డాక్టర్ తారిఖ్‌భట్ అన్నాడు. అన్ని మతాలవారు ఒకరికొకరం అనుకునేలా పరస్పరం కలుసుకునేలా ప్రోత్సహించడం ప్రధానిమోడీ సరైన విధంగా తన కార్యాచరణ ముందుకు తీసుకెళుతున్నట్లు తారిఖ్ అన్నారు. శాంతి సామరస్యం పెంపొందించేందుకు మోడీ చర్యలు ఎంతగానో దోహదంచేసాయని ప్రధానిమోడీ ఎంతో చరిష్మా ఉన్న నాయకుడని, ఏమంతం వారైనా సరే ఆయన అడుగుజాడల్లో నడిచేందుకుప్రయత్నిస్తుండం నిజంగా మంచి పరిణామంగా తారిఖ్‌భట్ పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 6,896, మృతులు 8 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,48,98,893

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6896 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,48,98,893కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43, 01,865 మంది కోలుకోగా 65,683మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,345 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.67 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,61,894కి చేరగా, 80,07,335మంది వరకు కోలుకున్నారు. 1,48,504మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,84,691కి చేరింది. అందులో 67,95,961మంది కోలుకున్నారు. 71,757మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,84,679కి చేరింది. అందులో 40,42,007 మంది కోలుకున్నారు. 40,342 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,05,893కి చేరింది. అందులో 35,64,159మంది కోలుకున్నారు. 38,063 మంది మరణించారు.

# చరిత్ర సృష్టించడం కెసిఆర్‌కు కొత్తేమీ కాదు

- అదానీ ఆదాయాన్ని మోడీ పెంచుతుంటే సిఎం రైతుల ఆదాయాన్ని పెంచుతున్నారు
- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి/చిన్నకోడూరు, ఏప్రిల్ 25, ప్రభాతవార్త :** అసాధ్యాన్ని.. సుసాధ్యం చేసినప్పుడే చరిత్ర అంటారని.. సిఎం కెసిఆర్ ఎన్నో చరిత్రలు సృష్టించారని.. అయనకు చరిత్రలు సృష్టించడం కొత్తేమి కాదని, బిఆర్ఎస్ ఏర్పాటు చేసి మరో చరిత్ర సృష్టించ బోతున్నారని అర్థిక, అరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల పరిధిలోని పెద్దకోడూరు శివారులో రంగానాయకసాగర్ సమీపంలో మెట్టుబండల వద్ద మంళవారం ఏర్పాటు చేసిన సిద్దిపేట నియోజకవర్గ ప్లీనరీ, చిన్నకోడూరు మండల బిఅర్ఎస్ అత్మీయ సమ్మేళనంలో అయన పాల్గొని మాట్లాడారు. సిఎం కెసిఅర్ రైతు నాగలితో అకు పచ్చని చరిత్ర రాసిండని.. అదే కాళేశ్వరం ప్రాజెక్టుతోనే సాధ్యమైందన్నారు. సిఎం కెసిఅర్ 14 యేండ్లు కష్టపడి ఢిల్లీని కదిలించి తెలంగాణ సాధించారని అయన కృషితో నేడు తెలంగాణలో పచ్చని పొలాలు కనబడుతున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి ఎన్ని కుట్రలు చేసిన బిఅర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయ మన్నారు. సిఎం కెసిఅర్ రానే రాదన్న తెలంగాణ తెచ్చారు..కానే కాదన్న కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి చూపించారని పేర్కొన్నారు. సిఎం కెసిఅర్ చలువతో నాడు ఉద్యమంలో నేడు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నామన్నారు. ఒక నాడు మనుషులకే కాదు మూగ జీవాలకు సైతం గ్రాసం లేని పరిస్థితి అని..నేడు మన రాష్ట్రానికే కాదు దేశంలోని 10 రాష్ట్రాలకు అన్నం పెట్టే ధాన్యాగారంగా మారిందన్నారు. తెలంగాణ అభివృద్ధి దేశానికే దిక్సూచిల మారిందన్నారు. బిజెపి నాయకులు ఢిల్లీలో అవార్డులు ఇస్తారు తెలంగాణ పథకాలను నకలు కొడుతారు గల్లీలో మాత్రం తిడుతారని మండిపడ్డారు. ప్రధాని మోడీ మన్ కీ బాత్‌లో తియ్యటి మాటలు చెబుతారు కానీ అందులో ఏమి ఉండదని..మన్ కీ బాత్ కాదు కిసాన్ బాత్ కావాలన్నారు. రైతుల కోసం ఏదైనా మంచి పని చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అదానీ ఆదాయాన్ని పెంచుతుంటే సిఎం కెసిఅర్ రైతుల ఆదాయాన్ని పెంచుతున్నారని తెలిపారు. అదానీ ఆదాయాన్ని పెంచే బిజెపి కావాలా..రైతుల ఆదాయాన్ని పెంచే బిఅర్ఎస్ కావాలో చర్చ పెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ తప్పులను ప్రశ్నిస్తే ఈడీ, ఐటీ, సీబీఐ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. కెసిఅర్ ఎవరికి అదరుడు.. బెదరడని, తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుబట్టే నాయకుడన్నారు. నిజాలను ఎప్పుడు నిజంగానే ప్రచారం చేయాలని లేదంటే అబద్ధాలు రాజ్యం ఎలుతాయని దీంతో తీరని నష్టం జరుగుతుందని అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. తెలంగాణపై కెసిఅర్ ప్రేమ ఉంటుంది తప్ప మోడీ, రాహుల్‌కు ఉందన్నారు. రాష్ట్రంలో కెసిఅర్ అమలు చేసే పథకం అందని ఇళ్లు లేదన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, బిఅర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ తదితరులు మాట్లాడారు. కార్య క్రమంలో సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, చిన్న, సాయిరాం, ఉమేష్‌చంద్ర, మోహన్‌లాల్, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ప్లీనరి, అత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు



కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీదేవి, దేవిప్రసాద్, కళా విఎస్.జనార్ధనమూర్తి తదితరులు

## భారతీయ జగద్గురువు ఆదిశంకరాచార్య

### అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** భారతీయ సనాతన ధర్మసారధి ఆది శంకరాచార్య అని, ఆయన వేద భాష్యాలు పరమ ప్రామాణీకమని అధికార భాషా సంఘం చైర్మన్ మంత్రి శ్రీదేవి అన్నారు. మంగళవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శతాబ్ధి పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా తత్వవేత్త జగద్గురువు ఆది శంకరాచార్య జయంతి కార్యక్రమం గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శ్రీదేవి మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు కాలినడక పర్యటించి శంకరాష్టకం, కనకధారస్తోత్రం వంటి పలు దేవతల ప్రార్ధనా శ్లోకాలను తన 12 యేళ్ల వయస్సులోనే అందించిన ఆది గురువు అని ఆమె వివరించారు. తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ గుండవరపు దేవీప్రసాద్ మాట్లాడుతూ సర్వజీవులలోనూ ఆత్మ ఒక్కటే అని భేదాలు లేవన్న ఆదిశంకరుని మార్గం అనుసరణీయమని అన్నారు. కళా విఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ ఆదిశంకరాచార్య దేశంలో నాలుగు ప్రాంతాల్లో నాలుగు పీఠాలు సనాతన ధర్మపరిరక్షణకు స్థాపించారని, ఆ పిఠంలో ఒక్కటైన శృంగేరి పీఠాధిపతి నియంత్రణలో ఉన్న జ్ఞానసరస్వతి దేవాలయానికి తాను ధర్మాధి కారిగా కావడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ మెజీషియన్ చొక్కాపు వెంకటరమణ, కుప్ప శర్మ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ హరగోపాల్

## ఉద్యోగ హక్కు చట్టంచేసి రాజ్యాంగ బద్ధం చేయాలి: ప్రొ. హరగోపాల్

**హైదరాబాద్(చిక్కడపల్లి), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న తరుణంలో ఉద్యోగ హక్కు చట్టం చేసి దాన్ని రాజ్యాంగ బద్ధం చేయాలని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షుడు ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశం స్థాయికి భారతదేశం అందుకోబోతున్నది ఎంత నిజమో ప్రపంచంలో అత్యధిక నిరుద్యోగులున్న దేశం అనేది కూడా అంతే నిజమని అన్నారు. మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఉద్యోగ హక్కు చట్టం చేసి రాజ్యాంగ బద్ధం చేయాలని డిమాండ్ చేస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం వేదిక ఉమ్మడి రాష్ట్రాల జిల్లా కన్వీనర్ రాఘవాచారి అధ్యక్షతన జరిగింది.

ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యల నివారణకు ప్రభుత్వాలు, విధానకర్తలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత యుపిఏ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను గాలికి వదిలేసిందని, అయితే మేము అధికారంలోకి వస్తే దేశంలో సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలిస్తామని ప్రకటించిన ఎన్‌డిఏ పాలకులు పట్టించుకోవడం మానివేశారని విమర్శించారు. తనకు తాను ఉద్యమ పార్టీకిగా ప్రకటించుకున్న బిఆర్ఎస్ పార్టీ కూడా ఇంటికో ఉద్యోగం అని ప్రకటించి యువతరానికి ఎన్నో ఆశలు కల్పించిందని, అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిందని అన్నారు. దేశంలో ప్రస్తుతం అమలవుతునన విధానాలు ఉద్యోగ కల్పనకు వ్యతిరేకంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా సరళీకరణ ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల వల్ల కార్పొరేట్ శక్తులకు బలవుతున్నారనే విషయాన్ని ఆలోచించడం లేదన్నారు. తెలంగాణ జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ సహజ హక్కును, రాజ్యాంగ గ్యారెంటీ చేసిన హక్కులను సైతం దెబ్బతీస్తు మనుషులకు కేవలం బాధ్యతలే ఉంటాయనే విధంగా పాలకపక్షాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

యువత అంప పనిగంటలు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటివి ఆలోచించకుండా ప్రైవేట్ రంగానికి రెక్కలు ముక్కలు చేసుకునే దృష్టికి వచ్చారని అన్నారు. ప్రైవేట్ రంగంవైపు మొగ్గుచూపుతున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌విధానాలనుముందుకు తీసుకువచ్చారని విమర్శించారు. కార్యక్రమంలో మానవహక్కులవేదిక కోఆర్డినేటర్ ఎస్.జీవన్‌కుమార్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నేత శ్రీనివాస్, ప్రొఫెసర్ పద్మజాషా, డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కేఎంపిఎస్ రాష్ట్ర నేత బండారి లక్ష్మయ్య, ప్రొఫెసర్ డి.నర్సింహారెడ్డి, రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి, ఐఎఫ్‌టియు నేత ఎస్ఎల్.పద్మ, కెఎస్.ప్రదీప్, వేదిక నేతలు టిబి.స్వామి, తిమ్మప్ప, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ లెక్చరర్ల నేతలు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## అతిథి అధ్యాపకుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి అతిథి అధ్యాపకుల వినతి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆరు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదని,ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి,వేతనాలు చెల్లించేలా కృషి చేయాలని జిల్లా ప్రభుత్వ కళాశాలల అతిథి అధ్యాపకుల పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కోరారు.ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని అతిథి అధ్యాపకులు కలిసి వినతిపత్రం సమర్పించగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు.అతిథి అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి,సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కళాశాల విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్‌తో జీవన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. వేతన బకాయిలు చెల్లింపు జాప్యంతో అతిథి అధ్యాపకులు పడుతున్న కష్టాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా విద్యార్థులకు బోధన సేవలు అందిస్తున్నా, వేతనాల చెల్లింపులో నిర్లక్ష్యం తగదన్నారు. ఆరునెలల వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో అతిథి అధ్యాపకులు దుర్భర జీవితం గడుపుతున్నా రన్నారు.బోధన వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న అతిథి అధ్యాపకులకు నెలల తరబడి వేతనాలు విడుదల చేయకపోతే బతికేదెలా అని ప్రశ్నించారు.అతిథి అధ్యాపకులకు ఫిక్స్డ్ వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.వినతిపత్రం సమర్పించిన వారిలో జగిత్యాల జిల్లా అతిథిఅధ్యాపకుల సంఘం నాయకులు ఇ.రమేష్, ఎం.ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## మహిమలు, తాయెత్తులను నమ్ముకున్న హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావును బాధ్యతల నుండి తప్పించాలి

### చీఫ్ సెక్రటరీకి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టే వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై నమ్మకం లేక, తాయెత్తులు, మహిమలను నుమ్ముకునే గడాల శ్రీనివాసరావు హెల్త్ డైరక్టర్ పదవికి అనర్హుడని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ అభ్యంతరం వ్యక్తం చేసింది. డైరక్టర్ పదవి నుండి శ్రీనివాసరావును తప్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంగళవారం ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి లేఖ రాశారు. శ్రీనివాసరావు పదే పదే తప్పుడు ప్రకటనలతో డైరక్టర్ హోదాను దిగజారుస్తున్నారన్నారు. గత కొన్ని నెలలుగా హెల్త్ డైరక్టర్ శ్రీనివాసరావు విచిత్రమైన ప్రకటనలు, వేషధారణలతో తన పదవిని, అలాగే ప్రభుత్వ కార్యక్రమాలను కించపరిచేలా ప్రకనటలు చేసి రాష్ట్ర సర్కార్‌కు చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. క్రిస్టమస్ రోజున ప్రభుత్వం ఇచ్చే టీకాల వల్ల కాకుండా ప్రభువు దయతో కరోనా తగ్గిందని వ్యాఖ్యానించారని చెప్పారు. ప్రభుత్వాలు పెద్ద ఎత్తున చేపట్టిన టీకా కార్యక్రమంపై ప్రజల్లో చులకన భావం కలిగేటట్లు మాట్లాడారన్నారు. అలాగే ఫిబ్రవరి 12న చిన్నప్పటి నుండి తాన పెరుగుదల అంతా నక్సల్స్ అడుగు జాడల్లో జరిగిందని, తుపాకీ పట్టుకునే వాడినని, దారి తప్పి స్టెతస్కోపు పట్టుకున్నానని చెప్పడం విచిత్రంగా ఉందని తెలిపారు. ఈ నెల 17వ ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ తాయెత్తు కట్టించుకోవడం వల్ల తనకు తగిలిన గాయాలు తగ్గాయని, దాని మహిమతోనే ఈ రోజు ఈ డైరెక్టర్ స్థాయిలో ఉన్నానని చెప్పడం విడ్డూరంగా ఉందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలపై నమ్మకంలేని, తాయెత్తులను నమ్ముకున్న శ్రీనివాసరావు డైరెక్టర్‌ను పదవి నుండి తొలగించి ఆరోగ్య కార్యక్రమాలపై నమ్మకం ఉన్న వ్యక్తిని నియమించాలని ఆ లేఖలో సీఎస్‌ను కోరారు.

## సంక్షేమ పథకాలతో ప్రజల నమ్మకాన్ని చూరగొన్న సర్కారు

### కుల, మతాలను విడగొట్టడమే బిజెపి పని : మంత్రి తలసాని

**హైదరాబాద్ (గోషామహల్), ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిషోర్‌వ్యాస్ బిలాల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆవిర్భావ, సమ్మేళనం ఎగ్జిబిషన్ మైదానంలో అంగరంగ వైభవంగా కొనసాగింది. ముందుగా పార్టీ జెండాను సభా ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగసభను ఉద్దేశించి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గులాబి పార్టీ ప్రజలకు నమ్మకాన్ని కలిగించింది. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. గోషామహల్‌లో బిజెపి గెలిచిన తరువాత ఎమ్మెల్యే రాజాసింగ్ మాత్రం గోషామహల్‌ను గాలికి వదిలారన్నారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఎవరికి వచ్చిన గెలిపించాల్సిన భాధ్యత అందరిపై ఉందన్నారు.అమిత్‌షాకు కులాలను, మతాలను విడగొట్టడం వారి ఎజెండా అని అన్నారు. గోషామహల్‌లో కాంగ్రెస్ పార్టీ చచ్చిపోయిందన్నారు. గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిషోర్‌వ్యాస్ బిలాల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో బేగంబజార్‌లో ఎంతోమంది సంతోషంగా వ్యాపారాలు చేసుకుంటున్నట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థ ప్రతిష్టంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.ఉత్తరభారతీయులు బిఆర్ఎస్‌కు అండగా ఉంటారన్నారు. మాజీ ఇన్‌చార్జి ప్రేమ్‌సింగ్ రాథోడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధిష్టానం మేరకు అందరం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఉద్యమ నేత, ఆర్వీమహేందర్‌కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ జెండాను గోషామహల్ ఎగురవేయాల్సిన అసన్నమైందన్నారు.ప్రజలకు అనేక సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల వద్దకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూమతం పేరిట వచ్చే పార్టీలకు ప్రజలు తగ్గిన రీతిలో గుణపాఠం చెప్పాలన్నారు.ఈసమావేశంలోమాజీ కార్పొరేటర్ పి.మమతసంతోష్‌గుప్త,బిఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్,పూజావ్యాస్,ముత్యాల గోవింద్‌రాజ్, జి.యాదగిరి, క్రాంతి, ఎస్.ధన్‌రాజ్ మాదిగ, జి.నంద్‌కుమార్,కె.శ్రీనివాస్‌గౌడ్, మనోహర్‌గైక్వాడ్, పప్పు, ప్రదీప్, శంకర్, ఎ.ఆర్.వినోద్,శీలంసర స్వతి వందలాదిమంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




బిఆర్ఎస్ ఆవిర్భావ సమేళ్ళనంలో మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

## నడిరోడ్డుపై బండరాళ్లతో కొట్టి యువకుడి దారుణహత్య

### యువతికి అసభ్యకర మెసేజ్‌లు చేశాడని కుటుంబసభ్యుల ఆగ్రహం



ముష్క మహేష్ (ఫైల్)

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :** మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో దారుణం చోటు చేసుకుంది. ప్రేమ పేరుతో వేధిస్తున్నాడంటూ యువతి కుటుంబ సభ్యులు నడిరోడ్డుపై ముష్క మహేష్(25) అనే యువకుడిని బండరాళ్లతో మోది హతమార్చారు. అందరూ చూస్తుండగానే చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇందారం గ్రామానికి చెందిన ముష్క మహేష్ అదే గ్రామానికి చెందిన మహిళ ఇద్దరూ ప్రేమించుకున్నారు. వీరి ప్రేమ ఇంట్లో అంగీకరించక యువతికి గత సంవత్సరం వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. ఐతే యువతిని మరిచిపోలేని మహేష్ యువతితో ప్రేమలో ఉన్న సమయంలో తీసుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో వేశాడు. యువతి భర్తకు సైతం పంపాడు. ఈ చర్యపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మహేష్ జైలుకు సైతం వెళ్లివచ్చాడు. ఇదిలా ఉండగా యువతిని పెళ్లి చేసుకున్న వ్యక్తి అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో యువతి కుటుంబ సభ్యులు మహేష్‌పై కక్ష పెంచుకున్నారు. తమ కూతురు జీవితం బుగ్గిపాలు చేశాడని రగిలిపోతున్న యువతి కుటుంబ సభ్యులు మహేష్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం ఉదయం బైక్‌పై వెళ్తున్న మహేష్‌ను అడ్డుకున్నారు. అదుపుతప్పి కిందపడిపోగానే కాళ్లు చేతులు కట్టేసి అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై బండరాయితో కొట్టి చంపేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో జైపూర్ ఏసిపి నరేందర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ త్వరలో ఈ సంఘటన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఎంతటి వారైన కఠినంగా శిక్షిస్తామని ఆయన పేర్కొన్నారు.

## గుర్తింపు లేకున్నా అడ్మిషన్లు తీసుకొని పరీక్షలను నిర్వహిస్తున్న గురునానక్ యూనివర్సిటీపై చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వానికి ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రైవేటు యూనివర్సిటీ గుర్తింపు రాకున్నప్పటికీ అడ్మిషన్లు తీసుకొని పరీక్షలను నిర్వహిస్తున్న గురునానక్ ప్రైవేటు యూని వర్సిటీపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. ప్రైవేటు యూనివరిసటీ అనుమతులు ఇంకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాకుండా ప్రైవే టు వర్సిటీల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తూ.. అడ్మిషన్లు చేస్తున్నాయని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు విమర్శించారు. ప్రైవేటు యూనివర్సిటీల బిల్లు ఆమోదం కాకుండా శ్రీనిధి, గురునానక్ ప్రైవేటు యూనివర్సిటీలు పరీక్షల షెడ్యూల్‌ను ఇచ్చాయన్నారు. ఈ విద్యా సంవత్సరం కూడా అందమైన బ్రోచర్లు వేస్తూ ముందస్తుగానే అడ్మిషన్లు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వ అనుమతి లేకున్నా అడ్మిషన్లు తీసుకుని లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న శ్రీనిధి, గురునానక్ యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆయా యూనివర్సిటీలపై చర్యలు తీసుకోకపోతే.. తమ సంఘం ఆధ్వర్యంలో భారీ ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

#### నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్

ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో గత 18 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్ పరీక్షను నేడు(బుధవారం) రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూర్తి, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు తెలిపారు. విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య పర్యవేక్షణలో తాము మోడల్ ఎంసెట్‌ను గత 18 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బుధవారం నిర్వహించే మోడల్ ఎంసెట్ పరీక్షకు సంబంధించిన పేపర్ ఇనాగరేషన్‌ను మధ్యాహ్నం 2.30 గంటలకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి చేస్తారని తెలిపారు.

## అకాల వర్షాలతో 6.25 లక్షల ఎకరాలకు నష్టం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** అకాల వర్షాలు, వడగండ్ల వానలు కారణంగా తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 6.25 లక్షల ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ సీజనులో మూడు పర్యాయాలు ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాలు, వడగండ్ల వానలు కురవడంతో దెబ్బమీద దెబ్బ తగిలి అన్నదాతల పరిస్థితి దయనీయంగా తయరైంది. గత నెల 18, 19 తేదీల్లోను, తదుపరి 16 రోజుల వ్యవధిలో మరోసారి, తాజాగా మూడు రోజులుగా అకాల వర్షాలు, వడగండ్ల వానలు పడ్డాయి. దీంతో నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, మెదక్ తదితర జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. ప్రధానంగా వరి చేలు నేలవాలగా, నూర్చిన ధాన్యం, కల్లాల్లో నీటి పాయింది. అలాగే మిర్చి, మొక్కజొన్న, మామిడి, కూరగాయలు, పత్తి, మినుము పంటలు దెబ్బతిన్నాయి. పంటలు దెబ్బతినడంతో కౌలు రైతుల పరిస్థితి మరింత దిగజారింది.

## పాలీసెట్ దరఖాస్తుకు గడువు పెంపు

### అపరాధ రుసుంతో మే 14 వరకు అవకాశం

### మే 17న పరీక్ష : సాంకేతిక విద్యామండలి కార్యదర్శి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో పాలిటెక్నిక్ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పాలీసెట్–2023కి దరఖాస్తు చేసుకోవడానికి గడువును పెంచారు. అయితే ఈ గడువు అపరాధ రుసుంతో పెంచారు. గతంలో ఈ నెల 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించిన సాంకేతిక విద్యా మండలి.. ఇప్పుడు అపరాధ రుసుంతో మే 14 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి శ్రీనాథ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 100 అపరాధ రుసుంతో మంగళవారం గడువు ముగిసిందని తెలిపారు. అయితే విద్యార్థుల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు అపరాధ రుసుం రూ. 200తో మే 14 వరకు అవకాశం కల్పించినట్టు ఆయన తెలిపారు. 10వ తరగతి పరీక్షలు రాసిన వారు, ఇప్పటికే ఎస్ఎస్‌సీ పాసైన వారు కూడా అర్హులని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 1,06,561 మంది రిజిస్టర్ చేసుకోగా.. వారిలో 98,831 మంది ఫీజు చెల్లించి దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు శ్రీనాథ్ తెలిపారు. మే 17న పాలీసెట్–2023 పరీక్షను నిర్వహించనున్నారు. పరీక్ష అనంతరం 10 రోజుల్లో ఫలితాలను వెల్లడించనున్నారు.

## కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజనీర్, జూనియర్ లైన్‌మెన్ పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించాలి

### ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 30న ఒకేరోజు 4 పరీక్షలను నిర్వహించడం సరైంది కాదని.. పరీక్షల తేదిలను మార్చాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ నెల 30న ఒకే రోజు సివిల్ కానిస్టేబుల్, కమ్యూనికేషన్ కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజనీరింగ్(ఏఈ) జూనియర్ లైన్‌మెన్(జేఎల్ఎం) పరీక్షలను ఒకేసారి నిర్వహించడం సరైంది కాదని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు. నిరుద్యోగులుగా ఉన్న వారు 4 పరీక్షలు రాయడానికి అర్హత ఉన్న వారు ఒకేరోజు నిర్వహిం చడం వల్ల కేవలం ఒక్క పరీక్షకు మాత్రమే హాజరు కాగలుగుతాడని.. కాబట్టి 4 పరీక్షల తేదిలను మార్చి.. వేర్వేరు తేదిల్లో పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీ కోసం పరీక్షలను నిర్వహించే వివిధ బోర్డులు సమన్వయం లేకుండా అధికా రులు తమ ఇష్టానుసారం వ్యవహారిస్తూ పరీక్షలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. వివిధ బోర్డులు సమన్వయ లోపంతో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని.. వారికి అర్హత ఉండి కూడా ఒకే రోజు మూడు, నాలుగు పరీక్షలు ఉండటంతో ఒక పరీక్షకు హాజరై.. మిగిలిన వాటిని నష్టపోవల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి నిరుద్యోగులకు ఇబ్బంది లేకుండా .. అన్ని పరీక్షలకు నిరుద్యోగులు హాజరయ్యే అవకాశం కల్పిస్తూ పరీక్షల తేదిలను మార్చాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మే 31 నుంచి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలు

### 2016 ముందు బ్యాచ్‌లకు అవకాశం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ పరీక్షలను మే 31 నుంచి నిర్వహించనున్నారు. 2016.. అంతకంటే ముందు బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు డిగ్రీ పరీక్షలను నిర్వహించనున్నట్టు వర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి(సీవోఈ) డాక్టర్ పి వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి మూడో సంవత్సరం పరీక్షలను మే 31 నుంచి జూన్ 5వరకు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలను జూన్ 7 నుంచి 14 వరకు.. మొదటి సంవత్సరం పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. పరీక్షలను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షలకు హాజరు కావాలనకునే విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఫీజులను మే 10లోపు చెల్లించాలని ప్రకటనలో పేర్కొన్నారు. యూనివర్సిటీ పోర్టల్‌లో వర్సిటీ అధికారి వెబ్‌సైట్లఓ నమోదు చేసుకోవాలన్నారు. ఫీజును టీఎస్, ఏపీ ఆన్‌లైన్ సెంటర్ల ద్వారా లేదా డెబిట్, క్రెడిట్ కార్డులతో మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని సూచించారు. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు వారి సంబంధిత అధ్యయన కేంద్రాల్లో లేదా విశ్వవిద్యాలయ కాల్ సెంటర్ నంబర్ 18005990101 లేదా హెల్ప్ డెస్క్ నంబర్ 7382929570 నంబర్లలో సంప్రదించాలని సీవోఈ వెంకటరమణ ప్రకటనలో స్పష్టం చేశారు.

## చీటింగ్ కేసులో 29యేళ్ల తరువాత పట్టుబడిన నేరగాళ్లు



సిఐడికి పట్టుబడిన నేరగాళ్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఉమ్మడి ఏపి హయాంలో కేరళలో ఓ గోల్‌మాల్ కంపెనీని ఏర్పాటు చేసి, దాని బ్రాంచ్ ఆఫీస్ హైదరాబాద్‌లో నెలకొల్పి అమాయకుల నుంచి 12 కోట్ల రూపాయలకు పైగా ఎఫ్‌డిలు తీసుకుని బిచాణా ఎత్తేసిన కేసుకు సంబంధించి 29 ఏళ్లుగా పరారీలో వున్న ఇద్ద రు నేరగాళ్లను సిఐడి అధికారులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిఐడి చీఫ్ మహేష్ భగవత్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. త్రివేంద్రం కేంద్రంగా 1987లో ట్రావెన్ కోర్ ఫైనాన్స్ అండ్ లీజింగ్ కంపెనీ ప్రారంభమై దాని శాఖలు అనేక చోట్ల వెలిశాయి. హైదరాబాద్‌లోనూ ఈ కంపెనీ శాఖ మొదలయ్యింది. ఇక్కడ 12.54 కోట్ల రూపాయల ఎఫ్‌డిలు వసూలు చేసి వేలాది మందిని ఈ కంపెనీ నిండా ముంచింది. ఈ కేసులో ని ందితులు అరెస్టు కాగా వీరిలో ఎంఎం టామీ (70), అతని భార్య షెర్లీ టామీ (67) కూడా వున్నారు. అయితే వీరిద్దరు బెయిలుపై విడుదలై ఆ తరువాత పత్తా లేకుండా పోయారు. దీనిపై ఆరా తీసిన సిఐడి అధికారులు వీరిద్దరిని కేరళలోని ఎర్నాకుళంలో అరెస్టు చేసి హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. వీరిని నాంపల్లి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు,

# ప్రీతి మృతిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలి

## హైకోర్టు ఆదేశం, తదుపరి విచారణ జూలై 28కి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన... పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి మృతి కేసు... హత్యనా లేక ఆత్మహత్యనా అనేది స్పష్టంగా తెలియడం లేదు. వరంగల్ సీపీ రంగనాథ్ ఆమెది ఆత్మహత్యే అని తేల్చి చెప్పినా సరే... దానిని హత్యగానే భావిస్తున్నారు మృతురాలి కుటుంబ సభ్యులు,బంధువులు. ఈ అనుమానాలపైనే తెలంగాణ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.మల్లయ్య హైకోర్టుకు లేఖ రాశారు. ఆ లేఖను హైకోర్టు సుమోటోగా ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా(పిల్)గా స్వీకరించి... విచారణను చేపట్టింది. ఆ విచారణలో వైద్య విద్యార్థి ప్రీతి మృతిపై కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

ఈ వ్యాజ్యంపై స్పందన తెలపాలని సిఎస్,వైద్యారోగ్య శాఖ ముఖ్యకార్యదర్శి,డీఎంఈ, వరంగల్ సీపీ, కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, అనస్థీషియా విభాగం అధిపతికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 28కి వాయిదా వేసింది. వరంగల్ కాకతీయ వైద్య కాలేజీ విద్యార్థిని ప్రీతి మృతిపై హత్య, ఎస్సీ,ఎస్టీ వేధింపుల చట్టం అభియోగాలపై కేసు నమోదు చేసి సిబిఐకి అప్పగించాలని లేఖలో కోరారు. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలన్నారు. కాలేజీ ప్రిన్సిపల్, అనస్థీషియా విభాగం అధిపతిని సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలని లేఖలో కోరారు. సకాలంలో చార్జిషీటు వేసి నిందితులకు మరణశిక్ష పడేలా చూడాలన్నారు. ప్రీతి కుటుంబానికి పది కోట్ల రూపాయల పరిహారం ఇప్పించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

**పాఠశాల రికార్డులు, టీసీల్లో కుల ప్రస్తావనపై హైకోర్టుకు లేఖ**

మరో వ్యవహారంలో పాఠశాల రికార్డులు,టీసీల్లో కుల ప్రస్తావనపై కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బిహెచ్‌ఈఎల్ రిటైర్డ్ మేనేజర్ ఎస్.నారాయణ రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా స్వీకరించి విచారణ జరిపింది.

ప్రవేశాల సమయంలోనే విద్యార్థుల కులం అడుగుతున్నారని, కొన్ని చోట్ల కుల ధ్రువీకరణ పత్రం కోసం డిమాండ్ చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. బడుల్లో కుల వివక్షను ప్రోత్సహించేలా ఉందని లేఖలో తెలిపారు. కావున పాఠశాల రికార్డులూ,టీసీల్లో కులం నమోదు చేయవద్దని ఆదేశించాలని కోరారు. దీనిపై స్పందన తెలపాలని సిఎస్,విద్యాశాఖ కార్యదర్శి,పాఠశాల విద్య డైరెక్టర్‌కు నోటీసులు ఇస్తూ... హైకోర్టు విచారణను జులై 21కి వాయిదా వేసింది.

## ఎర్లీబర్డ్ స్కీమ్‌కు మరో ఐదు రోజులే గడువు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** ఆస్తిపన్ను చెల్లింపు కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు శాతం రిబేట్ కల్పించిన నేపథ్యంలో మరో ఐదు రోజులే గడువు మిగిలి ఉందన్నారు. ఎర్లీబర్డ్ ఏప్రిల్ 1వ తేది నుంచి 30వ తేది వరకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసి పరిధిలో ఎర్లీబర్డ్ ఆస్తిపన్ను ఇంకా ఐదు రోజులే మిగిలి ఉన్నందున సత్వరమే పన్ను చెల్లించి ఐదు శాతం రిబేట్ పొందాలని, జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ఈనెల 30వ తేదిన సైతం సిటిజన్ సర్వీస్‌సెంటర్‌లు తెరిచి ఉంటాయన్నారు.

## హైదరాబాద్‌లో గాలివాన బీభత్సం

### ట్యాంక్‌బండ్‌లో తప్పిన పెనుప్రమాదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** నగరంలో ఉరుములు,మెరుపులతో వాన దంచికొట్టింది. రోడ్లపై నీరు నిలవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లాయి. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట,అమీర్‌పేట,ఎస్సార్‌నగర్, ఖైరతాబాద్‌లో వాన భారీ ఎత్తున కురిసింది. బొమ్మలరామారం, తుర్కపల్లిలో ఉరుములు,మెరుపులతో మోస్తరు వర్షం పడింది. ఎల్బీనగర్,హయత్‌నగర్ మార్గంలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈదురు గాలుల కారణంగా సిటీలోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వర్షం మరింత కురిసే అవకాశం ఉందని, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచించారు. ట్యాంక్‌బండ్‌లో పెను ప్రమాదం తప్పింది. భారీ వర్షానికి భాగమతి టూరిస్ట్ బోటు ట్యాంక్‌బండ్‌లో కొట్టుకుపోయింది. ఈ సమయంలో బోటులో 40 మంది పర్యాటకులున్నారు. అయితే, అప్రమత్తమైన సిబ్బంది వారిని కాపాడి, సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.

## బిజెపి నేతలారా రైతులకు అండగా ఉండండి

### పంట నష్టంపై వివరాలు సేకరించండి

### జిల్లా అధ్యక్షులు, కిసాన్ మోర్చా నేతలకు బండి సంజయ్ ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** వడగండ్ల వానతో రాష్ట్రంలో రైతులు పంట నష్టపోయి కోలుకోని విధంగా దెబ్బతిన్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బిజెపి నేతలతంతా రైతులకు అండగా నిలవాలని కోరారు. తక్షణమే బిజెపి నేతలంతా రైతులకు అండగా నిలువాలని కోరారు. అందులో భాగంగానే నేతలంతా దెబ్బతిన్న పొలాల వద్దకు వెళ్లి పంట నష్టం వివరాలను సేకరించాలన్నారు. ఆ వివరాలతో నివేదిక రూపొందించి, రైతులను ఆదుకోవాలని గురువారం జిల్లా కలెక్టర్‌లకు వినతి పత్రాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే స్పందనను బట్టి బిజెపి నాయకత్వం పెద్ద ఎత్తున ఆందోళనకు కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. మంగళవారం కురుస్తున్న వడగండ్ల వానలో రాష్ట్ర రైతాంగంపై కోలుకుని దెబ్బపడిందన్నారు. చేతికొచ్చిన పంట చాలాచోట్ల పూర్తిగా కొట్టుకుపోయాయి. అసలే దోమకాటుతో ఈ యేడాది రైతులు ఎకరానికి రూ.20వేల అదనపు పెట్టుబడి పెట్టి పంటను కాపాడుకుంటే వడగండ్ల వానతో చేతికొచ్చిన పంట నాశనమవ్వడంతో రైతులకు తీవ్ర కష్టాల్లో ఉన్నారన్నారు.

# యువతలో మతోన్మాద విషబీజాలు నాటుతోన్న బిజెపి

**ఉద్యోగాలిస్తామని చెప్పిన కేంద్రం.. ఇప్పుడు ఊడగొడుతోంది**

**మే 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో జాతీయ కార్యవర్గ సమావేశాలు**

**డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్**

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ(బీజేపీ) యువతలో మతోన్మాద విష బీజాలు నాటుతోందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ మండిపడింది. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చాక ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని.. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్న ఉద్యోగాలు తొలగిస్తోందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి వెంకటేష్ విమర్శించారు. ఉద్యోగాలను తొలగించడమే కాకుండా ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు యువతను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. పాఠ్యాంశాల నుంచి జాతీయ నాయకుల జీవిత చరిత్రలను తొలగించడం, డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం వంటి చర్యల ద్వారా విద్యార్థులను శాస్త్రీయ బావాలకు దూరం చేస్తోందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కేంద్రం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ వ్యవహరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై జాతీయస్థాయిలో చర్చించి భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించడానికి మే 26 నుంచి 28 వరకు హైదరాబాద్‌లో డివైఎఫ్ఐ జాతీయ కార్యవర్గ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ తెలిపారు.

## పంజాబ్ మాజీ సిఎం ప్రకాశ్‌సింగ్‌బాదల్ కన్నుమూత

**చండీగఢ్,ఏప్రిల్ 25:** పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, శిరోమణి అకాలీ దళ్(ఎస్ఎడి) అగ్రనేత ప్రకాశ్‌సింగ్ బాదల్(95) కన్నుమూశారు. కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన వారం రోజుల క్రితమే మొహాలీలోని ఫోర్టిస్ ఆస్పత్రిలో చేరారు. అక్కడే చికిత్స పొందుతూ మంగళ వారం రాత్రి తుదిశ్వాస విడిచారని ఆయన కుమారుడు, ఎస్ఎడి అధ్యక్షుడు సుఖ్‌బీర్‌సింగ్‌బాదల్ వెల్లడించారు. బుధవారం ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తామని సుఖ్‌బీర్‌సింగ్ తెలిపారు. ప్రకాశ్‌సింగ్‌బాదల్ 1927, డిసెంబర్ 8న పంజాబ్‌లోని అబుల్‌ఖురానా అనే గ్రామంలో జన్మించారు. ఐదుసార్లు పంజాబ్ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు.

**ప్రధాని మోడీ సంతాపం**

ప్రకాశ్‌సింగ్‌బాదల్ మృతి పట్ల ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. దేశ రాజకీయాల్లో బాదల్ ఓ గొప్ప వ్యక్తి, దేశానికి విశేష సేవలం దించిన గొప్ప రాజనీతిజ్ఞుడని ప్రధాని కొనియాడారు. బాదల్ మృతి వ్యక్తిగతంగా తనకు తీరని లోటని ప్రధాని తన సంతాప సందేశంలో తెలిపారు. బాదల్ కుటుంబసభ్యులకు ప్రధాని తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ప్రకాశ్‌సింగ్ బాదల్ మృతికి సిఎం కెసిఆర్ సంతాపం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** ప్రముఖ జాతీయ రాజకీయ వేత్త,పద్మ విభూషణ్,పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్‌సింగ్ బాదల్ మృతి పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం కెసిఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మోతేరా స్టేడియంలో రెచ్చిపోయిన గుజరాత్ టైటాన్స్

## 55 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ ఓటమి

**అహ్మదాబాద్, ఏప్రిల్ 25 :** ఐపిఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు మరోసారి రెచ్చిపోయారు. సొంతగడ్డపై మంగళవారం రాత్రి ముంబయి ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన గుజరాత్ టైటాన్స్ టీమ్ ఆరువికెట్ల నష్టానికి 207 పరుగులుచేసింది. ముంబయి ఇండియన్స్‌కు 208 పరుగుల లక్ష్యం విధించారు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన ముంబయి టీమ్ తమ బ్యాటింగ్‌లో పేలవమైన ప్రదర్శన చూపించింది. భారీ తేడాతో ఓటమి పాలయింది. రోహిత్‌శర్మ టీమ్ తొమ్మిది వికెట్ల నష్టానికి 152 పరుగులుమాత్రమే చేయగలిగింది. దీనితో గుజరాత్ టైటాన్స్ 55 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్ రెండింటా కూడా ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబయి ఇండియన్స్ ఘోరమైన వైఫల్యాలు ఎదుర్కొన్నది. ఇక గుజరాత్ టీమ్‌లో శుభమన్‌గిల్ 56 పరుగులుచేసాడు. 34 బంతుల్లో ఏడుఫోర్లు, ఒకసిక్స్‌తో అర్ధసెంచరీ మార్క్‌చేసాడు. డేవిడ్ మిల్లర్ 22 బంతుల్లో రెండుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 46 పరుగులుచేసాడు. అభినవ్ మనోహార్ 21 బంతుల్లో మూడుఫోర్లు, మూడు సిక్స్‌లతో 42 పరుగులునమోదుచేసాడు. చివరిలో బ్యాటర్లు మొత్తంఝుళిపించారు. సిక్సర్లు బాది స్కోరుబోర్డును పరుగులు పెట్టించారు. ముంబయి బౌలర్లలో చావ్లా రెండు వికెట్లు, అర్జున్ టెండూల్కర్, బెరండ్రాఫ్, రిలే మెరాడిత్, కుమార్ కార్తికేయ తలో వికెట్ పడేసారు. మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో ఇన్నింగ్స్‌ని స్టార్ట్‌చేసిన గుజరాత్‌కి ఫస్ట్‌లోనే సాహా నాలుగు పరుగులు చేసి వికెట్‌రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. అలాగే తర్వాత వచ్చిన కెప్టెన్ హార్ధిక్ పాండ్య 13, విజయ్‌శంకర్ 19 ఎక్కువస్కోర్లు చేయలేకపోయారు. కానీ గిల్ మాత్రం 12వ ఓవర్‌వరకూ క్రీజులో ఉండి గుజరాత్‌స్కోరుబోర్డును పరుగులుపెట్టించాడు. శుభమన్‌గిల్ ఔట్ అయిన తర్వాత అభినవ్‌మనోహార్, డేవిడ్ మిల్లర్‌జోడి స్లాగ్ ఓవర్లలోముంబయి బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. ఇద్దరూ పోటీపడి సిక్సర్లు కొట్టడంతో గుజరాత్ టీమ్ స్కోరుబోర్డు పరుగులు పెట్టింది.



చివరిలో రాహుల్ తెవాటియా కూడా ఐదు బంతుల్లో మూడు సిక్సర్లు కొట్టి 20 పరుగులుచేయడంతో గుజరాత్ 207 పరుగులు చేయగలిగింది. ఈసీజన్‌లో ఏడో మ్యాచ్ ఆడిన గుజరాత్‌కు ఇది ఐదో విజయం కాగా ముంబయి ఇండియన్స్‌కు నాలుగో ఓటమి. లక్ష్యఛేదనలో ముంబయి ఇండియన్స్‌కి తొలినుంచే ఎదురుదెబ్బలు తగులుతూ వచ్చాయి. కెప్టెన్ రోహిత్‌శర్మను రెండుపరుగులకే హార్ధిక్ పాండ్య సులువుగా ఔట్‌చేయగా ఓపెనర్ ఇషాన్‌కిషన్ 13, తిలక్‌వర్మ రెండు పరుగులకేరిమితంచేస్తూ రషీద్‌ఖాన్ బోల్తా కొట్టించాడు. ఆతనికి జంటగా బౌలింగ్‌చేసిన నూర్ అహ్మద్‌కూడా వరుస విరామాల్లో కామెరూన్‌గ్రీన్, రెండు టిమ్‌డేవిడ్, సూర్యకుమార్‌యాదవ్‌లను 23 పరుగులవద్ద ఔట్‌చేయడంతో ముంబయి ఇండియన్స్ 13 ఓవర్లు ముగిసేనాటికి ఆరువికెట్ల నష్టానికి 90 పరుగులుచేసింది. దీనితో ఓటమి ఖరారయింది. కానీ ఈదశలోనే నేహాల్ వధీర 21 బంతుల్లో 40 పరుగులుచేస్తే పియూష్‌చావ్లా 18 పరుగులుచేసి ముంబయి ఓటమి అంతరాన్ని తగ్గించేయత్నంచేసారు. అలాగే అర్జున్ టెండూల్కర్ 13పరుగులతో చివరిలో ఒక సిక్స్‌కొట్టి అభిమానులను అలరించాడు. కానీ ముంబయి 152పరుగులే చేయగలిగింది.

## ఢిల్లీ లిక్కర్ స్కాం.. సిసోడియా సహా నలుగురిపై సిబిఐ అనుబంధ ఛార్జిషీట్ దాఖలు

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో సిబిఐ అధికారులు మంగళవారం నాడు రౌస్ అవెన్యూ కోర్టులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా, హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటంట్లు అరుణ్ రామచంద్ర పిళ్లై, గోరంట్ల బుచ్చిబాబుతో పాటు ఢిల్లీకి చెందిన ప్రముఖ వ్యాపారి అమన్‌దీప్ దల్, అర్జున్ పాండేలపై సిబిఐ అధికారులు ఈ అనుబంధ ఛార్జిసీట్ దాఖలు చేశారు. గత ఏడాది నవంబర్ నెలలో ఈ కేసుకు సంబంధించి సిబిఐ మొదటి ఛార్జిషీట్‌ను దాఖలు చేయడం తెలిసిందే. మొదటి ఛార్జిషీట్ దాఖలు చేసిన తరువాతే సిబిఐ అధికారులు సిసోడియాను అరెస్టు చేయగా బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితను విచారించారు. కాగా సిబిఐ అధికారులు దాఖలు చేసిన అనుబంధ ఛార్జిషీట్‌లో సిసోడియా సహా నలుగురిపై మరిన్ని అభియోగాలు మోపారు.

**బెయిలు గడువు పొడిగించాలి: శరత్‌చంద్రారెడ్డి పిటిషన్**

ఇదిలావుండగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి మధ్యంతర బెయిలు పొందిన అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్‌చంద్రా రెడ్డి తన బెయిల్‌ను మరింత కాలం పొడిగించాలని కోకారు. ఈ మేరకు ఆయన రౌస్‌అవెన్యూ కోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు దీనిపై విచారణను ఈనెల 27కు వాయిదా వేసింది.

## మే, జూన్‌లలో పెళ్లి ముహుర్తాల హోరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 25:** మే, జూన్ నెలల్లో పెళ్లీల నిర్వహణకు మంచి ముహూర్తాలు ఉన్నాయి. మే నెలలో ఏకంగా 13 శుభప్రదమైన వివాహ తేదీలను అందజేస్తుంది. మే3, మే 6,మే 8,మే 9, మే 10, మే 11, మే 15,మే 16,మే 20,మే 21, మే22, మే 29, మే 30 తేదీలు పెళ్లిలకు శుభ ముహూర్తాలే. వేసవి(మేలో) వివాహ కార్యక్రమం కుదరకపోతే జూన్‌లో కూడా మంచి ముహూర్తాలు ఉన్నాయి. ఈ నెలలో 8 శుభప్రదమైన తెలుగు వివాహ తేదీలలో వివాహ కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు. జూన్1, జూన్3,జూన్ 5,జూన్ 6,జూన్ 7,జూన్ 11, జూన్ 12, జూన్ 23,జూన్ 26 తేదీలలో పెళ్లిలకు మంచి ముహుర్తాలు ఉన్నాయి. అయితే జూలై, ఆగస్టు,సెప్టెంబర్,అక్టోబర్‌లలో శుభప్రదమైన తెలుగు వివాహ తేదీలు లేవని సిద్దాంతులు చెబుతున్నారు. నవంబర్‌లో నాలుగు శుభప్రదమైన తెలుగు వివాహ తేదీలు ఉన్నాయి. నవంబర్ 23,నవంబర్ 27,నవంబర్ 28,నవంబర్ 29 తేదీలలో పెళ్లిలకు మంచి ముహుర్తాలు ఉన్నాయి. డిసెంబర్ 6,డిసెంబర్ 7,డిసెంబర్ 9,డిసెంబర్ 15 తేదీలలో పెళ్లిలకు మంచి ముహుర్తాలు ఉన్నాయి.

# విద్యుత్ సంస్థల్లో సమ్మె ప్రారంభం

≫ దిగారు. ఆర్టిజన్లకు ప్రాతినిధ్యం వహించే తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-82), ఇత్తెహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా సంఘాల ప్రతినిధులను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. ఆర్టిజన్ల సమ్మె కారణంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా హైదరాబాద్‌లోని ట్రాన్స్‌కో, జెన్‌కో ప్రధాన కార్యాలయం విద్యుత్ సౌధ, మింట్ కాంపౌండ్ వద్ద గల ఎస్పీడీసీఎల్, వరంగల్‌లోని ఎన్పీడీసీఎల్ కార్యాలయాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సమ్మె దృష్ట్యా సోమవారం అర్ధరాత్రి నుండే ఆర్టిజన్ సంఘాల నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయా సంస్థల యాజమాన్యలు ఎస్మా ప్రయోగిస్తామని హెచ్చరించినా వాటిని ఖాతరు చేయకుండా ఆర్టిజన్లు తమ డిమాండ్లను నెరవేర్చేంత వరకూ సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. విద్యుత్ సరఫరా అంతరాయాలను సమీక్షించే క్షేత్ర స్థాయి ఆర్టిజన్లు సమ్మె చేయడంతో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఏర్పడనుంది. ఇప్పటికే విద్యుత్ సంస్థల్లో సమ్మెను నిషేధిస్తూ ఎస్మా-1971 ప్రకారం తెలంగాణ సర్కార్ నోటిఫికేషన్ కూడా ఇచ్చింది. ఈ నేపథ్యంలో సమ్మెలో పాల్గొనే, సమ్మెకు ప్రేరేపించే వారిని సీఆర్‌పీసీ-1973, సెక్షన్ 107 ప్రకారం బైండోవర్ చేయాలని విద్యుత్ సంస్థల యాజమాన్యాలు తాజాగా ఆదేశాలు జారీ చేశాయి. దీంతో సమ్మె చేసేవారిని గుర్తించి వారిని విధుల్లో నుండి తొలగించి రిపోర్టు చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో దాదాపు 200 మంది ఆర్టిజన్లను తొలగిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. ఇదే సమయంలో సమ్మెకు దూరంగా ఉన్న ఉద్యోగులను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని డీజీపీని విద్యుత్ సంస్థల యాజమాన్యాలు కోరాయి. కాగా విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల కన్నా ఆర్టిజన్ల సంఖ్యే ఎక్కువగా ఉండటం విశేషం. విద్యుత్ సంస్థల్లో వీరి సంఖ్య దాదాపు 60 శాతానికి పైగా ఉన్నారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్)లో 10,200 మంది వరకూ ఉండగా, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్)లో 4,270 మంది, ట్రాన్స్‌కోలో 4,405 మంది, జెన్‌కోలో 3,650 మంది మొత్తంగా 22,525 మంది ఆర్టిజన్లు పనిచేస్తున్నారు.

**ప్రత్యమ్నాయ ఏర్పట్లలో యాజమాన్యాలు**

ఆర్టిజన్ల సమ్మె నేపథ్యంలో విద్యుత్ శాఖ ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టింది. గ్రేటర్ జోన్‌లో 2 వేలకు పైగా, రంగారెడ్డి, మేడ్చల్ జోన్లలో 3 వేలకు పైగా ఆర్టిజన్లు పనిచేస్తున్నారు. సమ్మె దృష్ట్యా డివిజన్లు, సబ్ డివిజన్ల స్థాయిలో నోడల్ అధికారులను నియమించారు. ఓ అండ్ ఎం సిబ్బందిని 33/11 కెవి సబ్ స్టేషన్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీసుల్లో నియమించడం, అవసరమైనప్పుడు స్కిల్డ్ కార్మికులను నియమించుకునే అధికారాలను నోడల్ అధికారులకు ఇచ్చారు. ప్రతీ విఉద్యత్ సబ్ స్టేషన్ వద్ద పోలీస్, విజిలెన్స్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఎన్డీఏపై వ్యతిరేకత లేదు

≫ దేశ ఆర్థిక వ్యవస్థ విజన్-2047... ప్రభుత్వ పాలసీలు.. జనాభా నిష్పత్తి-యువత పాత్ర,గుడ్ గవర్నెన్స్,ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయం-మద్దతు ధరలు,పేదరిక నిర్మూలన వంటి అంశాలపై చంద్రబాబు సమ్మిట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మోడీ ప్రభుత్వ విధానాలపై చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. ఎన్డీఏ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీఏ అభివృద్ధి విధానాలపై తమకు ఎలాంటి వ్యతిరేకత లేదని చంద్రబాబు వెల్లడించారు. గతంలో ప్రత్యేక హోదా సెంటిమెంట్ వల్లే ఎన్డీఏ నుంచి బయటికొచ్చినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఎన్డీయేకు మద్దతు ఇచ్చే అంశంపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయేలో భాగస్వామి అవుతారా అంటూ రిపబ్లిక్ టీవీ అడిగిన ప్రశ్నకు ఇట్స్ ఏ మేటరాఫ్ టైమ్ అంటూ సమాధానం ఇచ్చారు. దేశాభివృద్ధి వేరు... రాజకీయాలు వేరన్న ఆయన,పార్టీలు వేరైనా... విజన్ ఉన్న నేతలుగా ప్రధాని మోదీ,తాను మాట్లాడుకున్నామన్నారు. ప్రతి రాజకీయ పార్టీ దేశాభివృద్ధి కోసం పని చేయాలని స్పష్టం చేశారు. సంపద సృష్టి.. పేదరిక నిర్మూలన రెండూ ముఖ్యమని, సాంకేతికత తోనే ఈ రెండూ సాధ్యమని తేల్చి చెప్పారు. ప్రధాని ఏ ఆలోచనతో ఉన్నారో... తానూ అదే ఆలోచనతో ఉన్నానని, దేశాభివృద్ధి కోసం...తెలుగువాళ్ల కోసం తాను తన పరిధిలో పనిచేస్తున్నట్లు వివరించారు. ప్రధాని విజన్‌తో పూర్తిఈగా ఏకీభవిస్తున్నానన్న చంద్రబాబు, అభివృద్ధి విషయంలో ఆయన ఆలోచనలకు అనుగుణంగా తన పరిధి మేరకు కలిసి పనిచేయడానికి సిద్ధమని తెలిపారు. భారతదేశ బలమేంటో... ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచానికి చాటి చెబుతున్నారని ప్రశంసించారు. గతంలో కూడా తాను మోదీ పాలసీలను వ్యతిరేకించలేదని గుర్తు చేశారు.

**విజన్ 2020 హైదరాబాద్‌లో సాకారమైంది**

ప్రత్యేక హోదా సెంటిమెంటుగా మారిందని, దాని మీద మాత్రమే తాను అప్పట్లో పోరాడానని వెల్లడించారు. పేదరికం లేని సమాజంలో భాగంగా ప్రతి ఒక్కర్నీ ఎగువ మధ్య తరగతి కుటుంబ స్థాయికి చేర్చే ప్రయత్నం చేస్తానని తేల్చి చెప్పారు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పాలసీని రూపొందిస్తున్నామన్నారు. పేదరికంలో ఉన్న కుటుంబాల ఆర్థికాభివృద్ధి కోసం మెంటర్సును సిద్ధం చేయాలనే ఆలోచనతో ఉన్నామని వివరించారు. తాను విజన్ 2020 అంటే తనను 420 అంటూ విమర్శలు చేశారని,కానీ తన విజన్ 2020 హైదరాబాద్‌లో సాకారమైందన్నారు. సమాజం కోసం పని చేసే ముందు చూపుతో పని చేసే నేతలు ఎప్పుడూ విమర్శలు ఎదుర్కొంటూనే ఉంటారని చెప్పారు.

## కళ్లాల్లో క'న్నీళ్లు'!

≫ వర్షార్పణం అవ్వడంతో పాటు అరటి తోటల్లో గెలలు, మామిడి కాయలు రాలి పడడంతో రైతులు కోలుకునే పరిస్థితి కనపడడం లేదు.

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వడగళ్ల వాన బీభత్సం**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని చాలా ప్రాంతాల్లో వడగళ్ల వాన భీభత్సాన్ని సృష్టించింది. ఈ అకాల వర్షంతో వరి, మొక్కజొన్న, పత్తి, నువ్వుపంట, మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. నిర్మల్ జిల్లాలోని తానూర్, దిలావర్‌పూర్ మండలాల్లో వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు మండలంలో సుంకిడి, నందిగామ, కొత్తూరు, తలమడుగులతో పాటు బోథ్ నియోజకవర్గంలోని మొక్కజొన్న పత్తి, నువ్వుల పంటలకు తీవ్ర నష్టాన్ని కలిగించింది. పంటనష్టంతో పాటు ప్రాణనష్టం కూడా సంభవించింది. ఖానాపూర్ మండలంలోని రాజురా గ్రామ సమీపంలో మేకల కాపరి పాత కుంట మోహన్ అనే యువకుడు పిడుగుపాటుతో మరణించాడు. కడెం మండలంలో వడగండ్ల వాన వల్ల మామిడి తోటకు నష్టం వాటిల్లింది. నష్టాన్ని భరించే శక్తిలేకపోవడంతో రైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

**కరీంనగర్ జిల్లాలో కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన**

గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలకు జిల్లా రైతాంగం అతలాకుతలం అయింది. ఆరుగాలం శ్రమించిన రైతుకు వరి పంట చేతికి వచ్చే సమయంలో వరుణ దేవుడు ఆగ్రహించి నీటి పాలు చేశాడని గుండెలు ఆవిసేలా లబో దిబో అంటున్నారు. వరుస అకాల వర్షాలకు పంట కళ్ళ ముందే వర్షార్పణం అవడం చూస్తు కలత చెందుతున్నారు. మొక్కజొన్నతో బాటు కూరగాయ పంటలు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇక మామిడి రైతుల బాధ వర్ణనాతీతం. సోమవారం నాటికి పూర్తి స్థాయిలో సింగిల్ విండో, ఐకేపీ, డీసీఎంఎస్ కేంద్రాలు ప్రారంభం అయినప్పటికి కొనుగోలు ప్రక్రియ మాత్రం ఇంకా షురూ కాలేదు.

# బిసి కులాల జనగణన జరపాలి

- కులగణనతోనే రిజర్వేషన్లు పెరిగి న్యాయం జరుగుతుంది
- కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు
- ఇందిరాభవన్‌లో టిపిసిసి బిసి నాయకుల సమావేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** బిసి కులాల జనగణన జరపాలని, బిసి రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బిసి రిజర్వేషన్లు పెంచాలని రాహుల్‌గాంధీ మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఇందిరాభవన్‌లో టిపిసిసి బిసి నాయకుల సమావేశం జరిగింది. మాజీ పిసిసి అధ్యక్షులు, సీనియర్ నేత వి.హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీనియర్ నేతలు పొన్నాల లక్ష్మయ్య, నిరంజన్, సంగిశెట్టి జగదీష్, లక్ష్మణ్‌యాదవ్, రాజ్‌ఠాకూర్, నగేష్ ముదిరాజ్, నూతిశ్రీకాంత్, సునీతరావు, మెట్టుసాయికుమార్, శంకుల శ్రీకాంత్, కోట్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రధానమంత్రి అయిన తరువాత స్వయంగా తాను ఓబిసి అని ప్రకటించుకున్నారని, బిసిలకు న్యాయం జరుగుతుందని భావించాం కానీ బిసిలకు ఏమీ చేయలేదన్నారు. బిసి కులగణన జరిపితే జనాభ సంఖ్య పరంగా రిజర్వేషన్లు పెరిగి న్యాయం జరుగుతుందన్నారు. ఐఐటి, ఐఐఎంలలో ఓబిసి కోటా కావాలని, తాను ఐబిసి ఎంపిల కన్వీనర్‌గా మోడిని చాలా సార్లు కలిసానని అయినా స్పందించలేదన్నారు. ఐఐటి, ఐఐఎ లాంటి విద్యా సంస్థల్లో కూడా విద్యార్థులకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన సందర్భంగా దేశంలోని వివిధ ప్రజల సమస్యలను గమనించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే బిసి కులగణనపై ప్రధానికి లేఖ రాశారని, ఈ సందర్భంగా మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ గతంలో రాహుల్‌గాంధీ దేశంలోని కొంతమంది బిసి నాయకులను కలిసి బిసి సమస్యలపై మాట్లాడారని, గతంలో టిపిసిసి అధ్యక్షు డిగా సమయంలో 32 బిసిలకు అవకాశం ఇచ్చినట్లుగా గుర్తుచేశారు. సిఎం కెసిఆర్ హయాంలో బిసి కమిషన్ ఏర్పాటు చేసిన తరువాత వారు ఇచ్చిన రిపోర్టుపై ఎలాంటి చర్యలు తీఉకోలేదన్నారు.

టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ విహెచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశం ద్వారా ఒక ఏకగ్రీవ తీర్మానం చేసి రాహుల్‌గాంధీకి దన్యవాదాలు తెలుపుతూ అవకాశం ఉన్న ప్రతిచోట బిసి నాయకులకు అవకాశం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీకి దన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లో రాహుల్‌గాంధీ బిసిలకు ఇచ్చిన హామీలపై బిసిల సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం బిసి గర్జన సభకు ఏర్పాటు చేస్తామని సమావేశంలో తీర్మానం చేశారు.

# వైరల్ అవుతున్న ఉపాసన బేబీషవర్ ఫొటోలు

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్, ఎక్సలెంట్ లేడీ ఉపాసన కామినేని కొణిదెల మొదటి నుంచి అందరి మెప్పుపొందుతున్న ముచ్చటైన జంట.. ఆమె గురించి అతను ఎక్కడ మాట్లాడిన ఆప్యాయత కురిసినట్టు ఉంటుంది. మిస్టర్ సీఅంటూ అతని కోసం ఆమె ఎం చేసినా అద్భుతంగా అన్పిస్తుంది.. ఒకరికొకరు అర్ధంచేసుకుని, కలిసి మెలిసి ఉండాల్సిన దంపతులకు బెస్ట్ ఎంగ్జాంపుల్‌గా





అన్పిస్తుంటారు ఇద్దరూ..వారి మధ్య అన్యోన్యతకు మన దగ్గరివారేకాదు.. అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులు ఆనందించారు. ఆస్కార్‌కు రెడీ అవుతున్న ఈ దంపతుల మీద ఆ మధ్య వేనిటీ పెయిర్ ఓవీడియో రికార్డు చేసిన సంగతి తెలిసిందే.. కాగా ప్రస్తుతం గర్భవతి అయిన తన భార్యను రామ్ చరణ్ అపురూపంగా చూసుకుంటున్న తీరుపై రపశంసలు కురుస్తున్నాయి.. దుబాయ్‌లో జరిగిన సీమంతం ఫొటోలు కూడ వేగంగా వైరల్ అయ్యాయి.. అదొక్కఏకాదు ఆ తర్వాత కూడ అత్యంత సన్నిహితుల మధ్య హైదరాబాద్‌లో మరో రెండు వేడుకలు జరిగాయి.. ఒక వేడుకలో ఉపాసన పింక్ పిమ్మర్ వస్త్రాలంకరణతో మెరిసిపోయారు.. మరో చోట బ్లూ ఫ్రీ ఫ్లోయింగ్ డ్రెస్‌తో తళుక్కుమన్నారు.. రామ్‌చరణ్ తనకు నచ్చిన నలుగుపు రంగు దుస్తుల్లో ఒకచోట, వైట్ షర్ట్ విత్ స్మార్ట్ చినోస్‌తో మరోచోట స్మార్ట్‌గా కన్పించారు.. ఈ పార్టీలకు అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు.. పింకీ రెడ్డి, సానియామిర్జా, కనికా కపూర్, అల్లు అర్జున్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు కూడ ఈ వేడుకలో అలరించారు.. అలాగే కుటుంబసభ్యులు చిరంజీవి కొణిదెల, సురేఖ, చెల్లెళ్లు సుస్మిత, శ్రీజతోపాటు ఉపాసన తల్లి శోభన కామినేని, సంగీతారెడ్డి, సుస్మిత, శ్రీజ కూడ ఈ వేడుకలో పాల్పంచుకోవటంతో ఆనందంలో మునిగిపోయారు.

# 'మన్యం రాజు' టీజర్ లాంచ్

జీవన్ హీరోగా, బేబీ పరిణిక సోమ సుందరం బిఎం దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం మన్యం రాజు.. వాయుపుత్ర ఆర్ట్స్ బ్యానర్‌పై ఈచిత్రం నిర్మాణం పూర్తిచేసుకుంది.. రామానాయుడు ప్రివ్యూథియేటర్‌లో టీజర్‌ను సురేష్‌బాబు చేతులమీదుగా రిలీజ్ చేశారు. సురేష్‌బాబు మాట్లాడుతూ, ఈ టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.. సినిమా చూడాలి అనే కుతూహలాన్ని కల్గిస్తోందన్నారు. సినిమా కచ్చితంగా తెలుగులో సక్సెస్ కావాలని కోరుకుటున్నానని అన్నారు. సినిమా టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. హీరో సప్తగిరి మాట్లాడుతూ, టీజర్ చాలా బాగా



వచ్చిందన్నారు. ఈసినిమా మంచి విజయం సాధించాలన ఇకోరుకుంటున్నానని అన్నారు. హీరో జీవన్ మాట్లాడుతూ, సినిమా చాలా బాగా వచ్చిందన్నారు అందరికీ తప్పకుండా నచ్చుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన మేకర్స్‌కు కృతజ్ఞతలు అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సోమసుందరం బిఎం, ప్రొడ్యూసర్లు విజయ్‌బాబు, ప్రవీణ్, భీమాన్ అశోక్ తదితరులు మాట్లాడుతూ, మేం అనుకున్నట్టు సినిమా చాలా బాగా వచిచందన్నారు. జీవన్ కెరీర్‌లో మరొక మంచి చిత్రం అవుతుందన్నారు.. ఈ ఏడాది సమ్మర్‌లో రిలీజ్ కానుందని తెలిపారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. మేలో రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నామని అనఃఆనరు. కార్యక్రమంలో పరిపూర్ణానందస్వామి, ఎంవివి సత్యనారాయణ, సప్తగిరి ప్రసాద్, లయన్ వెంకట్, ప్రద్యుమ్న తదితరులు పాల్గొన్నారు.

# రిలీజ్‌కు సిద్ధమైన 'కల్యాణమస్తు'



శేఖర్ అయాన్ వర్మ, వైభవి రావ్ హీరో హీరోయిన్లుగా ఓ సాయి దర్శకత్వంలో చేస్తున్న సినిమా కల్యాణమస్తు.. ఇదివరకే ఈ లవ్ అండ్ యాక్షన్ చిత్రం నుంచి వచ్చిన ప్రతి కంటెంట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది.. ప్రస్తుతం ఈచిత్రం నుంచి వేసవి కాలం అనే పాటను రిలీజ్ చేశారు. అలరాజు లిరిక్స అందించారు. ఈపాటను యాజిన్ నజీర్, ఆదితి బావరాజు ఆలపించారు.. నీ జాతలో నీడల్లే ఉండనా కడదాకా.. కన్నీరు అన్నదే రానీక...వంటి చరణాలు ఆకట్టుకున్నాయి.. ఓ సాయి దర్శకత్వంలో రాబోతున్న ఈచిత్రాన్ని బోయపాటి రఘుబాబు నిర్మించారు. ఆర్ఆర్ ధ్రువన్ సంగీతం అందించారు. ఈ సినిమాకు మల్లికార్జున్ నరగాని సినిమాటోగ్రఫీ అంది స్తున్నా రు. మే 12న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.

# పొన్నియిన్ సెల్వన్2ను ఎంజాయ్ చేస్తారు: మణిరత్నం

ఇండియన్ ఏస్ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు లైకా ప్రొడక్షన్స్, మద్రాసు టాకీస్ బ్యానర్లపై సుభాస్కరన్, మణిరత్నం నిర్మించి భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్2.. గత ఏడాది విడుదలై ప్రేక్షకులతో పాటు విమర్శకుల అభినందనలు అందుకున్న పొన్నియిన్ సెల్వన్1కు ఇది కొనసాగింపు. చోళుల గురించి తెలియజేసే సినిమా ఇది. అద్భుతమైన విజువల్స్‌తో దీన్ని మణిరత్నం ఆవిష్కరించారు.. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. దిల్‌రాజు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఇపుడు మా బ్యానర్‌లోనే విడుదల చేస్తున్నామని తెలిపారు. మణిరత్నంగారు, సుభాస్కరన్ వంటి లెజెండ్రీ డైరెక్టర్, ప్రొడ్యూసర్ కలిసి చేసిన సినిమా అన్నారు.




అందరినీ ఆల్‌ది బెస్ట్ అన్నారు. ఎఆర్ రెహమాన్ సంగీతం అందించిన పిఎస్2 మ్యూజికల్‌గానూ సెన్సేషన్ క్రియేట్ చేస్తుందన్నారు. దర్శకుడు మణిరత్నం మాట్లాడుతూ, పొన్నియిన్ సెల్వన్ గురించి చెప్పాలంటే ముందు నిర్మాత సుభాస్కరన్ గారికి థాంక్స్ చెప్పాలన్నారు. ఆయన వల్లే ఈసినిమా చేయటానికి సాధ్యమైందన్నారు. అయితే దీన్ని రెండు భాగాలుగా చేయటానికి కారణం రాజమౌళి . అందుకు తనకు థాంక్స్ అన్నారు. బాహుబలి చిత్రాన్ని రెండు భాగాల్లో తను తీయకపోయింటే నేను పొన్నియిన్ సెల్వన్‌ను రెండు భాగాల్లో చిత్రీకరించకలేకపోయేవాడిని అన్నారు. ఈ విషయాన్ని రాజమౌళిగారికి కూడ చెప్పానని అన్నారు. తను ఇండస్ట్రీలో పెద్ద హిస్టరీ క్రియేట్ చేశాడని అన్నారు. జయం రవి, కార్తీ, విక్రమ్, ఐశ్వర్య రాయ్, త్రిష, శోభిత , ఐశ్వర్యలక్ష్మి , తోట తరణి శ్రీకర్ ప్రసాద్, రెహమాన్ సమా గొప్ప టీంతోపనిచేశానని అన్నారు. వారందరి సపోర్ట్‌వేల్ల ఈసినిమాను గొప్పగా చేయగలిగానని అన్నారు. కచ్చితంగా ఏప్రిల్ 28న థియేటర్లలో పిఎస్2ను ఎంజాయ్ చేస్తారని అన్నారు. కార్యక్రమంలో హీరో జయం రవి, ఐశ్వరర్యారాయ్, ఐశ్వర్యలక్ష్మి, శోభితా దూళిపాళ్ల, సుహాసిని మణిరత్నం, త్రిష, హీరో కార్తీ, చియాన్ విక్రమ్ ప్రసంగించారు.




# 'రామబాణం' నుంచి థర్డ్ సింగిల్



గోపీచంద్ , డైరెక్టర్ శ్రీనాథ్ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం రామబాణం.. హ్యాట్రిక్‌ని పూర్తిచేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చిది. సినిమాను ప్రమోట్ చేయటానికి మేకర్స్ స్ట్రాటజీలతో ముందుకు వెళ్తున్నారు.. మొదటి రెండు పాటలకు , ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా సోమవారం పీపుల్ మీడియా ఫ్యాక్టరీ గత బ్లాక్‌బస్టర్ ధమాకా హీరోయిన్ శ్రీలీల రామబాణం థర్డ్‌సింగిల్ లిరికల్ వీడియోను లాంచ్ చేశారు. మిక్కీ జే మేయర్ ఈ పాటను మెస్మరైజింగ్ ట్రాక్‌గా కంపోజ్ చేశారు. ఇటు మెలొడీ అటు బీట్ రెండింటినీ అద్భుతంగా బ్యాలెన్స్ చేస్తూ.. మళ్లీ మళ్ళీ వినాలన్పించేలా పాటను స్వర పరిచారు.. తను ఇష్టపడే అమ్మాయి అందంపై హీరో ప్రశంసలు కురిపించే పాటకు శ్రీమణి సాహిత్యం అందించారు.. కోల్‌కతా నేపథ్యంలో సాగే ఈ పాలో విజువల్స్ కూడ చాలా ఆహ్లాదకరంగా ఉన్నాయి.. గోపీచంద్, డింపుల్ హయతి అందంగా కన్పించారు.. దినేష్‌కుమార్ పాటకు కొరియోగ్రఫీ అందించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం మే 5న భారీస్థాయిలో విడుదల కానుంది.

# ప్రేక్షకులు కచ్చితంగా బ్లాక్‌బస్టర్ చేస్తారు: అక్కినేని నాగార్జున

యంగ్, డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ స్టైలిష్ స్పై యాక్షన్ ఎంటర్‌టైనర్‌ఏజెంట్.. ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. ఈసందర్భంగా వరంగల్‌లో మాసీవ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. అగ్ర హీరో అక్కినేని నాగార్జున ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తెలంగాణ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మేయర్ గుండు సుధారాణి, ఎంపి పసునూరి దయాకర్, ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా అక్కినేని నాగార్జున మాట్లాడుతూ, వరంగల్ పోరాటాలకు అడ్డా అన్నారు. వీరత్వానికి



ఇంటి పేరు అన్నారు. మా అందిరకీ మీరంటే పిచ్చి అన్నారు. తెలుగు సినిమా ప్రేక్షకులు చాలా గొప్పవాళ్లని సినిమాలంటే ప్రేమ చూపిస్తారని అన్నారు. ఒక కొత్త జోనర్‌తో ఒక మంచి సినిమా ఇస్తే దాన్ని బ్లాక్‌బస్టర్ చేసి తీరుతారని అన్నారు. ఇపుడు దర్శకుడు సురేందర్‌రెడ్డిగారు అనే కొత్త జోనర్‌తో ఒక చక్కటి సినిమా, థ్రిల్లింగ్ సినిమాతో మీకు ముందుకు వస్తున్నారని అన్నారు.. తాను ఈసినిమా చూడలేదని, కథ వినలేదని, ఇంట్లో అఖిల్ చెబుతుంటే వినేవాడిని అన్నారు.. బ్లాక్‌బస్టర్ అవ్వటానికి కావాల్సినఅన్ని ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయన్నారు. అనిల్ సుంకర ఎక్కడా వెనుకాడకుండా ఎంతో ఖర్చుపెట్టి ఈసినిమా తీశారని అన్నారు. అందరూ ఇందులో స్టన్నింగ్స్ విజువల్స్ చూస్తారని అన్నారు. సాక్షి బ్యూటిఫుల్ హీరోయిన్‌అని అన్నారు. తనకు చాలా మంచి భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. సూపర్‌స్టార్ మమ్ముట్టిగారు కథ ఒప్పుకుంటే అది మామూలుగా ఉండదని అన్నారు. హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, ఏజెంట్ రెండేళ్ల ప్రయాణం అన్నారు. నేను, సురేందర్‌రెడ్డిగారు కలిసినపుడు ఏదో క్రేజీ చేసేద్దామనుకున్నామని క్రేజీగానే చేశామన్నారు. ఏజెంట్ నాకు నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. అనిల్‌సుంకర గారు ఈచిత్రానికి బ్యాక్‌బోన్ అన్నారు. ఎంతగానో సపోర్ట్‌చేశారన్నారు. ఏప్రిల్ 28న థియేటర్లలో కలుద్దాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సురేందర్‌రెడ్డి, సాక్షి వైద్య, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,నిర్మాత అనిల్ సుంకర, డినో మోరియా తదితరులు మాట్లాడారు.

# ఇది ప్రేక్షకుల విజయం: 'విరూపాక్ష' సక్సెస్‌మీట్‌లో సాయిధరమ్‌తేజ్

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక.. సంయుక్తా మీనన్ కథానాయికగా నటించింది.. కార్తీక్ చందు దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బాపినీడు బి సమ్పణలో బివిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు. ఏప్రిల్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్ బస్టర్ విజయం అందుకుంది.. ఈసందర్భంగా తాజాగా సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు.. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, విరూపాక్ష సినిమా సక్సెస్



నాదో, మా టీమ్‌దో కాదని, మన ఆడియెన్స్‌ది అన్నారు. గత ఏడాది కొన్ని సినిమాలకు జనాలు రాలేదని, ఎందుకంటే వాళ్లు మాకు ఛాలెంజ్ విసిరారని, మేం థియేటర్లకు రావాలంటే అలాంటి సినిమాలు మీరు చేయండని చెప్పారన్నారు. ఆ ఛాలెంజ్‌కు అన్సరే విరూపాక్ష అన్నారు. దయచేసి అందరూ థియేటర్లకు వచ్చి సిఇమాచూడండని రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు.. ఈసినిమా మన ఫిల్మ్ ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ సక్సెస్ అన్నారు. సినిమాలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు థాంక్స్ అన్నారు. పాన్‌ఇండియాస్థాయిలో ఈచిత్రాన్ని తీసుకెళ్లటానికి ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ హీరోని సింగిల్ సిటింగ్‌లో ఓకే చేసిన దర్శకుడు కార్తీక్‌కు అభినందనలు అన్నారు. కార్యక్రమంలో గోపీచంద్ మలినేని,చిత్ర దర్శకుడు కార్తీక్ దండు, హీరోయిన్ సంయుక్తా మీనన్, సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్, సినిమాటోగ్రాఫర్ శ్యామ్ దత్, నటీనటులు సోనియా సింగ్, అజయ్, బ్రహ్మాజీ, రవికృష్ణ, కమల్ కామరాజు, సాయిచంద్, తదితరులు మాట్లాడుతూ, ఈచిత్రం సక్సెస్ పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# 'యూనివర్సిటీ' త్వరలో



టెన్త్ పరీక్ష పేపర్ లీకేజీలు, గ్రూప్-1,2 వంటి ఉద్యోగ పరీక్షల్లోనూ పేపరు లీకేజీలుఇలా అయితే విద్యార్థుల భవిష్యత్ ఏంకావాలి? నిరుద్యోగుల జీవితాలు ఏమైపోవాలి? లంబకోణాలు నేర్పిన వాళ్లేకుంభకోణాలు జేస్తూ ఉంటే రెక్కలు తెగిన జ్ఞానపావురాలు విలవిలకొట్టుకుంటూ ఊపిరాడక గింజ కుంటుంటే ఈ విద్యావ్యవస్థ, ఈ ఉద్యోగవ్యవస్థ నిర్వీర్యం కావాలా? కాకూడదు. మనది నిరుద్యోగభారతం కాదు.. ఉద్యోగభారతం కావాలి.. అనిచాలా చెప్పే చిత్రమే ఈ యూనివర్సిటీ.. ఈచిత్రానికి గద్దర్ పాటలు అందించారు..నిస్సార్, మోటపలుకులు రమేష్, వేల్పుల నారాయణ, గాయకులు గద్దర్, సాయిచరణ్, గోస్కుల రమేష్, పల్లె నరసింహం పాడారు.. ఆర్.నారాయణమూర్తి, నూతనతారాగణం నటించించారు. ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే, మాటలు, సంగీత, దర్శకత్వంతోపాటు నిర్మాతగా ఆర్ నారాయణమూర్తి వ్యవహరిస్తున్నారు.

# దీపావళి కానుకగా 'అయలాన్'



శివకార్తికేయన్, రకుల్‌ప్రీత్‌సింగ్ జంటగా రూపొందుతున్న పాన్‌ఇండియా సినిమా అయలాన్.. ఆర్.రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. కేజెఆర్ స్టూడియోస్, 24ఎఎం స్టూడియోస్ పతాకాలపై కోటపాడి జె.రాజేష్, ఆర్‌డి రాజా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆస్కార్ పురస్కార గ్రహీత లెజెండరీ సంగీత దర్శకుడు ఎఆర్ రెహమాన్ సంగీతంఅందిస్తున్నారు. అయలాన్ అంటే ఏలియన్ అని అర్ధం.. తాజాగాఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఇంతకు ముందు కొన్ని సైన్స్‌ఫిక్షన్ మూవీస్ వచ్చాయి.. అయితే ఇలాంటి ఎలియన్ ఓప్రధానపాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రాలేదు.. దీపావళి కానుకగా అయలాన్‌ను ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిల, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నట్టు నిర్మాత కోటపాడి జె.రాజేష్ తెలిపారు.. ఈఏడాది నవంబర్‌లో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.. అనంతరం ఆయన మాట్లాడుతూ మేం ఎంతో ప్రేమతో,మనసుపెట్టి చేసిన చిత్రమన్నారు.. ఈజర్నీలోమాకు కష్టాలు ఎదురైనప్పటికీ ధైర్యాన్ని కోల్పోలేదన్నారు. పట్టుదలతోసినిమా చేశామన్నారు. ఇపుడు విడుదల తేదీని అనౌన్స్ చేయటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతో మద్దతు ఇస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు.. వారి అంచనాలకు మించి ఉంటుందన్నారు.. ఇషా కొప్పికన్, ఈసినిమాలో ప్రధాన పాత్ర పోషించినట్టు తెలిపారు. నీరవ్‌షా అయలాన్‌కు వర్క్‌చేశారన్నారు.

# చర్మంపై ముడుతలకు కారణాలు ..



చిన్న వయసులో ఉన్నా కొంతమంది ముఖం ముడతలు పడి ఉంటుంది. దీనివల్ల వారు పెద్ద వయసువారిలా కనిపిస్తుంటారు. ముఖం పైన ముడతలు రావడానికి కలుష్యం ఒత్తిడి, పోషకాహార లోపం ఇలా ఏదైనా కారణం కావచ్చు. వీటికి తోడు దైనందిన జీవితంలో మనం చేసే కొన్ని చిన్న చిన్న పొరపాట్లు కూడా ముడతలు రావడానికి కారణమవుతాయంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మనం చేసే ఆ చిన్న పొరపాట్లేమిటో, వాటిని అధికగమించాలో తెలుసుకుందాం..

**మోతాదుకు మించి వద్దు...**




చక్కెర ఎక్కువగా తీసుకోవడం కూడా చర్మం ముడతలు పడడానికి కారణ మవుతుంటుంది. రోజూ తగినంత మోతాదులో చక్కెరను ఆహారంలో భాగం చేసుకోవడం అవసరమే. అయితే మోతాదుకు మించి చక్కెరను తీసుకోవడం వల్ల శరీరంలో గ్లైకేషన్ అనే ప్రక్రియ మొదలవుతుంది. ఫలితంగా చర్మం మృదుత్వాన్ని కోల్పోయి ముడతలు పడడం ప్రారంభిస్తుంది.

**ఒక పక్కనే నిద్రపోతున్నారా ?** ఒక్కోసారి నిద్రపోయే విధానం కూడా చర్మం ముడతలు పడడానికి కారణం కావచ్చు. చాలామందికి ఒక పక్కకే తిరిగి నిద్రపోయే అలవాటు ఉంటుంది. ఇలా రోజూ ఒకే దిశలో నిద్రపోవడం వల్ల ఆ వైపు ఉన్న చర్మం మృదుత్వాన్ని కోల్పోతుంది. చాలా మంది చెంపలను దిండుకు ఆనించి నిద్రపోతుంటారు. అలా కాకుండా తలను ఆన్చి నిద్రపోవాలి.



ఎందుకంటే తలగడ వల్ల ముఖ చర్మం ఒత్తిడికి గురై ముడతలు పడే అవకాశం ఉంటుంది.

**వాటిని పూర్తిగా దూరం పెట్టద్దు..** చర్మం అందంగా, మృదువుగా కనిపించడానికి తగు పరిమాణంలో కొవ్వులు కూడా అవసరమే. అయితే చాలామంది లావవుతామన్న భయంతో కొవ్వు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటారు. ఫలితంగా వీటి ద్వారా లభించే ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అందవు. ఈ ఆమ్లాలు చర్మం యవ్వనంగా ఉండేందుకు దోహదపడతాయి. అంతేకాదు.. ఇవి మెదడు చురుగ్గా పని చేయడానికి కూడా తోడ్పడతాయి. అలాగే గుండెను కూడా పదిలంగా



కాపాడతాయి. అందుకే కొవ్వు పదార్థాలను కూడా అవసరమైన మేరకు ఆహారంలో చేర్చుకోవాలి.

**బ్రాండ్ ఒక్కటే సరిపోదు. ..**

చాలామంది సబ్బును బ్రాండ్‌ని బట్టి ఉపయోగిస్తుంటారు. అంతేతప్ప ఆ సబ్బు చర్మానికి సరిపడుతుందా లేదా అని ఆలోచించరు. ఇలా చేయడం వల్ల కూడా ఒక్కోసారి చర్మం ముడతలు పడే అవకాశం ఉంటుంది. కొన్ని రకాల సబ్బులను ఉపయోగించడం వల్ల చర్మం పొడిబారినట్లుగా తయారవుతుంది. అందుకే శరీరతత్వానికి సరిపోయే సబ్బును ఎంచుకోవాలి. ఈ విషయంలో అవసరమైతే సౌందర్య నిపుణులను సంప్రదించడం మంచిది. ❑

# సమాజానికి ఎదురు నిలిచి..



మోసమంటే తెలియని అమాయకత్వం ఆమెను వేశ్యా గృహానికి విక్రయించేలా చేసింది. తప్పించుకొని ఇంటికి చేరుకుంటే ఊరంతా వెలేసింది. ఆ బాధ తనది మాత్రమే కాదు. మరెందరిదో అని అర్థమైన ఆమె అలాంటివారికి బాసటగా నిలవాలనుకుంది. సమాజానికి ఎదురు నిలిచి, అన్నీ కోల్పోయామని కుంగుబాటుకు గురవుతున్న వాళ్లకి భరోసా అవుతోన్న నసీమా బెయిన్ స్ఫూర్తి కథనమిది!

నసీమాది పశ్చిమ్‌బంగలోని మస్లందపూర్ గ్రామం. పేద కుటుంబమైనా బాల్యమంతా సంతోషంగా గడిచింది. అప్పుడామెకు 13 ఏళ్లు. ఊరంతా పండగ సందట్లో అండగా.. అదే గ్రామానికి చెందిన వ్యక్తి నసీమాను కారులో తిరుగుదా మంటూ షికారుకు పిలిచాడు. సరదాపడి స్నేహితురాలతో బయలుచేరింది. మమ్మల్ని తీసుకెళ్లిన వ్యక్తి ఒకచోట కారు ఆపించి, ఇప్పుడే వస్తానని డ్రైవరుకు అప్పజెప్పి వెళ్లాడు. చీకటి పడినా రాలేదు. అమ్మానాన్న తిడతారనే భయంతో ఏడుస్తుంటే ఇంటికి వెళదామని డ్రైవరు కారెక్కించాడు. ఆ తర్వాత ఏం జరిగిందో తెలీదు. మెలకువ వచ్చేసరికి ఓ ఇంట్లో ఉన్నాం. వారి భాష అర్థంకాదు. బిహార్‌లో ఉన్నామని, ఆవ్యక్తి మా ఇద్దరినీ అమ్మేశాడని తెలిసి మెదడు మొద్దుబారింది. తేరుకున్నాక ఇంటికెళతామని వాళ్ల కాళ్లపై పడి ప్రాధేయపడినా, ఏడ్చినా కనికరించలేదు. బాగా కొట్టి గదిలో బంధించారు. వాళ్లు చెప్పింది చేస్తామని ఒప్పుకొనేంతవరకు కనీసం నీళ్లు కూడా ఇవ్వలేదని చెబుతారు నసీమా.

**ఇంటికే....**

విటులెదుట డ్యాన్స్ చేయడం మా పని. నిత్యం మాపై నిఘా ఉండేది. దాంతో తప్పించుకుంటామనే ఆశ పోయింది. ఓసారి ప్రొఫెసర్ ఇంటికి పనికి పంపించారు. ఆయన్ని చూస్తే సాయం చేస్తాడనిపించింది. మా కష్టాన్ని చెప్పుకొన్నా. ఆయన మా వాళ్ల నెంబరు తీసుకొని సమాచారం అందించారు. ఇది తెలిసిన దుండగులు మమ్మల్ని మరోచోటకు తరలించారు. చీకటి గదిలో ఎన్ని వారాలు గడిచాయో తెలీదు. ఓ రోజు పోలీసులు మమ్మల్ని ట్రాక్ చేసి రక్షించారు. స్టేషన్‌లో తీవ్రంగా అవమానించి మరీ ఊరికి పంపించారు. ఇంటికెళ్తే అమ్మానాన్న దగ్గరకు తీసుకున్నా.. సమాజం మాత్రం వెలేసింది. అందరూ నన్ను నిదితురాలిగా చూసేవారు. తీవ్ర కుంగుబాటుతో 5 ఏళ్లు ఇంటికే పరిమితమయ్యా. నన్ను ఆ బాధ నుంచి బయటకు తీసుకురావడానికి ఇంట్లో వాళ్లు ఓ ఎన్జీవోకు కౌన్సెలింగ్‌కుతీసుకెళ్లారంటారీమె.




**సాయం....** ఆ ఎన్జీవోకు తనలాంటివారు ఎందరో రావడం నసీమా చూశారు. వారి కష్టాలన్నీ విన్నాక.. నెమ్మదిగా కుంఉబాటు నుంచి బయటపడ్డారీమె. వాళ్లకి సాయం చేయాలనుకొని 2016లో ఉత్థాన్ కలెక్టివ్ స్థాపించారు. ఎన్జీవో సాయంతో అక్కడికొచ్చే బాధితులంద రికీ తానే కౌన్సెలింగ్ ఇవ్వడం ప్రారంభించారు. 'బలవంతంగా వేశ్యా వృత్తిలోకి వెళ్లి, వేధింపులకు గురైన అబలలెందరో రక్షించిన తర్వాత కూడా ఇంటిని వీడి బయటకు రాలేకపోతున్నారు. చేయని తప్పుకి సమాజం విధిస్తున్న శిక్షకు గురవుతున్నారు. వారికి సాయమందించడానికి 2019లో 'ఇండియన్ లీడర్స్ ఫోరం అగైనెస్ట్ ట్రాఫికింగ్ (ఐఎల్‌ఎఫ్ఎటి)' ప్రారంభించా. బాధితులు సభ్యులుగా చేరొచ్చు. కౌన్సెలింగ్ ఉంటుంది. వీరిలో కొందరిని కుటుంబం, మరికొందరిని సమాజం వెలేస్తున్నాయి. అటువంటివారికి నీడతోపాటు స్వయ ఉపాధి పొందేలా శిక్షణనిప్పిస్తున్నాం. చదువులో ప్రోత్సహిస్తున్నాం. ఆర్థిక స్వావలంబనతో వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. 9 రాష్ట్రాల నుంచి 4,500మంది ఇందులో సభ్యుల య్యారు. వీరికి ప్రభుత్వం నుంచి ఆర్థిక చేయూతనిచ్చే దిశగా కోర్టు ద్వారా కృషి చేస్తున్నా. పలు ఎన్జీవోలు మా విధానాలను అనుసరి స్తోంటే గర్వంగా ఉంది అంటారు నసీమా. ❑

# కొత్త టెక్నాలజీలను నేర్చుకోవాలి..

ఈ తరం గ్రాడ్యుయేట్లకు కోర్సులో భాగంగా బలమైన ఐటీ నైపుణ్యాలు ఉండాలని సంస్థలు ఆశిస్తున్నాయి. అబ్బాయిలతో పోలిస్తే అమ్మాయిలు టెక్నాలజీ పరంగా తక్కువ శక్తి కనబరుస్తారని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. అది కెరియర్‌లో వెనకబడేలా చేయొచ్చు. కాబట్టి కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండాలి.



విద్యానేపథ్యం మేథ్స్, సైన్స్, ఆర్ట్స్.. ఎంచుకున్నదేదైనా, పనిచేయబోయే రంగంతో సంబంధం లేకుండా కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. కాబట్టి, అమ్మాయిలు గ్రాడ్యుయేషన్ దశలోనే వీటిపై దృష్టిపెట్టాలి. వాటిని చెప్పే విధానమూ ఇక్కడ ప్రధానమే. చాలా వరకూ రెజ్యూమెలో కంప్యూటర్ స్కిల్స్.. అని చెప్పి ప్రాథమిక నైపుణ్యాల జాబితాను రాసేస్తుంటారు. అలాకాకుండా ఉదాహరణలతో చెబితే ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుంది. ఉదాహరణకు 'ఫలానా ప్రాజెక్టు చేస్తున్నప్పుడు సమస్య ఎదురైంది. దాన్ని పరిష్కరించడంలో భాగంగా సాఫ్ట్‌వేర్/ యాప్‌ను ఎలా ఉపయోగించాలో నేర్చుకున్నా'.. ఇలా రాసుకోవచ్చు. కంప్యూటర్, ఐటి నైపుణ్యాల్లో ఏ అంశాలైనా తెలియనపుడు నేర్చుకోవడానికి ఆసక్తి చూపడం మిమ్మల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. ఇది మీలోని కొత్తదనాన్ని స్వాగతించే తీరును బయట పెడుతుంది. సంస్థలు ఇలాంటివాళ్లకే ప్రాధాన్యమిస్తాయి కూడా.

**అలా కాకుండా..** 'స్నేహితులతో చాట్ చేయడానికీ లేదా నా స్నేహితులను చూసి నేను ప్రయత్నించా' వంటి సమాధానాలను చెప్పకూడదు. మీ కంప్యూటర్ ప్రాథమిక అవసం సోషల్ మీడియా కోసమే అన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చినవారవుతారు. అది మీపై ప్రతికూల అభిప్రాయాన్నీ ఏర్పరుస్తుంది. రెజ్యూమెలోనూ ఆసక్తుల్లో సోషలైజింగ్ వంటివి చేర్చొద్దు. వీటిని మెరుగుపరచుకోవడానికి బ్లాగును రూపొందించుకోవడం, వెబ్‌సైట్, ప్రోగ్రామ్ లాంగ్వేజీలకు సంబంధించిన ప్రాథమికాంశాలను నేర్చుకోవడం వంటివి చేయొచ్చు. వెబ్ లాగ్స్‌నూ ప్రయత్నిం చొచ్చు. మీరెంచు కున్న అంశాన్ని బట్టి వ్యాపార సంబంధ అవగాహనకూ ఇవి తోడ్పడ తాయి. ❑

**చెలి చిట్కా**

కూరగాయలు ఉడికించాక రంగు కోల్పోకుండా ఉండాలంటే నీళ్లలో చిటికెడు పసుపు, చెంచా ఆలివ్ నూనె జోడిస్తే సరిపోతుంది.



# పిల్లలకు ఆరోగ్య శక్తినివ్వండి ..

ఇరుగు పొరుగు పిల్లలంతా ఉత్సాహంగా కనిపిస్తుంటే తన పిల్లలు మాత్రం నిత్యం అనారోగ్యంగా ఉండటం కొంతమంది అమ్మలకు అర్థంకాదు. పోషకాహారాన్నిస్తున్నా ఎందుకిలా అవుతున్నారో తెలియడంలేదామెకు. తరచూ అనారోగ్యానికి పిల్లలు గురికావడానికి కారణాలెన్నో అంటున్నారు నిపుణులు.




వాతావరణం మారినప్పుడల్లా రకరకాల ఇన్‌ఫెక్షన్లు సోకుతుంటాయి. వీటిని తట్టుకొనేలా పిల్లల్లో బాల్యం నుంచి పోషకాహారం అందించడం, పరిశుభ్రత అలవరచడంతో వ్యాధినిరోధక శక్తిని పెంచొచ్చు. జలుబు, దగ్గు, జ్వరం వంటివి పిల్లలకు తేలికగా ఇతరుల నుంచి వచ్చే అవకాశం ఉంటుంది. వీటిని కూడా చిన్నారుల దరిదాపులకు రాకుండా చేయాలంటే వారిలో వ్యాధితో పోరాడే శక్తిని నింపాలి. ఇందుకోసం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. లేందంటే తరచూ పిల్లలు అనారోగ్యాలకు గురవుతూనే ఉంటారు.

**పాటించాలి..** పిల్లల్లో ఈ అనారోగ్యాలకు జీవనశైలి ప్రధానకారణమంటున్నారు నిపుణులు. ఆహారపుటలవాట్లు, నిద్రావేళలు వంటివన్నీ వారి ఆరోగ్యానికి అనుసంధానమై ఉంటాయి. బయటి ఆహారంపై ఆసక్తి, ఎక్కువగా గ్యాడ్జెట్ల వినియోగం, టివి ముందు గంటలతరబడి సమయం వెచ్చించడం, క్రీడలకు ప్రాధాన్యతనివ్వక శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి వంటివన్నీ చిన్నారులను బలహీనులుగా మారుస్తాయి. ఇలాకాకుండా ఉండాలంటే ఆహారం, నిద్ర వేళల్లో సమయపాలన పాటించేలా చేయాలి. అప్పుడే వారిలో జీవక్రియలు సవ్యంగా సాగుతాయి. అవయవాలన్నీ ఆయా సమయానికి తగినట్లు పనితీరును మెరుగుపరుచు కుంటాయి. దీంతో వ్యాధినిరోధక శక్తి పెంపొంది, తరచూ అనారోగ్యాలు వారిపై దాడి చేయలేవు.

**అలవాటుగా...** తోటివారితో ఆడుకోవడానికి పిల్లలను ప్రోత్సహించాలి. దగ్గర్లోని ఈత కొలనులో శిక్షణ, లేదా బ్యాట్‌మెంటన్, క్రికెట్ క్లబ్స్‌లో చేర్చడం మంచిది. సైక్లింగ్ అలవాటుగా మార్చాలి. ఒకేచోట కూర్చొని ఉండటం అనారోగ్యమని చెప్పాలి. అప్పుడు కండరాల కదలికతో జీర్ణాశయం పనితీరు మెరుగుపడి, చిన్నారులకు ఆకలి వేస్తుంది. దీంతో ఆహారం తీసుకోవడంలో ఆసక్తి చూపిస్తారు. పోషకవిలువలున్న కూరగాయలపై అవగాహన పెంచడం, వాటినెలా తీసుకోవడంలో ఆసక్తి చూపిస్తారు. పోషకవిలువలున్న కూరగాయలపై అవగాహన పెంచడం, వాటినెలా వండుతారో దగ్గరుండి చూపించడం వంటివి చేస్తే వాటిని తీసుకోవా లనే ఆసక్తి పెరుగుతుంది. వ్యవసాయమెలా చేస్తారు. కూరగాయలు, ఆకుకూరల పెంపకాన్ని వీలున్నప్పుడు తీసుకెళ్లి చూపించ గలిగితే మరీ మంచిది. అలాగే కంటినిండా నిద్రపోవడాన్ని ప్రోత్సహిస్తూ, కథలు చెప్పడంతో పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. ❑

# తమలపాకు లడ్డూ



కావలసినవి : తమలపాకులు-20 (శుభ్రంగా కడిగి, కాడలు తుంచి పెట్టుకోవాలి), శనగపిండి-250 గ్రాములు, బేకింగ్ సోడా-కొద్దిగా, జీడిపప్పు, కిస్మిస్-కొన్ని (నేతిలో వేయించుకోవాలి), పంచదార-400 గ్రాములు, నూనె-డీప్‌ఫ్రైకి సరిపడా, ఫుడ్ కలర్-కొద్దిగా (గ్రీన్).

**తయారీ :** ముందుగా తమలపాకుల్లో నీళ్లు పోసుకుని, మిక్సీ పట్టుకుని పలుచటి క్లాత్‌లో వేసుకుని రసం మాత్రమే ఒక బౌల్లోకి తీసుకోవాలి.

- అనంతరం శనగపిండిలో బేకింగ్ సోడా, తమలపాకు రసం వేసుకుని.. హ్యాండ్ బ్లండర్‌తో బాగా కలుపుకోవాలి.
- కొద్దిగా గ్రీన్ ఫుడ్ కలర్ వేసుకుని.. మరికాస్త నీళ్ల పోసుకుని పలుచగా చేసుకోవాలి.
- తర్వాత కళాయిలో నూనె వేడి చేసుకుని.. అందులో జల్లెడ సాయంతో తమలపాకు మిశ్రమాన్ని వేసుకుంటూ చిన్న బూందీలా వేయించుకోవాలి.
- ఆ తర్వాత పంచదార పాకం పెట్టుకుని అందులో కూడా కొద్దిగా ఫుడ్ కలర్ కలుపుకుని తీగపాకం మొదలయ్యే సమయంలో తమలపాకు బూందీని వేసుకుంటూ బాగా కలపాలి.
- జీడిపప్పు, కిస్మస్‌లను అందులో వేసుకుని దగ్గర పడేదాకా చిన్న మంట మీద ఉడకనిచ్చి స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. కాస్త చల్లారాక లడ్డూల్లా చేసుకోవాలి. ❑

# వ్యాయామం తర్వాత తాగేయండి ..



వ్యాయామంలో బోలెడు కెలోరీలు కరిగిపోతా యి. ఒళ్లంతా అలసి పోతుంది. అందుకే పూర్తయ్యాక కాస్త నీరసంగా అనిపిస్తుంది. ఒక్కోసారి వెంటనే మరో పని చేయాలనీ అనిపించదు. తక్షణ శక్తి కావాలా? వీటిని తాగేయండి.

**చాక్లెట్ మిల్క్...** చాలామంది అమ్మాయిలు చీట్ డేలో ఇది తప్పనిసరి. అలాంటిది కష్టపడి కెలోరీలు తగ్గించుకున్నాక దీన్ని తాగమటారేంటి అంటారా? వ్యాయామం తర్వాత దీన్ని తీసుకుంటే తక్షణ శక్తి ఖాయమంటోంది ఓ అధ్యయనం అదనంగా దీనిలోని కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్ ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి.

స్మూతీలు. పండ్లు, కూరగాయలతో చేసిన స్మూతీల్లో పోషకాలు పుష్కలం. శక్తి త్వరగా పుంజుకునేలా చేస్తాయివి. వాటికి కాస్త నట్ బటర్‌నీ జోడించుకుంటే ఎముకలకూ దృఢత్వం.

**గ్రీన్ టీ..** ఉదయం నిద్ర లేవగానే దీన్ని తీసుకునే వారు చాలామందే! కానీ వ్యాయామం తర్వాత తీసుకొని చూడండి. దీనిలో అధిక మోతాదులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఇన్‌ఫ్లమేషన్‌ని దరిచేరనీయవు. కొద్ది మొత్తంలో ఉండే కెఫిన్ సహజంగానే శక్తినిస్తుంది.

**కొబ్బరినీళ్లు..** వ్యాయాను సమయంలో చెమట రూపంలో నీరంతా బయటకు పోతుంది. డీహైడ్రేషన్‌ను తప్పించడంలో వీటిలోని ఎలక్ట్రోలైట్స్ సాయపడతాయి. కెలోరీలు తక్కువ. శరీరానికి తోడ్పడే పొటాషియం, మెగ్నీషియం వంటి మినరల్స్ ఎక్కువ. శక్తిని కూడగడుతూనే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలూ అందిస్తాయి. ❑

# స్వామి అయ్యప్ప

ఆధ్యాత్మికం

నిత్య పూజాక్రమంలో గాని, దేవాలయానికి వెళ్లిగాని అయ్యప్పను దర్శించుకోవడం ద్వారా గాని అయ్యప్పను పూజించడం సాధారణంగా ఇతర దేవుళ్ల పూజలాగానే ఉంటుంది. అయితే దీక్ష తీసుకొని అయ్యప్ప దర్శనం కోసం వెళ్ళడానికి కఠినమైన నియమాలను అనుసరిస్తూ ప్రతిదినమూ చేసే భజన పూజాది కార్యక్రమాలలో కొంత వైశిష్ట్యం కనిపిస్తుంది.



**దీక్ష, మాల, నియమాలు :** భక్తులు కార్తీకమాసం నుండి దాదాపు మార్గశిర పుష్య మాసాల వరకు దృఢమైన నియమాలను అచరిస్తూ ఉంటారు. ఐహికమైన సౌఖ్యాలను పరిత్యజించడం, మద్య, మాంస ధూపమసానాది వ్యవసనాలకు దూరంగా ఉండడం, స్వామి చింతనలో స్వామి భక్తులతో సమయం గడపడం, సాత్విక జీవనం అవలంభించడం ఈ దీక్షలో ముఖ్య లక్షణాలు. వీరి దినచర్య తెల్లవారు ఝామున లేచి చన్నీటి స్నానం చేయడంతో మొదలవుతుంది. నల్లని వస్త్రాలు, తులసిమాల, నుదుట విభూదిపై గంధం బొట్టు ధరిస్తారు. దినంలో అధికభాగం పూజ భజనాది కార్యక్రమాలలో గడుపుతారు. కటికలనేల మీద పడుకొంటారు. అందరినీ 'స్వామి' అని సంబోధిస్తారు. దుర్భాషణాలకు దూరంగా ఉంటారు. ఇలా ఒక మండలం (41 రోజులు) పాటు నియమాలతో గడుపుతారు. ఇలా అయ్యప్పస్వామి దీక్షకు ఒక స్పష్టమైన, కొంత క్లిష్టమైన విధానం రూపుదిద్దుకొంది. దీక్ష తీసుకోవాలనుకొనే భక్తుడు గురుస్వామి (ఆరుసార్లు మాల వేసిన సీనియర్ స్వామి) వద్ద నుండి ఉపదేశంతో మాలను ధరిస్తాడు. మాలాధారణ అనంతరం తన మనస్సునూ, శరీరాన్ని భగవంతునికి అంకితం చేయాలి. అందరినీ భగవంతుని రూపాలుగా భావించాలి. అయ్యప్ప శరణు ఘోషను విడువకూడదు, నిత్యం భజన కార్య క్రమంలో పాల్గొనాలి. ❑

# అపార్టుమెంట్ బాల్కనీ తోట..

పూలమొక్కలు, క్రోటన్స్ తదితర ఇండోర్ మొక్కలే కాదు, తాజా ఆకుకూరలు, కూరగాయలనూ అపార్టుమెంట్ బాల్కనీలో పెంచొచ్చు అంటున్నారు వ్యవసాయ నిపుణులు. తోట పెంపకంపై ఆసక్తి ఉన్న వారు స్థలా భావంతో నిరాశ చెంద కుండా ప్రత్యేక పద్ధతులను అనుసరిస్తే చాలంటున్నారు.

**ఎంపిక చేద్దామా..**

బాల్కనీ ఉన్నప్పుడు స్థలా భావం అనుకోవాల్సిన అవసరం లేదు. ప్రణాళికగా అన్ని రకాల మొక్కల పెంచుకోవచ్చు. ముందుగా మనసుకు నచ్చిన కూరగాయలు, పండ్ల మొక్కలేంటో నోట్ చేసుకోవాలి. తర్వాత ఎండ ఏ ప్రాంతంలో ఎక్కువ, లేదా తక్కువగా పడుతుందో గుర్తించాలి. అలాగే ఏ వేళలో ఎండవేడి ఎక్కడ ఎక్కడ ఉంటుందనేది కూడా గమనించాలి. దీనికి తగినట్లుగా ఆయా ప్రదేశాలకు తగిన మొక్కలను ఎంచుకోవచ్చు. ఎండ బాగా తగిలే చోట టొమాటో, వంకాయ పచ్చిమిర్చి వంటి వాటిని పెంచుకోవచ్చు. పుదీనా, కొత్తిమీర, మెంతి కూర వంటి ఆకుకూరల్ని పెంచేటప్పుడు రోజంతా కాకుండా ఒక పూట మాత్రమే ఎండపడే ప్రాంతాన్ని ఎంచుకోవాలి. నీటి సౌకర్యం నిత్యం అందేలా ఏర్పాటు చేసుకోవాలి. అలాగని మొక్కలన్నింటికీ ఒకేటా నీటిని అందించకూడదు. మొక్క, మట్టి, తొట్టె వాతావరణం వంటివాటికి ప్రాముఖ్యతనివ్వాలి. ప్రతి మొక్క తనకు తానుగా తేమను స్వీకరించే వాతావరణాన్ని కల్పించాలి. ఎక్కువైన నీళ్ల కుండీ నుంచి బయటకు పోయేలా చూడాలి. అలాగే మట్టి పూర్తిగా పొడిబారి పోకుండా జాగ్రత్తపడాలి. ఏయే మొక్కకు ఎప్పుడు ఎరువు, నీటిని అందించాలో ఒక క్యాలెండర్‌ను సిద్ధం చేసుకోవాలి. కొన్నింటికి రోజుకొకసారి, మరికొన్నింటికి వారానికి మూడుసార్లు అంటూ లెక్క ప్రకారం తడిని అందించడానికి ఇది ఉపయోగపడుతుంది.



**ఇలా ఏర్పాటు చేస్తే....**

బాల్కనీలో ఐరన్ స్టాండ్‌లను ఏర్పాటు చేసుకుని గ్రోబ్యాగ్స్‌లో కూరగాయలు పెంచుకోవచ్చు. అలానే తక్కువ స్థలంలో ఎక్కువ రకాల్ని పెంచాలనుకుంటే ట్రేల్లో ఆకుకూరలు నాటుకోవచ్చు. తీగ జాతి కూరగాయ పాదులను గ్రిల్‌కి అల్లుకునేలా చేయొచ్చు. అయితే దీనికోసం కాస్త పెద్ద కుండీని ఎంచుకుంటే బలంగా ఎదుగుతాయి. వెర్టికల్ గార్డెనింగ్ పద్ధతిలో ఎత్తు తక్కువగా పెరిగే టొమాటో వంటి రకాల్ని ఎంచి పెంచితే స్థలం కలిసి వస్తుంది. ❑

## ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌కు
# భారత్ జట్టు ఖరారు: బిసిసిఐ




**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కోసం రోహిత్ శర్మ కెప్టెన్సీలోని 15 మంది ఆటగాళ్లతోకూడిన భారత జట్టును బిసిసిఐ మంగళవారంప్రకటించింది. ఐపిఎల్‌లో అదరగొట్టే ప్రదర్శన చూపిస్తున్న అజింక్య రహానెకు బోర్డునుంచి పిలుపు వచ్చింది. రహానెకు 17 నెలల విరామం తర్వాత బిసిసిఐనుంచి పిలుపు అందడం విశేషం. వికెట్‌కీపర్‌గా ఆంధ్రాక్రికెటర్ కెఎస్ భరత్‌ను సెలక్టర్లుఎంపికచేసారు. శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లను డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం బిసిసిఐ ఎంపికచేసింది. ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా జూన్ ఏడు నుంచి 11తేదీలమధ్య డబ్ల్యుటిసి ఫైనల్ జరుగుతుంది. అంతకుముందు జరిగిన ఫైనల్‌కు కూడా అర్హత సాధించిన టీమిండియా ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓడిపోయింది. ఈ ఆసిర ఎలాగైనా సరే టైటిల్ గెలవాలనే కసితో రోహిత్‌సేన బరిలోకి దిగుతోంది. కొంతకాలంగా టెస్టుమ్యాచ్‌లు ఆడుతున్న వారినే డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేయడానికి బిసిసిఐప్రాధాన్యం ఇచ్చింది. ఒక్క రహానే మాత్రమే అందుకు మినహాయింపునిచ్చింది. విదేశాల్లో మంచి బ్యాటింగ్‌రికార్డు ఉండటం, ఐపిఎల్‌లో సత్తా చాటుతుండటం రహానెకు కలిసి వచ్చింది. రిషబ్‌పంత్ ఇంకా యాక్సిడెంట్‌నుంచి రికవరీ అవుతున్నాడు. ఆతడి స్థానంలో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో వికెట్‌కీపర్‌గా ఉన్న కెఎస్‌భరత్‌ను బిసిసిఐ డబ్ల్యుటిసి ఫైనల్‌కు ఎంపికచేసింది. కానీ బ్యాటింగ్ విభాగాన్ని బలంగా ఉంచాలనిభావిస్తేమాత్రం తుదిజట్టులో ఆతడికి చోటు దక్కకపోవచ్చు. కెఎల్‌రాహుల్‌కు వికెట్‌కీపింగ్ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. విదేశాల్లో మంచి బ్యాటింగ్ రికార్డు ఉన్నప్పటికీ తెలుగు క్రికెటర్ హనుమ విహారికి నిరాశ తప్పలేదు. మొత్తం టీమ్‌లో రోహిత్‌శర్మ, కెఎస్ భరత్; రవిచంద్రన్ అశ్విన్, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, అజింక్యా రహానె, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, అక్సర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్‌లుంటారు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్
# రేసులో 7 జట్లు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్‌లో ఇప్పటివరకూ సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. బుధవారం నుంచి రెండోదశ ప్రారంభం కానున్నాయి. గత ఏడాది డిసెంబరు 31వ తేదీ అమ్మదాబాద్ వేదికగా ఘనంగా ప్రారంబం అయిన ఐపిఎల్ 2023 సీజన్ 16 కీలక దశకు చేరింది. ప్రతి జట్టు మిగిలిన జట్లతో రెండోసారి తలపడనున్నాయి. రివర్స్ ఫిక్సర్ కింద ఆర్సీబీ, కెకెఆర్ జట్లమధ్య జరిగే పోరుతో రెండోదశ మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి తొలివారం ఏకపక్షంగా సాగినపోటీలు ఆ తర్వాతనుంచి ఆసక్తికరంగా మారాయి. ప్రతి మ్యాచ్‌కూడా చివరి బంతివరకూ ఉత్కంఠగా కొనసాగింది. ఇక ఫేవరేట్ అనుకున్న జట్లు తడబడితే బలహీనం అనుకున్న జట్లు మాత్రం రెచ్చిపోయి ఆటను చూపించాయి. ప్రస్తుతం చెన్నై సూపర్‌కింగ్స్ ఐదు విజయాలతోగ్రూప్ టాపర్‌గా కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్, లక్నో సూపర్‌జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ వరుసగా రెండు,మూడు నాలుగుస్థానాల్లో నిలిచాయి. సగం మ్యాచ్‌లు పూర్తయ్యాక ప్లే ఆఫ్స్ రేసులో ఏడుజట్లు మాత్రమే ఉన్నట్లు కనిపిస్తోంది. తొలిసగంలో జట్లప్రదర్శనను పరిగణనలోనికి తీసుకుంటే కెకెఆర్ సన్‌రైజర్స్ హైదరాబాద్,ఢిల్లీకేపిటల్స్ జట్లు లీగ్ టేబుల్‌లో చివరిస్థానాలకోసం పోటీపడే ఛాన్స్ లేకపోలేదు. చెన్నై సూపర్‌కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్‌ఝెయింట్స్,మ ఉంబయి ఇండియన్స్, ఆర్సీబీ, పంజాబ్‌కింగ్స్ జట్లు ప్లే ఆఫ్స్ రేసులో ఉన్నాయి. వీటిలో చెన్నై,రాజస్థాన్, గుజరాత్ జట్లు టాప్‌మూడులో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక లీగ్ టేబుల్‌లో నాలుగోస్థానంకోసం ఆర్సీబీ, ముంబయి, లక్నో,పంజాబ్‌కింగ్స్ జట్లమధ్య తీవ్రపోటీ ఉండే అవకాశం ఉంది. ఆర్సీబీ ముంబయి, జట్లు బలంగా ఉన్నా వీరి బౌలింగ్ పేలవంగా ఉంది. లక్నో,పంజాబ్‌జట్లు ఎప్పుడు ఎలా ఆడతాయో చెప్పలేకుండా ఉంది. అలాగేసన్‌రైజర్స్, కెకెఆర్, ఢిల్లీ జట్లకు ప్లే ఆఫ్స్ ఛాన్స్‌లు పూర్తిగా మూసుకుపోలేదు. ఈమూడు జట్లు ఇకపై జరిగే ప్రతిమ్యాచ్‌లోనూ గెలవాల్సి ఉంది.మరో రెండు మ్యాచ్‌ల్లో ఓడితేమాత్రం అధికారికంగా ప్లే ఆఫ్స్ నుంచి తప్పుకున్నట్లే అవుతుంది.



## అర్జున్ బౌలింగ్‌కు బ్రెట్‌లీ సపోర్ట్


**ముంబయి:** టీమిండియా లెజెండ్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ ఐపిఎల్‌లో అరంగేట్రంచేసిన సంగతి తెలిసిందే. పంజాబ్‌లో ఆడిన మ్యాచ్‌లో శామ్‌కరన్, హర్‌ప్రీత్‌సింగ్ ఇద్దరూ అర్జున్ బౌలింగ్‌లో చెలరేగారు. కేవలం ఒక్క ఓవర్‌లోనే 31పరుగులు రాబట్టారు. దీనితో అర్జున్‌పై నెట్టింట ట్రోలింగ్ జోరుగా సాగింది. అయితే లెజెండరీ పేసర్ బ్రెట్‌లీ మాత్రం అర్జున్‌కు మద్దతుగా నిలిచాడు. ట్రోల్‌చేస్తున్నవారందరూ కీబోర్డు వారియర్లని వారికి మరోపని ఉండదని ఎద్దేవాచేసాడు. అర్జున్ బౌలింగ్‌చూసి చాలా ఇంప్రెస్ అయ్యా. ముంబయి తరపున ఆతడు మంచి ఫామ్‌లోకూడా ఉన్నాడు. కొత్త బంతితో ఆతడు అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. ముంబయి టీమ్‌లో అందరికన్నా ఎక్కువగా బంతిని స్వింగ్ చేస్తున్నాడు. ప్రస్తుతం ఆతడిని మిడిల్ ఓవర్లలో వాడుకోవడం బెటర్. అనుభవం పెరిగితే డెత్‌ఓవర్లలోనూ రాణిస్తాడని బ్రెట్‌లీ చెప్పాడు. బౌలింగ్‌లో 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేయగలగడని, భారీక్రౌండ్‌ముందు ఆడేటపుడు ఆటోమేటిక్‌గా పేస్‌కూడాపెరుగుతుంది. తన బౌలింగ్‌పేస్‌లో నాకు ఏమీ సమస్యలు కనిపించడంలేదని ఎంతవేగంగా బౌలింగ్‌చేస్తాడో కూడా నాకు తెలుసునని అన్నాడు. ఎంతైనా ట్యాలెంట్ ఉన్న ప్లేయర్ అర్జున్ అని బ్రెట్‌లీ ప్రశంసించాడు.

## ఢిల్లీకెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు రూ.12 లక్షల జరిమానా



**న్యూఢిల్లీ:** ఊపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్ ఎట్టకేలకు పుంజుకోగలిగింది. సీజన్‌లో ఆడిన తొలి ఐదు మ్యాచ్‌ల్లో పేలవంగా ఓడిన ఢిల్లీటీమ్ తర్వాత వరుసగా 2 విజయాలతో గాడినపడింది. హైదరాబాద్‌లోని ఉప్పల్‌స్టేడియంలో జరిగిన సన్‌రైజర్స్‌తో మ్యాచ్ ఆడిన ఢిల్లీకేపిటల్స్ జట్టు తక్కువ స్కోరే చేసినామెరుగైన బౌలింగ్‌తో మ్యాచ్‌లో గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఢిల్లీకేపిటల్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 144 పరుగులుచేస్తే తడబడిన సన్‌రైజర్స్ ఆరువికెట్ల నష్టానికి 137 పరుగులకే పరిమితం అయింది. విజయానికి చివరి ఓవర్‌లో 13 పరుగులు అవసరం అయితే ఆల్‌రౌండర్ వాషింగ్టన్‌సుందర్‌క్రీజులో ఉండటంతో మ్యాచ్‌గెలిచేలా కనిపించింది. చివరిఓవం వేసిన ముకేష్‌కుమార్ యార్కర్లు విసిరి కేవలంఐదేఐదు పరుగులిచ్చాడు. అయితే మ్యాచ్‌లోకేటాయించిన టైమ్‌లోపు వేయాల్సిన ఓవర్లకంటే ఢిల్లీ కేపిటల్స్ ఒక ఓవర్‌ను తక్కువగా వేసింది. దాంతో స్లో ఓవర్ రేట్ తప్పిదం కింద ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కి రూ.12 లక్షల జరిమానా పడింది. ఐపిఎల్ 2023 సీజన్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఇదే మొదటి జరిమానా. సీజన్‌లో రిపీట్‌చేస్తే జరిమానా రెట్టింపు అయి 24 లక్షలకు చేరుతుంది. మరోమ్యాచ్‌ను శనివారం హైదరాబాద్‌తోనే ఆడుతుంది. అరుణ్‌జైట్లీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది.

## సన్‌రైజర్స్ హ్యారీబ్రూక్ కొత్త అవతారం



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో సన్‌రైజర్స్ హ్యాట్రిక్ ఓటమి చవిచూసింది. సోమవారం ఢిల్లీ కేపిటల్స్ హోంగ్రౌండ్‌లోజరిగిన మ్యాచ్‌లో ఎస్ఆర్‌హెచ్ 145పరుగుల లక్ష్యం ఛేదించలేక చతికిలపడింది. ఈ మ్యాచ్‌లో బ్యాటర్‌గా పూర్తిగా విఫలం అయిన హ్యారీబ్రూక్‌కెమేరామెన్‌పాత్రను పోషించాడు. కోట్లుపెట్టి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ ప్రదర్శన కేవలం ఒక్కమ్యాచ్‌కే పరిమితం అయింది.స్పిన్నర్ల బలహీనతను అధిగమించలేక బ్రూక్ వికెట్ పారేసుకున్నాడు. బ్రూక్ కెమేరామన్ పాత్రపై వ్యాఖ్యాత హర్షాభోగ్లే స్పందించాడు. ఓమ్యాన్ ఇవాళ బ్రూక్‌రూపంలో మనకు కొత్త కెమేరామన్ కనిపిస్తున్నాడు. టెలివిజన్‌ప్రొడక్షన్ చరిత్రలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న కెమేరామాన్‌గా బ్రూక్ చరిత్ర సృష్టించాడు అంటూ నవ్వుతూ వెల్లడించాడు. కాగాబ్రూక్‌ను వేలంలో ఆరెంజ్ ఆర్మీకోసం 13.25 కోట్లకు కొనుగోలుచేసిన సంగతి తెలిసిందే.

## సొంతగడ్డపై 'రాయల్స్' అమీతుమీకి రెడీ

### నేడు బెంగళూరులో కెకెఆర్‌తో ఆర్సీబీ మ్యాచ్



**బెంగళూరు:** ఐపిఎల్ సీజన్‌లో 36వ మ్యాచ్‌గా జరుగుతున్న బెంగళూరు మ్యాచ్‌పైనే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆర్సీబీ సొంత గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు తలపడుతోంది. కోల్‌కత్తా వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఓటమి చవిచూసిన ఆర్సీబీ తమ ఓటమికి ప్రతీకారం తీర్చుకోవాలనిచూస్తోంది. మరోవైపు వరుస విజయాలతో పూర్తిగా చతికిలపడిన కెకెఆర్ ఆర్సీబీని ఓడించి మళ్లీ విజయాల బాట పట్టాలనుకుంటోంది. దాంతో ఈమ్యాచ్‌కూడా అభిమానులకు మరింత ఆసక్తికరంగా మారనుంది. రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన ఆర్సీబీకి మిడిలార్డర్ వైఫల్యం వేధిస్తోంది. కోహ్లీ, ఫాఫ్‌డుప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్‌మినహా మరే బ్యాటర్‌రాణించడంలేదు. బౌలింగ్‌లో సిరాజ్‌కు తోడుగా డేవిడ్ విల్లే, హర్షల్‌పటేల్ అద్భుతంగా రాణించారు. యువపేసర్ విజయకుమార్ వైశాక్ మరోసారి విఫలం కాగా వనిందు హసరంగా తన మార్క్‌ను చూపించలేకపోతున్నాడు. చీలమడ గాయంతో టోర్నీ ఫస్టాఫ్ మ్యాచ్‌లకు దూరం అయిన జోష్ హేజిల్‌వుడ్ పూర్తిగా కోలుకున్నాడు. కెకెఆర్‌తో ఆతడు ఆడే అవకాశాలున్నాయి. జోష్ హేజిల్‌వుడ్ జట్టులోకి వస్తే మరో విదేశ ఈప్లేయర్ డేవిడ్ విల్లేను పక్కనపెట్టాల్సి ఉంటుంది. డుప్లెసిస్, మాక్స్‌వెల్‌లు టీమ్ బ్యాటింగ్ చేపడుతుంటే స్పెషల్ స్పిన్నర్‌గా వనిందు హసరంగా కొనసాగుతున్నాడు. డేవిడ్ విల్లేసైతం అద్భుతంగా బౌలింగ్‌చేస్తున్నారు. హాజిల్‌వుడ్‌ను కచ్చితంగా ఆడించాలనుకుంటే మాత్రం విల్లేనే పక్కనపెడుతున్నారు. మైఖేల్‌బ్రేస్‌వెల్, మహీపాల్ లోమ్రోర్, సుయాశ్ ప్రభుదేశాయ్‌లకు ఛాన్స్ రావచ్చు. దినేశ్‌కార్తీక్‌సైతం స్థాయికి తగిన ప్రదర్శన చేయాలి. ఫాఫ్‌డుప్లెసిస్ ఈమ్యాచ్‌లోనూ ఇంపాక్ట్‌ప్లేయర్‌గానే వస్తున్నాడు. ఇక ఆర్సీబీ తుదిజట్టు అంచనాపరంగాచూస్తే కోహ్లీ కెప్టెన్‌గా ఉంటాడు. ఫాఫ్‌డుప్లెసిస్, మహీపాల్‌లోమ్రోర్, గ్లెన్‌మ్యాక్స్‌వెల, షెహబాజ్ అహ్మద్, దినేశ్‌కార్తీక్, సుయాశ్‌ప్రభుదేశాయ్, వనిందు హసరంగా, మైకేల్‌బ్రేస్‌వెల్, డేవిడ్ విల్లే, జోష్ హాజిల్‌వుడ్, హర్షల్‌పటేల్, మహ్మద్‌సిరాజ్‌లు కాగా ఇంపాక్ట్‌ప్లేయర్‌గా విజయ్‌కుమార్ వైశాక్ నిలిచారు.

## లక్ష మార్క్ కోసం గోల్డ్-సెన్సెక్స్ పోటాపోటీ!



**ముంబై, ఏప్రిల్ 25:** కొందరికి బంగారంలో పెట్టుబడులు పెట్టడం అంటే ఇష్టం. కొందరికి ఈక్విటీలంటే ఎంతో ఇష్టం. రెండూ పెట్టుబడి సాధనాలే. ఈక్విటీల్లో అస్థిరతలు ఎక్కువ. బంగారంలో కాస్త తక్కువ. ఈక్విటీల్లో దీర్ఘకాలంలో రాబడులు ఎక్కువ. బంగారంలోనూ రాబడులు వస్తాయి. కాకపోతే ఈక్విటీలతో పోలిస్తే తక్కువ. ఈ రెండింటికి పెట్టుబడి సాధనాలుగా గుర్తింపు ఉంది. ప్రస్తుతం 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.62వేల స్థాయిలో ఉంది. ప్రస్తుతం సెన్సెక్స్ 60,100 పాయింట్ల స్థాయిలో ఉంది. బంగారం గడచిన యేడాది కాలంలో 15శాతం ప్రతిఫలా నిచ్చింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితులు, సంక్షోభాలు, ద్రవ్యోల్బణం పెరిగిపోయిన సందర్భాల్లో బంగారం ధరలు పెరగడం సహజం. కానీ గడచిన యేడాది కాలంలో సెన్సెక్స్ రాబడి బంగారం కంటే తక్కువగానే ఉంది. అంతెందుకు 2008 నుంచి చూసినా, ఈక్విటీలతో పోలిస్తే బంగారమే ఒక శాతం అదనపు రాబడి నిచ్చింది. కాకపోతే చారిత్రకంగా చూస్తే ఈక్విటీల్లోనే అధిక రాబడులున్నాయి. అన్ని ప్రముఖ కేంద్ర బ్యాంకులు దూకుడుగా ద్రవ్యపరపతి విధానాలు చేపట్టడంతో అంతర్జాతీయంగా ఆర్థిక మందగమనం చోటు చేసుకుంది. ఇది బంగారానికి మద్దతుగా నిలుస్తుంది. దీనికి తోడు అన్ని కేంద్ర బ్యాంకులు సురక్షిత సాధనమైన బంగారం కొనుగోళ్లకు ప్రాధాన్యం ఇవ్వడం ధరలకు మద్దతునిచ్చింది అని స్టాక్ నిపుణులు వెల్లడించారు. బంగారం ఎప్పుడూ 7-8 శాతం మేర దీర్ఘకాలంలో రాబడులను ఇస్తుంది. సెన్సెక్స్ 12 నుంచి 15 శాతం మేర వార్షిక రాబడులను అందించగలదు. భారత్ వృద్ధి సామర్థ్యాలను గమనిస్తే బంగారం కంటే సెన్సెక్స్ ముందుగా కొత్త గరిష్టాలకు చేరుకుంటుందని భావించవచ్చు అని నిపుణులు వెల్లడించారు.

## మస్క్‌ను దాటేసిన లూయిస్ విట్టన్ ఆర్నాల్ట్..



**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** యూరప్‌కు చెందిన ప్రపంచంలోని అతి పెద్ద లగ్జరీ గూడ్స్ గ్రూప్ ఎల్‌విఎంహెచ్ మార్కెట్ కేపిటలైజేషన్ 500 బిలియన్ డాలర్లను చేరుకుంది. దీంతో కంపెనీ ప్రపంచంలోనే టాప్-10 అతి పెద్ద కంపెనీల జాబితాలో ప్రవేశించిన కొద్ది రోజులకే రికార్డులు సృష్టిస్తోంది. ఈనెలలో దాని షేర్లు దాదాపు 7శాతం మేర పెరగడంతో మార్కెట్ విలువ కూడా పెరిగి కంపెనీ తాజా రికార్డును సృష్టించింది. మొదటి త్రైమాసికంలో బలమైన అమ్మకాలతో రికార్డు సాధించిన యూరోపియన్ కంపెనీగా నిలిచింది. అయితే ఇదే క్రమంలో టెస్లా విలువ 23శాతం పడిపోయింది. టెస్లా ధరల తగ్గింపును ప్రకటించడంతో లాభాలపై ప్రభావం చూపడంతో విలువ కూడా 505 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎల్‌విఎంహెచ్ విలువ పెరుగుదలతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ సంపద దాదాపు 212 బిలియన్ డాలర్లకు చేరుకుంది. దీంతో ఎలాన్ మస్క్ తొలి స్థానాన్ని కోల్పోయారు. దీనికి ముందు భూమిపై అత్యంత ధనికుడిగా ఉన్న మస్క్ సంపద 165 బిలియన్ డాలర్లుగా ఉంది. 73యేళ్ల వయస్సులో ఆర్నాల్ట్ కొత్త రికార్డును సృష్టించారు. ఒక నివేదిక ప్రకారం లూయిస్ విట్టన్ చైర్మన్, బెర్నార్డ్ ఆర్నాల్ట్ తన తర్వాత పగ్గాలను వారసులకు అందించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రధాన కార్యాలయంలో ఓ ప్రైవేట్ డైనింగ్ విందుకు తన ఐదుగురు పిల్లలను పిలిచారు. 90 నిమిషాల పాటు జరిగిన భోజనం సమావేశంలో బిలియనీర్ పిల్లలను కంపెనీకి సంబంధించిన అనేక విషయాలపై ప్రశ్నించారు. అయితే దీనిలో మెరిట్ ఆధారంగా ఉత్తీర్ణత సాధించిన వారికి కంపెనీ పగ్గాలు అదే అవకాశం ఉందని తెలుస్తోంది.

## వాణిజ్యం

## లాభాల్లోకి ఎల్ఐసి షేర్లు



**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ దిగ్గజ బీమా సంస్థ ఎల్ఐసి యేటా కేంద్ర ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని సమకూరుస్తూ భారత ఆర్థిక రంగం వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను మొత్తం ప్రీమియం ఆదాయంలో 17శాతం పెరుగుదల నమోదు చేసినట్లు వెల్లడించింది. ఎల్ఐసి మొత్తం ప్రీమియం ఆదాయం యేడాది క్రితం 1.99 లక్షల కోట్లు కాగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2.32 లక్షల కోట్లకు చేరుకున్నట్లు తెలిపింది. క్రితం ముగింపుతో పోలిస్తే మంగళవారం ప్రారంభ ట్రేడింగ్‌లో ఎల్ఐసి స్టాక్ 0.31 శాతం లాభంతో 551 వద్ద ట్రేడవుతోంది. కంపెనీ మార్కెట్ విలువ 3.48 లక్షల కోట్లకు చేరింది. సాంకేతిక అంశాలపరంగాచూస్తే, ఆర్ఎస్ఐ 46.3 వద్ద ఉంది. స్టాక్ 5, 20 రోజుల మూవింగ్ యావరేజ్‌లపైన ట్రేడవుతోంది. అయితే 50, 100 మరియు 200రోజుల ఎస్ఎంఎ కంటే దిగువన ఉంది. ఈ యేడాది మొత్తంలో ఎల్ఐసి స్టాక్ 19.76 శాతం క్షీణించింది. 17 మే, 2022న 920 వద్ద ట్రేడయ్యి యేడాది గరిష్టస్థాయిని, 29, మార్చి 2023న 530.20 వద్ద యేడాది కనిష్టస్థాయిని నమోదుచేసింది. యేడాది కనిష్టానికి 3.77 శాతం దూరంలో బిఎస్ఇలో స్టాక్ ట్రేడవుతోంది. వసూలు చేసిన ప్రీమియం పరంగా మార్చి 2023 నాటికి ఎల్ఐసి 62.58 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ డేటా ప్రకారం ప్రైవేట్ బీమా సంస్థలు కూడా మార్చిలో గణనీయమైన ప్రీమియంను సేకరించాయి. నాన్-లింక్డ్ పాలసీలకు ఏప్రిల్ 1న పన్ను మినహాయింపు ఉపసంహరణకు ముందు చివరి నిమిషంలో కస్టమర్ల హడావిడి కారణంగా లాభపడినట్లు తెలుస్తోంది.

## డిస్నీలో రెండోసారి లేఆఫ్‌లు



**ముంబై, ఏప్రిల్ 25:** ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి వల్ల లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చింది. దిగ్గజ సంస్థలు కూడా సిబ్బందిని తొలగించాయి. ఈ లేఆఫ్‌లు ఒక్క టెక రంగానికే పరిమితం కాలేదు. వివిధ సెక్టార్స్‌లోనూ ఉద్వాసనలకు మార్గం తెరిచాయి. ఉద్యోగుల సంఖ్యను ఒకేసారి తగ్గిస్తే భారీ సంఖ్యలో కొలువులు కోల్పోయి, ఆయా సంస్థల బ్రాండ్ ఇమేజ్ తగ్గుతుందని కాబోలు, రెండు, మూడు అంటూ విడతల వారీగా కార్పొరేట్ కంపెనీలు సిబ్బందిని తొలగిస్తున్నారు. ఎంటర్‌టైన్ మెంట్ దిగ్గ. సంస్థ డిస్నీ 4వేల మంది ఉద్యోగులను ప్రభావితం చేసే రెండవ రౌండ్ తొలగింపులను ప్రకటించింది. అయితే మూడవ రౌండూ త్వరలోనే మొదలవుతుందని సిఎన్‌బిసి నివేదిక పేర్కొంది. డిస్నీ తన శ్రామిక శక్తిలో 7వేల ఉద్యోగాలను తగ్గించాలని యోచిస్తోంది. తద్వారా 5.5 బిలియన్ డాలర్ల ఖర్చులు తగ్గించుకోవాలని భావిస్తోంది. భవిష్యత్తు ప్రణాళిరపే అమలు చేయడానికి సీనియర్ లీడర్ షిప్ శ్రద్ధగా పని చేస్తోందని కంపెనీ ఉద్యోగులకు రాసిన ఓ నోట్‌లో వెల్లడించింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడానికి నిర్ణయించినట్లు చెప్పింది. రెండవ రౌండ్ ఉద్యోగాల కోతలు డిస్నీ ఎంటర్‌టైన్‌మెంట్, ఇఎస్‌పిఎన్‌లలో ఉండనున్నాయి. డిస్నీ పార్క్స్, ఎంటర్‌టైన్‌మెంట్, ఉత్పత్తులపై ఇవి తీవ్ర ప్రభావం చూపనున్నాయి. ఈలేఆఫ్ బాధితులు బర్బాంక్, కాలిఫోర్నియా, న్యూయార్క్ మరియు కనెక్టికట్ వరకు దేశవ్యాప్తంగా విస్తరించి ఉన్నట్లు పిఎన్‌బిసి నివేదించింది. డిస్నీ ప్రధాన విభాగంగా కార్యాచరణ నియంత్రణ, ఆర్థిక బాధ్యతతో ముందుకు సాగుతూ సమర్థవంతమైన, చురుకైన మార్గాలను అన్వేషించాల్సి ఉంటుందని ఇఎస్‌పిఎన్ సిఇఒ జిమ్మీ పిటారో ఉద్యోగులకు తెలిపారు.

## ఎంజీ మోటార్స్, బివైడి ఇండియాతో జెఎస్‌డబ్ల్యూ చర్చలు!



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** సజ్జన్ జిందాల్ నేతృత్వంలోని ప్రముఖ వ్యాపార సంస్థ జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ వాహన తయారీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. అందుకోసం ప్రముఖ వాహన తయారీ సంస్థ ఎంజీ మోటార్స్ ఇండియాతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. చైనాకు చెందిన బివైడి ఇండియా కంపెనీలో కూడా వాటా కొనుగోలు కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఈ యేడాది ప్రారంభంలో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఇతర రంగాలకు కూడా విస్తరించాలనే లక్ష్యంతో ఉందని కంపెనీ చీఫ్ ఫైనాన్సింగ్ ఆఫీసర్ శేషగిరి రావు తెలిపిన విషయం విదితమే. అందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు ఉన్న భవిష్యత్తు అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఎలక్ట్రిక్ వాహనాల తయారీలోకి ప్రవేశించే ఆసక్తి ఉన్నట్లు చెప్పారు. ముందుగా కార్ల తయారీలోకి ప్రవేశించాలని కంపెనీ భావిస్తోందని, ప్రస్తుతం దీనిపై సంస్థలో అంతర్గత చర్చలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. తాజాగా వాటా కొనుగోలు ప్రక్రియపై ఎంజీ మోటార్స్ ఇండియా, బివైడి ఇండియాలతో జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ చర్చలు జరుపుతోందని కంపెనీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ అంశంపై అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఏప్రిల్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు, కంపెనీల త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తత పాటించడం వంటి పరిణామాలతో మార్కెట్లు కాస్త ఒడుదుడుకులకు లోనయ్యాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.91 వద్ద నిలిచింది. ఉదయం 60,202 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్, కాసేపటికి స్వల్ప నష్టాల్లోకి జారుకుంది. మళ్లీ కోలుకుని 60,268 పాయింట్ల వద్ద గరిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 74.61 పాయింట్లు పుంజుకొని 60,130.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 25.85 పాయింట్లుపెరిగి17,769.25 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్ 2.38 శాతం, బజాజ్ ఫిన్‌సర్వ్ 2.11 శాతం, ఎయిర్‌టెల్ 1.60శాతం, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా 1.28శాతం చొప్పున ఈ షేర్లు లాభాల్లో ముగి సాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 1.47శాతం, హెచ్‌డిఎఫ్‌సి 1.15శాతం, టెక్ మహీంద్రా 0.90 శాతం, సన్‌ఫార్మా 0.67శాతం, యాక్సిస్ బ్యాంకు 0.51శాతం ఇండస్ ఇండ్ బ్యాంకు 1.76 శాతం, భారతీ చొప్పున నష్టాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.